RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

LGTV

# లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,228 | పేజీలు -12 | ఆదివారం - 13 - సెప్టెంబర్ - 2026 | వెల రూ.2/-



## అధికార పిరమిడ్‌ను బద్దలుకొట్టాలి.. ప్రపంచ పాలనలో 'గ్లోబల్ సౌత్' వాటా పెరగాలి: బ్రిక్స్ వేదికగా ప్రధాని మోదీ

- న్యూఢిల్లీలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సును లాంఛనంగా ప్రారంభించిన ప్రధాని మోదీ
- ప్రపంచ పాలనలో గ్లోబల్ సౌత్ దేశాలకు కీలక పాత్ర దక్కాలని స్పష్టీకరణ
- అధికారాల పిరమిడ్‌ను భాగస్వామ్య వేదికగా మార్చాలని పిలుపు
- బ్రిక్స్ సంస్కరణల కోసం మూడు స్తంభాలతో రోడ్‌మ్యాప్ ప్రతిపాదన
- ఏకాభిప్రాయంతోనే ముందుకు వెళతామని, ఎవరికీ వ్యతిరేకం కాదని ఉద్ఘాటన

2లో

## ఒకప్పుడు 'బలహీనత'.. ఇప్పుడు 'వృద్ధి ఇంజిన్'..



### 14 ఏళ్లలో బ్రిక్స్‌లో భారత్ అద్భుత ఎదుగుదల!

- ఒకప్పుడు బ్రిక్స్‌లో బలహీన దేశంగా ముద్ర
- 14 ఏళ్ల తర్వాత వృద్ధి ఇంజిన్‌గా మారిన భారత్
- 2026లో 7.8 శాతం జీడీపీ వృద్ధితో పటిష్ఠ స్థితి
- భారత్ రేటింగ్‌ను 'ఏ-'కి పెంచిన జపాన్ ఏజెన్సీ
- విస్తరించిన కూటమిలో భారత్ కీలక పాత్ర పోషించే అవకాశం

2లో



## బర్తరఫ్ తర్వాత కీలక పరిణామం.. కొండా సురేఖకు ఢిల్లీ నుంచి పిలుపు

- మంత్రి పదవి కోల్పోయిన కొండా సురేఖకు ఢిల్లీ నుంచి పిలుపు
- వెంటనే రావాలంటూ కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దల నుంచి సందేశం
- కేబినెట్ స్థాయి పదవి ఇచ్చే యోచనలో అధిష్ఠానం ఉన్నట్లు సమాచారం
- సురేఖతో నేరుగా మాట్లాడిన తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్

2లో



## అమరావతి క్వాంటం బయో వ్యాలీకి కేంద్ర సాయం..

- ★ చంద్రబాబుతో కలిసి క్రిటికల్ కేర్ బ్లాకులు, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీలను ప్రారంభించిన నడ్డా
- ★ సంజీవని పథకాన్ని జాతీయ స్థాయిలో అమలు చేసే దిశగా ఆలోచిస్తామని వెల్లడి

అమరావతి: విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదిక ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి వర్చువల్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జేపీ నడ్డా మాట్లాడుతూ... మిగతా 2 లో

# విదేశాల్లో చదివే విద్యార్థులకు గుడ్‌న్యూస్..

# రూ.180 కోట్లు విడుదల చేసిన తెలంగాణ సర్కార్

### విదేశాల్లో చదివే విద్యార్థులకు పెండింగ్ స్కాలర్‌షిప్ నిధులు విడుదల

- మొత్తం 3,008 మంది విద్యార్థులకు రూ.179.9 కోట్ల కేటాయింపు
- మైనారిటీ విద్యార్థులకు అత్యధికంగా రూ.76.1 కోట్ల విడుదల
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలతో ఆర్థిక శాఖ చర్యలు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు కూడా నిధుల పంపిణీ పూర్తి



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు భారీ ఊరట కల్పించింది. పెండింగ్‌లో ఉన్న ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల కోసం రూ.179.9 కోట్లను తాజాగా విడుదల చేసింది. ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఈ నిధుల కేటాయింపు జరిగింది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,008 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. విడుదలైన నిధుల్లో అత్యధికంగా ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం కింద 1,063 మంది మైనారిటీ విద్యార్థులకు రూ.76.1 కోట్లు కేటాయించారు. అలాగే, అంబేద్కర్ ఓవర్సీస్ మిగతా 2 లో



## ఆ ఏడు దశల వెరిఫికేషన్ ఏమైంది?.. డీఎస్సీపై ప్రభుత్వాన్ని నిలదీసిన జగన్

- మెగా డీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌పై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన జగన్
- ఏడు దశల తనిఖీ అంటున్నా అక్రమాలు ఎలా జరిగాయని విమర్శ
- నకిలీ ఖోఖో సర్టిఫికెట్లు, జరగని క్రీడాపోటీల అంశాలను ప్రస్తావించిన వైనం
- నియామక ప్రక్రియపై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్

2లో

### బ్రిక్స్ సదస్సు: జిన్‌పింగ్‌కు రామేశ్వరం ఆలయ

# విశిష్టతను వివరించిన మోదీ

### ఢిల్లీలోని భారత్ మండపంలో 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ప్రారంభం

- ప్రపంచ నేతలకు స్వాగతం పలికే వేదికపై రామేశ్వరం ఆలయ చిత్రం
- చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు ఆలయ ప్రాముఖ్యతను వివరించిన ప్రధాని మోదీ
- మానవతే ప్రథమం స్ఫూర్తితో భారత్ అధ్యక్షత వహిస్తోందని వెల్లడి
- బ్రిక్స్ ఎవరికీ వ్యతిరేకం కాదని, అందరినీ కలుపుకొని పోవాలని మోదీ పిలుపు



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని భారత్ మండపంలో 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సుకు హాజరైన మిగతా 2 లో

# ధరణి పేరుతో బీఆర్ఎస్ భూదందా

### దివాలా తీసిన విదేశీ కంపెనీకి ధరణి నిర్వహణ బాధ్యతలు

: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- బీఆర్ఎస్ హయాంలో ధరణి పేరుతో లక్షల ఎకరాల అక్రమాలు
- ధరణి తప్పిదాలతో వందల మంది రైతుల ఆత్మహత్యలు
- బండారం బయటపడుతుందనే బీఆర్ఎస్ నేతలు పారిపోతున్నారు
- పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబమే బాగుపడింది
- అసెంబ్లీలో మంత్రి తీవ్ర ఆగ్రహం



హైదరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని లక్షలాది ఎకరాల భూములను ఆక్రమించిందని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి మిగతా 2 లో

### దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణలోనే

# గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్

### గణేశ్ ఉత్సవాలపై సమీక్ష నిర్వహించిన రేవంత్ రెడ్డి

- మండపాల నిర్వాహకులు పోలీస్ స్టేషన్లలో సమాచారం ఇవ్వాలని సూచన
- నిమజ్జనాలు చేసే చెరువుల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశం
- బతుకమ్మ ఉత్సవాలకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నామో, గణేశ్ నిమజ్జనాలకు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



హైదరాబాద్: వినాయక చవితి ఉత్సవాలను ఎక్కడా చిన్నపాటి అవాంఛనీయ సంఘటనకూ తావులేకుండా, వైభవంగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. పండుగ వేళ భక్తులకు, మండప నిర్వాహకులకు ఎదురయ్యే క్షేత్రస్థాయి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి దిగారు. ఉత్సవ కమిటీలు, ప్రజాప్రతినిధులు, పోలీసు, మున్సిపల్ ఉన్నతాధికారులతో సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయిన ఆయన... పండుగ నిర్వహణపై సమగ్ర సమీక్ష జరిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణలోనే గణేశ్ మిగతా 2 లో



## గురువాయూరప్పను దర్శించుకున్న పవన్ కళ్యాణ్

- వేకువజామున పవిత్ర నిర్మాల్య సేవ
- తైలాభిషేకం, వాకచార్థు, శంఖాభిషేకం సేవల్లో పాల్గొన్న
- ఉప ముఖ్యమంత్రి

కేరళం : రాష్ట్రం, త్రిస్సూర్ జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గురువాయూర్ శ్రీ బాలకృష్ణుని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దర్శించుకున్నారు. గురువాయూర్ ఆలయంలో

## బీఆర్ఎస్ నేతలపై కేసులు.. మరి మిస్ ఇంగ్లాండ్ వ్యవహారం ఏమైంది?: కేటీఆర్



- బీఆర్ఎస్ నేతలపై కేసులపై కేటీఆర్ స్పందన
- కేసులను కోర్టుల్లో ఎదుర్కొంటామని వెల్లడి
- మిస్ ఇంగ్లాండ్ ఆరోపణలపై డీజీపీకి ప్రశ్న
- తెలంగాణ పోలీసులు నిందితులను కాపాడుతున్నారా? అని నిలదీత
- మిల్లా మ్యాగీ ఆరోపణలతో గతంలో రాజకీయ దుమారం

## ఏపీ వైద్యరంగానికి డబుల్ ఇంజన్ బలం..
# రూ.249 కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించిన నడ్డా, చంద్రబాబు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో వైద్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కీలక ముందడుగు వేశాయి. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం విజయవాడలో పర్యటించి, రాష్ట్రవ్యాప్తంగా రూ.249 కోట్ల వ్యయంతో నిర్మించిన 22 ఆరోగ్య ప్రాజెక్టులను సంయుక్తంగా ప్రారంభించారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వంతోనే ఇలాంటి అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యవసర, అత్యాధునిక వైద్యం అందించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టులను అందుబాటులోకి తెచ్చారు. విజయవాడ పాత ప్రభుత్వాసుపత్రిలో కొత్తగా ఏర్పాటు చేసిన క్రిటికల్ కేర్ బ్లాక్, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ (ఐపీహెచ్) ల్యాబొరేటరీలను నడ్డా, చంద్రబాబు నేరుగా ప్రారంభించి, అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 ఐపీహెచ్ ల్యాబ్‌లను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 500 క్రిటికల్ కేర్ బెడ్లతో పాటు అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, కార్డియాలజీ, న్యూరాలజీ వంటి సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని అన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి నడ్డా సహకారంతో రాష్ట్ర వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామని తెలిపారు. "త్వరలోనే రాష్ట్రంలో 'సంజీవని' ప్రాజెక్టును ప్రారంభించబోతున్నాం. ఇది వైద్య రంగంలో ఒక గేమ్ ఛేంజర్ కానుంది. జనవరి 1 నుంచి ప్రజల ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తాం" అని చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. అమరావతికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వస్తోందని, లద్దాఖ్‌లో కూడా అమరావతి గురించి చర్చించుకుంటున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. "అమరావతిలో ఏర్పాటు చేయనున్న 'బయో క్వాంటం వ్యాలీ'కి జాతీయ గుర్తింపు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నాను. దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ అమరావతిలో ప్రారంభం కానుంది" అని కేంద్ర మంత్రి నడ్డాను అభ్యర్థించారు. ఆహారమే ఔషధంగా 'కిచెన్ ఫార్మసీ'ని ప్రోత్సహించాలని, ప్రతి ఒక్కరూ యోగా, ధ్యానం అలవర్చుకోవాలని సూచించారు. కేంద్రం సహకారం, రాష్ట్ర సంకల్పం, ప్రజల భాగస్వామ్యంతో ఏపీని 'హెల్తీ-వెల్తీ-హ్యాపీ' ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

## ఒకప్పుడు 'బలహీనత'.. ఇప్పుడు 'వృద్ధి ఇంజిన్'..
# 14 ఏళ్లలో బ్రిక్స్‌లో భారత్ అద్భుత ఎదుగుదల!

ఢిల్లీ: ఒకప్పుడు 'బలహీనమైన బంధం'గా విమర్శలు ఎదుర్కొన్న భారత్, నేడు అదే కూటమికి 'వృద్ధి ఇంజిన్'గా మారింది. 2012లో ఢిల్లీలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరిగినప్పుడు, అసలు ఈ వర్ధమాన దేశాల కూటమిలో భారత్‌కు స్థానం ఉందా? అనే ప్రశ్నలు తలెత్తాయి. కానీ పద్నాలుగేళ్ల తర్వాత 2026లో విస్తరించిన కూటమికి భారత్ మరోసారి ఆతిథ్యం ఇస్తున్న వేళ, పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఇప్పుడు బ్రిక్స్ భవిష్యత్తును నిర్దేశించే కీలక శక్తిగా భారత్ అవతరించింది.

గతంలో సవాళ్లు.. నేడు పటిష్ఠ స్థితి

2012 నాటి పరిస్థితులను పరిశీలిస్తే, భారత ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంది. 2012-13లో వృద్ధి రేటు 5 శాతం కంటే దిగువకు పడిపోయింది, ద్రవ్యోల్బణం ఆందోళనకర స్థాయిలో ఉండి, రూపాయి విలువపై తీవ్ర ఒత్తిడి నెలకొంది. అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ 'స్టాండర్డ్ అండ్ పూర్స్' అయితే, భారత్ తన 'ఇన్వెస్ట్‌మెంట్-గ్రేడ్' సార్వభౌమ రేటింగ్‌ను కోల్పోయే తొలి బ్రిక్ దేశంగా మారవచ్చని హెచ్చరించింది. 'బ్రిక్' అనే పదాన్ని సృష్టించిన ప్రముఖ ఆర్థికవేత్త జిమ్ ఓ'నీల్ సైతం, ఆ నాడు బ్రిక్ దేశాల్లో పెట్టుబడులకు భారత్ అత్యంత ఆకర్షణీయం కాని దేశంగా పేర్కొన్నారు. కొందరైతే భారత్ స్థానంలో ఇండోనేషియాను చేర్చాలనే వాదనలు కూడా వినిపించారు. కానీ, 2026 నాటికి ఈ చిత్రం సమూలంగా మారిపోయింది. ప్రస్తుతం భారత ఆర్థిక మూలాలు అత్యంత పటిష్ఠంగా ఉన్నాయి. 2026-27 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో దేశ వాస్తవ జీడీపీ 7.8 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇది ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో అత్యంత వేగవంతమైన వృద్ధి రేట్లలో ఒకటి. ఇటీవలే, 2026 సెప్టెంబరులో జపాన్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ (జేసీఆర్) భారత్ సార్వభౌమ రేటింగ్‌ను బీబీబీ నుంచి 'ఎ-'కి పెంచుతూ 'స్థిరమైన' అవుట్‌లుక్‌ను ప్రకటించింది. పటిష్ఠమైన వృద్ధి, మెరుగైన ద్రవ్య క్రమశిక్షణ, బలపడిన ఆర్థిక వ్యవస్థ, జీఎస్టీ, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి సంస్కరణలు ఈ రేటింగ్ పెంపునకు కారణాలని ఆ సంస్థ వివరించింది.

విస్తరించిన కూటమి.. పెరిగిన ప్రాధాన్యం

2010లో దక్షిణాఫ్రికా చేరికతో 'బ్రిక్' కాస్తా 'బ్రిక్స్'గా మారింది. ఆ తర్వాత ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, యూఏఈ, ఇండోనేషియా వంటి దేశాలు కూడా ఇందులో భాగమయ్యాయి. దీంతో ఈ కూటమి ఆర్థిక, భౌగోళిక రాజకీయ ప్రాధాన్యం మరింత పెరిగింది. ఈ విస్తృత కూటమిలో భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కానప్పటికీ, దాని వృద్ధి వేగం, భారీ మార్కెట్, సాంకేతిక సామర్థ్యం, భౌగోళిక రాజకీయ విభేదాలకు అతీతంగా అన్ని వర్గాలతో సత్సంబంధాలు నెరపగల సామర్థ్యం ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి. ఈ మార్పు అదిగే ప్రశ్నల్లోనే స్పష్టంగా కనిపిస్తోంది. 2012లో చర్చంతా "అసలు బ్రిక్స్‌లో ఉండే అర్హత భారత్‌కు ఉందా?" అనే దానిపై కేంద్రీకృతమైంది. కానీ 2026 నాటికి, "ఈ విస్తరించిన కూటమి భవిష్యత్తును భారత్ ఎంతవరకు నిర్దేశించగలదు?" అనే దానిపై దృష్టి సారించడం గమనార్హం. ఇది గత 14 ఏళ్లలో అంతర్జాతీయ వేదికపై భారత్ సాధించిన ప్రగతికి, పెరిగిన పలుకుబడికి నిదర్శనంగా నిలుస్తోంది.

## విదేశాల్లో చదివే విద్యార్థులకు గుడ్‌న్యూస్..
# రూ.180 కోట్లు విడుదల చేసిన తెలంగాణ సర్కార్

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు భారీ ఊరట కల్పించింది. పెండింగ్‌లో ఉన్న ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల కోసం రూ.179.9 కోట్లను తాజాగా విడుదల చేసింది. ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఈ నిధుల కేటాయింపు జరిగింది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,008 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. విడుదలైన నిధుల్లో అత్యధికంగా ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం కింద 1,063 మంది మైనారిటీ విద్యార్థులకు రూ.76.1 కోట్లు కేటాయించారు. అలాగే, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ద్వారా 1,193 మంది ఎస్సీ విద్యార్థులకు రూ.48.4 కోట్లు, 573 మంది ఎస్టీ విద్యార్థులకు రూ.36.9 కోట్లు, మహాత్మా జ్యోతిబా ఫూలే ఓవర్సీస్ విద్యా నిధి కింద 179 మంది బీసీ విద్యార్థులకు రూ.18.4 కోట్లు అందజేయనున్నారు. ఇప్పటికే స్కాలర్‌షిప్‌లు మంజూరైన లబ్ధిదారులందరికీ చెల్లింపులు పూర్తయ్యాయని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల్లో తమ చదువును ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించేందుకు ఈ నిధులు దోహదపడతాయని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది.

## అరుదైన నాణెం.. వేలంలో కోట్లు పలికిన 130 ఏళ్ల నాటి నాణెం

ఢిల్లీ: ఒకప్పుడు కేవలం 10 సెంట్ల (సుమారు రూ. 8) విలువ కలిగిన ఒక చిన్న నాణెం, నేడు కోట్లది రూపాయల విలువైన మహా సంపదగా మారింది. అమెరికాకు చెందిన అత్యంత అరుదైన '1894-ఎస్ బార్బర్ డైమ్' నాణెం ఇటీవల జరిగిన వేలంలో ఏకంగా 1,250,500 డాలర్లకు (సుమారు రూ. 10.4 కోట్లు) అమ్ముడుపోయింది. సెప్టెంబర్ 1న 'స్టాక్స్ బోవర్స్ గ్యాలరీస్' నిర్వహించిన ఈ వేలంలో పురాతన నాణేల సేకరణకారులు దీనిని దక్కించుకోవడం కోసం తీవ్రంగా పోటీపడ్డారు.

ఎందుకింత విలువ?

ఈ నాణేనికి ఇంత భారీ ధర పలకడానికి ప్రధాన కారణం అది అత్యంత అరుదైనది కావడమే. 1894 జూన్‌లో శాన్ ఫ్రాన్సిస్కో మింట్ ఈ డిజైన్‌తో కేవలం 24 నాణేలను మాత్రమే ముద్రించింది. వాటిలో ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కేవలం 9 నాణేలు మాత్రమే మనుగడలో ఉన్నాయని నిపుణులు ధ్రువీకరించారు. దీంతో అమెరికాలోని అత్యంత అరుదైన నాణేల జాబితాలో ఇది ఒకటిగా నిలిచింది. ఈ నాణేనికి ఒకవైపు 'లిబర్టీ' చిత్రం, మరోవైపు "వన్ డైమ్" అని రాసి ఉన్న పూలదండ మధ్యలో "ఎస్" అనే మింట్ గుర్తు ఉంటుంది.

చారిత్రక నేపథ్యం

1893లో సంభవించిన తీవ్ర ఆర్థిక సంక్షోభం కారణంగా కొత్త నాణేలకు డిమాండ్ తక్కువగా ఉన్న సమయంలో వీటిని ముద్రించారు. అయితే, కేవలం 24 నాణేలనే ఎందుకు ముద్రించారనే అంశంపై భిన్న కథనాలు ఉన్నాయి. మిగిలిపోయిన కొద్దిపాటి లోహంతో వీటిని తయారు చేశారని కొందరు చెబుతుండగా, అప్పటి మింట్ సూపరింటెండెంట్ జాన్ డాగెట్ తన బ్యాంకర్ స్నేహితులకు బహుమతిగా ఇచ్చేందుకు వీటిని ప్రత్యేకంగా ముద్రించారని మరో కథనం ప్రచారంలో ఉంది. ఈ రహస్యమే ఆ నాణెం విలువను మరింత పెంచింది. ఈ నిర్దిష్ట నాణేనికి కూడా ఒక ప్రత్యేక చరిత్ర ఉంది. ప్రముఖ నాణేల సేకరణ నిపుణుడు డేవిడ్ బోవర్స్ 1957లో తన 19వ ఏట దీనిని కేవలం 4,750 డాలర్లకు కొనుగోలు చేశారు. సుమారు 36 ఏళ్లుగా మార్కెట్లో ఎక్కడా కనిపించని ఈ నాణెం ఇప్పుడు వేలానికి రావడంతో భారీ ధర పలికింది. నాణేల కొరత, చారిత్రక ప్రాధాన్యం, దాని వెనుక ఉన్న నిగూఢ రహస్యం కలిసి ఒకప్పటి 10 సెంట్ల నాణేన్ని 130 ఏళ్ల తర్వాత కోట్లాది రూపాయల అరుదైన నిధిగా మార్చాయి.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి
# చంద్రబాబును ఆహ్వానించిన టీటీడీ

తిరుపతి: తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడు అధికారికంగా ఆహ్వానించారు. అమరావతి సమీపంలోని ఉండవల్లి వద్ద గల సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రిని టీటీడీ చైర్మన్, ఈవోలతో పాటు బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, పనబాక లక్ష్మి, జానకీదేవి కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా టీటీడీ వేద పండితులు సీఎం చంద్రబాబుకు మంత్రోచ్ఛారణల నడుమ వేదాశీర్వచనం అందించి, స్వామివారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలను బహూకరించారు. అనంతరం తిరుమలలో త్వరలో ప్రారంభం కానున్న శ్రీవారి బ్రహ్మోత్సవాల ముందస్తు ఏర్పాట్లపై టీటీడీ నాయకత్వంతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా దేశ విదేశాల నుంచి విచ్చేసే సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు, అన్నప్రసాద వితరణ, లడ్డూ ప్రసాదాల నిల్వ, భద్రత మరియు పారిశుద్ధ్య నిర్వహణపై సీఎం దిశానిర్దేశం చేశారు. తిరుమలలో సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు వైభవంగా జరగనుండగా, ఆ తర్వాత నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 12 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించేందుకు టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ సాలకట్ల బ్రహ్మోత్సవాల వేళ స్వామివారు వివిధ అలంకారాల్లో చేసే వాహన సేవలు, విశేష ఉత్సవాలు, ముఖ్యమైన ఆధ్యాత్మిక కార్యక్రమాల సమయ వేళలను భక్తులకు తెలియజేసేందుకు ఇప్పటికే ప్రత్యేక బుక్‌లెట్‌ను టీటీడీ విడుదల చేసింది. ముఖ్యమంత్రి పట్టువస్త్రాలు సమర్పణతో సహా గరుడ సేవ వంటి కీలక ఘట్టాల నిర్వహణకు దేవస్థానం సర్వం సిద్ధం చేస్తోంది.

## దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణలోనే
# గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్

మొదటి పేజి తరువాయి

పండుగ వేళ భక్తులకు, మండప నిర్వాహకులకు ఎదురయ్యే క్షేత్రస్థాయి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి దిగారు. ఉత్సవ కమిటీలు, ప్రజాప్రతినిధులు, పోలీసు, మున్సిపల్ ఉన్నతాధికారులతో సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయిన ఆయన... పండుగ నిర్వహణపై సుదీర్ఘ సమీక్ష జరిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణలోనే గణేశ్ మండపాలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. నిర్వాహకులు అధికారులకు ముందస్తుగా దరఖాస్తు చేసుకుని ఈ ఉచిత విద్యుత్ సదుపాయాన్ని పొందొచ్చని సూచించారు. "స్థానిక పోలీస్ స్టేషన్లలో మండపాల సమాచారం ఇవ్వండి. దానివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవడమే కాకుండా, మన భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేయడానికి వీలవుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తూ... "మనం అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మ ఉత్సవాలకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నామో, గణేశ్ నిమజ్జనాలకు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పెద్ద క్రేన్లు పెట్టేందుకు వీలుగా చెరువు గట్లు, పరిసరాలను సిద్ధం చేయాలి" అని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి 24 గంటలూ పర్యవేక్షణ ఉండాలని, మున్సిపల్, పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. "హైదరాబాద్ ప్రతిష్ఠను, సురక్షితంగా ఉంటేనే మన రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తాయి, మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి. అందుకే శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. మండపాల నిర్వాహకులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

# ధరణి పేరుతో బీఆర్ఎస్ భూదందా

హైదరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని లక్షలాది ఎకరాల భూములను ఆక్రమించిందని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. శనివారం శాసనసభలో 22-ఎ నిషేధిత భూములపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజల ఆస్తులకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పించడమే తమ ప్రభుత్వ రెవెన్యూ సంస్కరణల ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ రెవెన్యూ శాఖను తన వద్దే ఉంచుకుని భూ అక్రమాలకు పాల్పడ్డారని పొంగులేటి విమర్శించారు. రాష్ట్రంలోని 2.49 కోట్ల ఎకరాల భూమిని తమ సొంత ఆస్తిగా భావించి గత ప్రభుత్వం పాలన సాగించిందని దుయ్యబట్టారు. ధరణి పోర్టల్ నిర్వహణను దివాలా తీసిన ఒక విదేశీ కంపెనీకి అప్పగించారని, పోర్టల్‌పై ఉన్న నియంత్రణను దుర్వినియోగం చేస్తూ అర్ధరాత్రి వేళల్లో రికార్డులను తారుమారు చేశారని ఆరోపించారు. పోర్టల్‌లోని సాంకేతిక లోపాల వల్ల లక్షలాది మంది రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చిందని, ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురై వందలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం, వారి బంధువులు మాత్రమే లబ్ధి పొందారని, సామాన్య ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. శాసనసభ సాక్షిగా తమ అక్రమాలు బయటపడుతుండటంతోనే గత పాలకులు చర్చ నుంచి పారిపోతున్నారని పొంగులేటి ఎద్దేవా చేశారు. భూ పరిపాలన, ధరణి పోర్టల్ అంశాలపై సభలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.

## బ్రిక్స్ సదస్సు: జిన్‌పింగ్‌కు రామేశ్వరం ఆలయ
# విశిష్టతను వివరించిన మోదీ

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని భారత్ మండపంలో 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సుకు హాజరైన ప్రపంచ దేశాల అధినేతలకు ప్రధాని నరేంద్ర మోదీ సాదరంగా స్వాగతం పలికారు. ఈ స్వాగత కార్యక్రమానికి తమిళనాడులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన రామేశ్వరంలోని రామనాథస్వామి ఆలయం చిత్రాన్ని బ్యాక్‌డ్రాప్‌గా ఏర్పాటు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో, ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫతా అల్-సిసి, అబుదాబి క్రౌన్ ప్రిన్స్ షేక్ ఖలీద్ బిన్ మహమ్మద్ వంటి నేతలకు ప్రధాని స్వాగతం పలికారు. ముఖ్యంగా, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో కరచాలనం చేసిన మోదీ, ఆయనకు బ్యాక్‌డ్రాప్‌గా ఉన్న రామేశ్వరం ఆలయ ప్రాముఖ్యతను, దాని చారిత్రక విశిష్టతను క్లుప్తంగా వివరించారు. ఇతర నేతలతోనూ ఆయన ముచ్చటిస్తూ భారతీయ సాంస్కృతిక వైభవాన్ని తెలియజేశారు. తమిళనాడులోని పంబన్ ద్వీపంలో ఉన్న రామనాథస్వామి ఆలయం హిందువులకు అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. శివుడికి అంకితం చేయబడిన 12 జ్యోతిర్లింగాలలో ఇది కూడా ఒకటి. అద్భుతమైన వాస్తుశిల్పం, విశాలమైన కారిడార్లతో ఈ ఆలయం భక్తి, సంస్కృతి, చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలుస్తుంది. రామాయణంతో ఈ ఆలయానికి ప్రత్యేక అనుబంధం ఉంది. శని, ఆదివారాల్లో జరుగుతున్న ఈ సదస్సుకు భారత్ అధ్యక్షత వహిస్తోంది. ప్రారంభ సెషన్‌లో మాట్లాడిన ప్రధాని మోదీ, 'మానవతే ప్రథమం' అనే స్ఫూర్తితో, ప్రజాకేంద్రీకృత విధానంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత తమ ప్రాధాన్యతలని స్పష్టం చేశారు. ఈ దార్శనికతతోనే దేశంలోని 30 నగరాల్లో 350కి పైగా సమావేశాలు నిర్వహించి, బ్రిక్స్ సహకారాన్ని సామాన్య ప్రజలతో అనుసంధానం చేశామని ఆయన వివరించారు. బ్రిక్స్ కూటమి ప్రపంచ వేదికపై తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుందని ప్రధాని అన్నారు. బ్రిక్స్ ఎవరికీ వ్యతిరేకం కాదని, అందరినీ కలుపుకొనిపోయే విధానంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బ్రిక్స్ నిర్ణయాలు కొనసాగింపు, అమలు కోసం ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కూడా ఆయన సూచించారు. ఇక ఇదే వేదికపై మోదీ.. పుతిన్, జిన్ పింగ్ లతో ఉల్లాసంగా ముచ్చటించిన ఫొటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## అమరావతి క్వాంటం బయో వ్యాలీకి కేంద్ర సాయం..
## చంద్రబాబు పాలనలో ఏపీ సురక్షితంగా ఉంటుంది: నడ్డా

మొదటి పేజి తరువాయి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి వర్చువల్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జేపీ నడ్డా మాట్లాడుతూ... అమరావతిలో 'క్వాంటం బయో వ్యాలీ'ని ఏర్పాటు చేయాలనే చంద్రబాబు ఆలోచనను ఆకాశానికెత్తారు. బయో వ్యాలీకి జాతీయ స్థాయిలో గుర్తింపు ఇవ్వాలన్న వినతికి సానుకూలంగా స్పందించిన ఆయన, దీనికి అవసరమైన సాంకేతిక సాయం అందించేందుకు కేంద్రం నుంచి ఒక ప్రత్యేక నిపుణుల బృందాన్ని అమరావతికి పంపుతామని హామీ ఇచ్చారు. చంద్రబాబు రూపొందించిన 'సంజీవని' పథకం ప్రాధాన్యతను కొనియాడిన నడ్డా.. దీనిని జాతీయ స్థాయిలో అమలు చేసే దిశగా ఆలోచిస్తామని తెలిపారు. చంద్రబాబు ప్రస్తావించిన 'వంటిల్లే ఫార్మసీ - ఆహారమే ఔషధం' అనే ఆలోచన సరైనదని, మెరుగైన ఆరోగ్యానికి అదే మూలసూత్రమని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం ఎడమ కాలువ, వెలిగొండ, హంద్రీ-నీవా వంటి సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేయడంలో సీఎం చిత్తశుద్ధిని ఆయన అభినందించారు. చంద్రబాబు విజన్, నిబద్ధత కలిగిన అరుదైన నాయకుడని, ఆయన సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని ప్రశంసించారు. ఈ సందర్భంగా వేదికపై చంద్రబాబుతో కలిసి నడ్డా సెల్ఫీ దిగడం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వైద్య రంగానికి ఏపీ ప్రభుత్వం ఇస్తున్న అత్యున్నత ప్రాధాన్యతను మెచ్చుకుంటూ, కేంద్రం నుంచి రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలా సంపూర్ణ సహకారం ఉంటుందని నడ్డా హామీ ఇచ్చారు.

## ఆరోగ్య రంగాన్ని మరింత పటిష్టం చేస్తాం.. పేదల ఖర్చు తగ్గిస్తాం

అమరావతి: కేంద్రం సహకారం, రాష్ట్ర సంకల్పం, ప్రజల భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నెం.1 స్థానం దక్కించనని సీఎం చంద్రబాబు అన్నారు. విజయవాడ లోని పాత ప్రభుత్వ ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ బ్లాక్, ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లను కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. 500 బెడ్లతో క్రిటికల్ కేర్ సేవలు అందుబాటులోకి వచ్చాయని, తద్వారా పేద, మధ్యతరగతి వర్గాలకు గణనీయంగా ఖర్చు తగ్గుతుందని చెప్పారు. రాష్ట్రంలో ఆరోగ్య రంగాన్ని మరింత పటిష్టం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సంజీవని ప్రాజెక్ట్ గేమ్‌ఛేంజర్‌గా మారబోతోందన్నారు.

## విజయవాడలో భారీ వర్షం.. రహదారులు జలమయం

"ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్‌గా మారబోతోంది. ఆయుష్మాన్ భారత్ పథకంతో చాలామందికి ప్రయోజనం చేకూరుతుంది. అర్హులైన వారికి రూ.5లక్షల ఆరోగ్య బీమా వర్తిస్తుంది. జేపీ నడ్డా నాయకత్వంలో ఆరోగ్య రంగంలో కొత్త విప్లవాలు వచ్చాయి. ఆరోగ్య రంగంలో పెనుమార్పులకు డబుల్ ఇంజన్ సర్కార్ కారణం. 2047 నాటికి ప్రపంచంలోనే మన దేశం ప్రథమ స్థానంలో ఉండాలి" అని సీఎం అన్నారు.

## రూ.64వేల కోట్లతో ఆరోగ్య వ్యవస్థ బలోపేతం: జేపీ నడ్డా

ఏపీలో రూ.1,271 కోట్లతో 24 క్రిటికల్ బ్లాక్‌లు, 25 ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లు, 33 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు నిర్మించబోతున్నామని కేంద్రమంత్రి జేపీ నడ్డా (ఫ్లో మీఎం:ఖ)తెలిపారు. క్రిటికల్ కేర్ బ్లాక్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో కేంద్రమంత్రి మాట్లాడారు. చంద్రబాబుతో కలిసి క్రిటికల్ కేర్ బ్లాక్‌లు, ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. "గత దశాబ్ద కాలంగా దేశంలో ఎన్నో ఆరోగ్య విధానాలు తీసుకొచ్చాం. ఆరోగ్య వ్యవస్థలు బలోపేతం చేసే ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నందుకు గర్విస్తున్నా. ఆరోగ్య మౌలిక సదుపాయాల కల్పనలో ఇదో ముందడుగు. ఇలాంటి కార్యక్రమాల రూపకల్పనలో కేంద్రానికి తోడ్పాటు అందిస్తున్నందుకు చంద్రబాబును అభినందిస్తున్నా. కొవిడ్ తర్వాత ఆరోగ్య వ్యవస్థలను పటిష్టం చేయడంపై మోదీ దృష్టి సారించారు. వచ్చే ఐదేళ్లలో రూ.64వేల కోట్లతో ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేయబోతున్నాం. వంటగదే ఫార్మసీ, ఆహారమే ఔషధమని చంద్రబాబు తరచూ చెబుతారు.. అది అక్షరాలా నిజం" అని జేపీ నడ్డా పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని చిన్ని, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికార పిరమిడ్‌ను బద్దలుకొట్టాలి.. ప్రపంచ పాలనలో
## 'గ్లోబల్ సౌత్' వాటా పెరగాలి: బ్రిక్స్ వేదికగా ప్రధాని మోదీ

ఢిల్లీ: బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం న్యూఢిల్లీలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ వృద్ధికి చోదకశక్తులుగా ఉన్న దేశాలకు ప్రపంచ పాలనలో మరింత కీలక పాత్ర దక్కాలని, ఏకాభిప్రాయంతోనే బ్రిక్స్ కూటమి ముందుకు సాగుతుందని, ఏ దేశానికీ వ్యతిరేకంగా పనిచేయదని స్పష్టం చేశారు. ప్రారంభోపన్యాసంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ప్రస్తుతం అనేక అంతర్జాతీయ సంస్థల్లో గ్లోబల్ సౌత్ దేశాలు ముందు వరుసలో ఉంటున్నప్పటికీ, నిర్ణయాధికారంలో మాత్రం వెనుకబడే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ 'అధికారాల పిరమిడ్'ను ప్రతి దేశానికీ గళం వినిపించే, ప్రతి సభ్యునికీ భాగస్వామ్యం ఉండే 'భాగస్వామ్య వేదిక'గా మార్చాలని పిలుపునిచ్చారు. మానవాళి పురోగతే దీనికి కేంద్రంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ లక్ష్య సాధన కోసం బ్రిక్స్ సంస్కరణల రోడ్‌మ్యాప్‌ను రూపొందించాలని మోదీ ప్రతిపాదించారు. ప్రాతినిధ్యం, ప్రతిస్పందన, నియమ-నిర్మాణం అనే మూడు స్తంభాలపై ఈ రోడ్‌మ్యాప్ దృష్టి సారించాలని సూచించారు. ప్రాతినిధ్యం గురించి వివరిస్తూ, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్‌సీ)లో సంస్కరణలను ఇకపై వాయిదా వేయరాదని, స్పష్టమైన కాలపరిమితితో కూడిన లక్ష్యంతో చర్చలు జరగాలని ఆయన నొక్కిచెప్పారు. అంతర్జాతీయ ఆర్థిక సంస్థలలో ఓటింగ్ హక్కులు, నాయకత్వ పాత్రలు, విధాన ప్రాధాన్యతలను కూడా ప్రస్తుత వాస్తవాలకు అనుగుణంగా మార్చాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. గత 20 ఏళ్లలో బ్రిక్స్ కూటమి ఒక ప్రత్యేక గుర్తింపును ఏర్పరుచుకుందని ప్రధాని మోదీ అన్నారు. సభ్య దేశాలు ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించుకుంటూ, ఏకాభిప్రాయంతో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. "మేము ఎవరికీ వ్యతిరేకం కాదు. ప్రతి ఒక్కరినీ కలుపుకుని ముందుకు వెళ్లే విధానంతోనే పనిచేస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. భారత్ అధ్యక్షతన స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. ఈ అజెండాను సామాన్య ప్రజలతో అనుసంధానం చేసేందుకు దేశవ్యాప్తంగా దాదాపు 30 నగరాల్లో 350కి పైగా సమావేశాలు నిర్వహించినట్లు ఆయన వివరించారు.

## గురువాయూరప్పను దర్శించుకున్న పవన్ కళ్యాణ్

కేరళం : రాష్ట్రం, త్రిస్సూర్ జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గురువాయూర్ శ్రీ బాలకృష్ణుని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దర్శించుకున్నారు. గురువాయూర్ ఆలయంలో అత్యంత పవిత్ర సేవగా భావించే వేకువజాము నిర్మాల్య దర్శనంలో ఆయన పాల్గొన్నారు. ముందురోజు చేసిన అలంకరణతో స్వామిని చేసుకునే తొలి దర్శనాన్ని నిర్మాల్య సేవగా పిలుస్తారు. ఈ సేవ కోసం శనివారం ఉదయం వేకువజామున 3 గంటలకు పవన్ కళ్యాణ్ గురువాయూర్ ఆలయానికి చేరుకున్నారు. దాదాపు 30 నిమిషాలపాటు ఈ విశిష్ట సేవలో పాల్గొని తరించారు. అంతకు ముందు గురువాయూర్ చేరుకున్న పవన్ కళ్యాణ్ కి ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలికారు. దక్షిణ ముఖద్వారం నుంచి ఆలయం లోపలికి ప్రవేశించిన ఆయన, స్వామి నిర్మాల్య దర్శనం చేసుకున్నారు. గర్భాలయంలో మూలవిరాట్టుకి నిర్వహించే ప్రత్యేక కైంకర్యాలు అత్యంత భక్తిశ్రద్ధలతో తిలకించారు. స్వామి వారికి పట్టు వస్త్రాల సమర్పణ నిర్మాల్య దర్శనానంతరం సంప్రదాయం ప్రకారం నువ్వుల నూనెతో తైలాభిషేకం చేస్తారు. శంఖాభిషేకం, వాకచార్తు సేవలు నిర్వహిస్తారు. స్వామి వారికి ముందు రోజు అలంకరించిన గంధాన్ని తొలగించి అభ్యంగన స్నానం చేయించే అద్భుత సేవ గురించి ఆలయ అధికారులు పవన్ కళ్యాణ్ గారికి వివరించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పవన్ కళ్యాణ్ పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం నైవేద్యంలో ఉన్న వినాయకుడిని దర్శించుకుని, ఆలయ ఆచారాలను అనుసరిస్తూ గుడి వెనుక భాగంలో సాష్టాంగ నమస్కారం చేశారు. తదుపరి ఆలయ ప్రాంగణంలో ఉన్న ఆంజనేయస్వామి, అనంత పద్మనాభ స్వామి, భగవతి అమ్మవార్లను దర్శించుకున్నారు. గురువాయూర్ ఆలయ ప్రదక్షిణలో శ్రీ అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గురువాయూర్ మేల్ శాంతితోపాటు ఇతర ప్రధాన అర్చకులు పవన్ కళ్యాణ్ ని ఆశీర్వదించి, స్వామివారి కళశం, తదితర ప్రసాదాలు అందజేశారు. పవన్ కళ్యాణ్ కి ఆయుర్వేద థెరపీ చేసిన వైద్యులు ఆయనతోపాటు గురువాయూర్ బాలకృష్ణ స్వామి వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## ఆ ఏడు దశల వెరిఫికేషన్ ఏమైంది?..
# డీఎస్సీపై ప్రభుత్వాన్ని నిలదీసిన జగన్

అమరావతి: ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చెబుతున్న మెగా డీఎస్సీపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎక్స్ వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్ల పరిశీలనలో ప్రభుత్వం చెబుతున్న 'ఏడు దశల వెరిఫికేషన్' ప్రక్రియపై ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇన్ని దశల తనిఖీలు జరుగుతున్నాయని చెబుతున్నప్పటికీ, అక్రమాలు వెలుగుచూడటాన్ని ఆయన ప్రశ్నించారు. ఉపాధ్యాయ అభ్యర్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని ఆయన మండిపడ్డారు. సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. ఈ సందర్భంగా జగన్ కొన్ని నిర్దిష్ట ఘటనలను ఉటంకించారు. కొందరు విజేతల 'పేర్లు జాబితా'లో గల్లంతవడం, కొన్ని సర్టిఫికెట్లు నకిలీవని స్వయంగా ఫోటో క్రీడా సమాఖ్య అధికారులు చెప్పడం, ఒక అభ్యర్థి పేర్కొన్న క్రీడా ఈవెంట్‌ను తాము అసలు నిర్వహించలేదని నాగార్జున విశ్వవిద్యాలయం స్పష్టం చేయడం వంటి ఉదంతాలను ఆయన ప్రస్తావించారు. "ఇన్ని అక్రమాలు బయటపడుతుంటే, అసలు ఎక్కడ, ఏం వెరిఫికేషన్ చేశారు?" అని జగన్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇన్ని లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నా, డీఎస్సీ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్నామని ప్రభుత్వం ఎలా చెప్పగలదని ఆయన ప్రశ్నించారు. ఈ లోపాలే అక్రమాలకు ఆస్కారం కల్పించాయా అని సందేహం వ్యక్తం చేశారు. జరిగిన తప్పులకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ నియామక ప్రక్రియలో నెలకొన్న పరిస్థితులపై సమగ్రమైన వివరణ ఇవ్వాలని ఆయన కోరారు. కాగా, మెగా డీఎస్సీ నియామక ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి ప్రతిపక్ష వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూనే ఉంది. అయితే, నిబంధనల ప్రకారమే నియామకాలు జరుగుతాయని, సర్టిఫికెట్ల పరిశీలన పలు దశల్లో పకడ్బందీగా నిర్వహించామని ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేసింది. కొన్ని ఆరోపణలపై అధికారులు మీడియా సమావేశాల్లో వివరణ కూడా ఇచ్చారు. అయినప్పటికీ, తాజాగా జగన్ చేసిన వ్యాఖ్యలతో ఈ అంశం రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం చెబుతున్న పారదర్శకతకు, ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలకు మధ్య డీఎస్సీ ప్రక్రియ రాజకీయ వివాదంగా కొనసాగుతోంది.

## బీఆర్ఎస్ నేతలపై కేసులు..
## మరి మిస్ ఇంగ్లాండ్ వ్యవహారం ఏమైంది?: కేటీఆర్

హైదరాబాద్: అసెంబ్లీ ప్రాంగణంలో ఇటీవల జరిగిన గందరగోళం నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై లైంగిక వేధింపుల కేసులు నమోదు చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ కేసులను న్యాయస్థానాల్లో ఎదుర్కొంటామని చెప్పారు. అయితే హైదరాబాద్‌లో జరిగిన మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ చేసిన ఆరోపణలపై ఏం చర్యలు తీసుకున్నారని రాష్ట్ర డీజీపీని ప్రశ్నించారు. "ఈ చెత్త కేసును మేం కోర్టుల్లో ఎదుర్కొంటాం. కానీ హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీల సమయంలో మిస్ ఇంగ్లాండ్‌తో అభ్యంతరకరంగా ప్రవర్తించిన కాంగ్రెస్ నాయకులపై ఆమె చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలు ఏమయ్యాయి?" అని కేటీఆర్ ప్రశ్నించారు. నిందితులను తెలంగాణ పోలీసులు ఇంకా కాపాడుతున్నారా? దీనిపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ వద్ద సమాధానం ఉందా? అని నిలదీశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. అసెంబ్లీ గేటు ముందు జరిగిన గందరగోళం నేపథ్యంలో ముఖ్యమంత్రి తన పోలీసులతో బీఆర్ఎస్ నేతలపై లైంగిక వేధింపుల కేసులు నమోదు చేయించడం చట్టాన్ని దుర్వినియోగం చేయడమేనని కేటీఆర్ ఆరోపించారు. 2025లో తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ పోటీలను నిర్వహించింది. ఈ పోటీలపై మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లో ఉన్న సమయంలో ధనవంతులైన పురుష స్పాన్సర్లను అలరించాలంటూ తనపై తీవ్ర ఒత్తిడి తెచ్చారని మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్‌పై ఆరోపించారు. "మేం పోటీలకు వచ్చామా, దేనికి వచ్చామో అర్థం కాలేదు. ఇవేం పోటీలు?" అంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. తనకు ఎదురైన అనుభవాల కారణంగానే మిస్ వరల్డ్ 2025 పోటీల నుంచి మధ్యలోనే వైదొలిగి ఇంగ్లాండ్‌కు వెళ్లిపోయారు. స్వదేశానికి చేరుకున్న తర్వాత ఆమె చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో రాజకీయ దుమారానికి దారితీశాయి. అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. మ్యాగీ ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం సైతం సీనియర్ ఐపీఎస్ అధికారి నేతృత్వంలో విచారణకు ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే తాజా పరిణామాలపై కేటీఆర్ ప్రశ్నలు సంధించారు.

## బర్తరఫ్ తర్వాత కీలక పరిణామం..
# కొండా సురేఖకు ఢిల్లీ నుంచి పిలుపు



హైదరాబాద్: మంత్రి పదవి నుంచి బర్తరఫ్ అయిన కొండా సురేఖ వ్యవహారంలో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ఆమెకు కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి ఢిల్లీకి రావాల్సిందిగా పిలుపు అందింది. వెంటనే బయలుదేరి రావాలని పార్టీ పెద్దల నుంచి ఆమెకు సందేశం అందినట్లు తెలుస్తోంది. మంత్రివర్గం నుంచి తొలగించిన మరుసటి రోజే హైకమాండ్ రంగంలోకి దిగడం తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తి రేపుతోంది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, కొండా సురేఖతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడారు. పార్టీ నిర్ణయాన్ని గౌరవించాలని, అధిష్ఠానం అందుబాటులో ఉండాలని ఆమెకు సూచించినట్లు సమాచారం. ఈ సంభాషణ జరిగిన కొద్ది గంటల్లోనే ఢిల్లీ నుంచి పిలుపు రావడం గమనార్హం. మంత్రి పదవి కోల్పోయి అసంతృప్తితో ఉన్న కొండా సురేఖను బుజ్జగించేందుకే అధిష్ఠానం ఈ చర్యలు చేపట్టినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఆమెకు కేబినెట్ స్థాయి పదవిని అప్పగించే యోచనలో కాంగ్రెస్ పెద్దలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అధిష్ఠానం పిలుపు మేరకు కొండా సురేఖ ఢిల్లీ పర్యటన తర్వాత ఈ వ్యవహారంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# కూచాడి శ్రీహరి రావు విజ్ఞప్తి..
# సరస్వతి కాలువకు నీటి విడుదలకు గ్రీన్ సిగ్నల్!



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 11(నిర్మల్) :** నిర్మల్ నియోజకవర్గ రైతుల సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కూచాడి శ్రీహరి రావు నిన్న నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని కలిసి, సరస్వతి కాలువ పరివాహక ప్రాంతంలో ఉన్న రైతుల పరిస్థితిని వివరించారు. అనంతరం ఇరిగేషన్ శాఖ జుచీజ రమేష్ బాబు గారిని కలిసి సరస్వతి కాలువ పరివాహక ప్రాంతంలోని పరిస్థితులను, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. స్పందించిన మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ఈ నెల 13వ తేదీ ఆదివారం నుండి వార బంది పద్ధతిలో సరస్వతి కాలువకు నీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ జుచీజ రమేష్ బాబు గారికి సూచించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్నందున రైతులు నీటిని వృథా చేయకుండా సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. రైతుల సమస్యపై స్పందించి నీటి విడుదలకు చర్యలు చేపట్టిన మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి, ఇరిగేషన్ జుచీజ రమేష్ బాబు గారికి కూచాడి శ్రీహరి రావు కృతజ్ఞతలు తెలిపారు.

## రాజోలు పంచాయతీలో సిబ్బంది మొండిచేయి..
## కూలీలతో కార్యాలయాన్ని శుభ్రం చేయించిన పాలకవర్గం!








**లోకల్ గైడ్ సెప్టెంబర్ 12 కురవి :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రాజోలు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో, గదుల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పంచాయతీ సిబ్బంది శుభ్రం చేయకపోవడంతో పాలకవర్గం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టింది. ఎంపీడీవో, ఎంపీవో, కార్యదర్శితో పాటు సర్పంచ్, పాలకవర్గ సభ్యులు ఎన్నిసార్లు ఆదేశించినా సిబ్బంది ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ పనులను పూర్తిగా గాలికి వదిలేశారు. దీంతో పంచాయతీ కార్యాలయ పరిసరాలు అధ్వానంగా మారడాన్ని గమనించిన ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి చర్చించి నిర్ణయం తీసుకున్నారు. పంచాయతీ సిబ్బంది సహాయనిరాకరణ చేయడంతో, చివరకు రోజువారీ కూలీలను రప్పించి ఆవరణతో పాటు గదుల్లోని చెత్తను ఊడ్పించి మొత్తం ప్రాంగణాన్ని శుభ్రం చేయించారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు చెప్పినా వినకుండా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ సిబ్బంది తీరుపై స్థానికులు మండిపడుతున్నారు. పాలకవర్గమే నేరుగా కూలీలతో పనులు చేయించాల్సిన దుస్థితి రావడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, విధులను విస్మరిస్తున్న సిబ్బందిపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# మహిళలు వేధింపులు సహించవద్దు...

షీ టీమ్స్‌ను ఆశ్రయించండి...



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** మహిళలు ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే షీ టీమ్స్‌ను ఆశ్రయి ంచాలని మంచిర్యాల జిల్లా షీ టీమ్ పోలీసు లు సూచించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల జిల్లా గోదావరి రోడ్డులోని ఏకలవ్య ఆశ్రమంలో సేవాభారతి ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్,బ్యూటీషియన్,టైలరింగ్ శిక్షణా కోర్సులు నేర్చుకుంటున్న మహిళలకు జిల్లా షీ టీమ్ పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీమ్ సిబ్బంది మాట్లాడుతు మహిళలు నేటి సమాజంలో వివిధ కార్యాలయాల్లో,ప్రయాణ సమయాలలో,సామాజిక మాధ్యమాల్లో వివిధ రకాల వేధింపులను ఎదుర్కొంటున్నారని తెలిపారు.కుటుంబ గౌరవం,భయం,సామాజిక ఒత్తిడి కారణంగా చాలామంది మహిళలు తమ సమస్యలను బయటకు చెప్పలేకపోతున్నారని పేర్కొన్నారు.మహిళల రక్షణ కోసం ప్రభుత్వం వివిధ చట్టాలను అమలు చేస్తోందని,మహిళలకు అండగా షీ టీమ్స్ వంటి ప్రత్యేక పోలీసు విభాగాలు నిరంతరం అందుబాటులో ఉంటాయని తెలిపారు.పెళ్లికి ముందు,పెళ్లి తర్వాత పరిచయమైన వ్యక్తులు పాత పరిచయాలు,వ్యక్తిగత సమాచారాన్ని,ఫొటోలను ఉపయోగించి బెదిరింపులకు పాల్పడినా మహిళలు ఎట్టి పరిస్థితుల్లోను భయపడవద్దని సూచించారు.ఎవరైనా వేధింపులకు గురిచేస్తే వెంటనే రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700,మంచిర్యాల షీ టీమ్ నంబర్ 8712659385లకు సమాచారం అందించాలని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు ఫోన్ చేయాలని సూచించారు.మహిళలు తమ సమస్యలను దాచుకోకుండా ధైర్యంగా పోలీసులను ఆశ్రయించాలని,సమాజంలో మహిళలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యమని షీ టీమ్ సిబ్బంది తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షీ టీమ్ సిబ్బంది సతీష్,వనిత,నిర్వాహకులు అంజి,సిబ్బంది,మహిళలు పాల్గొన్నారు.

## వంగూరి వాచకం- నవరత్నాలు

1. పొందిన మేలు మరువని
దోమల కృతజ్ఞతా లాజిక్
రక్తం పీల్చాక వినిపించు
చెవి దగ్గర తమ మ్యూజిక్.

2.కోరుకుంటున్నారు ఎందరో
ప్రపంచశాంతి
అలాగైతేనే తగ్గుతుందని
బంగారం కాంతి.

3.పేటకో
రాజు
కోటలో
బూజు.

4.ఉంటే చాలదు
ఆశ
పడాలి కదా
ప్రయాస.

5.గతం
తలలో
భవిత
చేతలలో.

6.ఆకాశంలోని చుక్కల్ని
ఎలాగో దించలేరు ముగ్గులు
భూమి మీద చుక్కల్ని
కలిపి వేస్తారు ముగ్గులు .

7.ఒక్క చీర కొనాలన్నా
పక్కగా చూసి చేస్తారు సెలెక్షన్
ఎక్కడికైనా వెళ్లాలంటే
బిక్క ముఖంతో చూస్తారు వార్డ్రోబ్.

8.అరిగిన సబ్బును సైతం
అతికించి వాడేవాడు మధ్యతరగతి
పెరిగిన పన్నులు మాత్రం కిమ్మనక కట్టే
సర్కారు పాలిట దయానిధి.

9.అధినేత అనుగ్రహిస్తే
అందలానికి కరువేది
అనతి కాలంలోనే కర్ణుడు
అంగరాజై మెరువలేదా

వంగూరి గంగిరెడ్డి
9652286270
షాద్ నగర్



# ఖరీఫ్ సాగుకు ఎల్నినో ఎఫెక్ట్..

**ఉమ్మడి జిల్లాలో 33శాతం వర్షపు లోటు**

**వర్షాభావంతో పత్తి, సోయాపంటలపై ప్రతికూల ప్రభావం**

**పంట దిగుబడులపై రైతుల్లో వెంటాడుతున్న భయం**

**ఉమ్మడి ఆదిలాబాద్ (లోకల్ గైడ్) సెప్టెంబర్ 12 :** ఖరీఫ్ సీజన్లో ఆగస్టు మాసంలో కురిసిన వర్షాలు ఆతర్వాత ముఖం చాటే యడంతో రైతుల్లో ఆందోళన నెలకొం ది. గత ఏడాది వర్షాకాలంలో సాదార ణాన్ని మించి భారీ వర్షాలు కురియ డంతో ఖరీఫ్ పంటలు ఆశా జనకంగా దిగుబడి సాధించాయి. ఈసారి ఆరు గాలం శ్రమించి విత్తనాలు నాటి పంట ఏపుగా పెరుగుతున్న దశలోనే వర్షాభావ పరిస్తితులు వెంటాడుతుండటంతో రైతుల్లో అయోమయం నెలకొంది. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో అధిక మొత్తంలో సాగుచేసే పత్తి పంటతో పాటు ఇతర పంటల దిగుబడులు కూడ ఈసారి తగ్గే అవకాశం ఉంటుందని రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. ఉమ్మడి జిల్లాలోని 52 మండలాల్లో ఇప్పటికీ 25 శాతం పైనే 2 వర్షపు లోటు కలవర పెట్టిస్తుంది. ఈ ప్రభావం యాసంగి పంటల పై కూడ ఉండే అవకాశం ఉంది. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో మొత్తం 17 లక్షల ఎకరాల్లోపంటలు సాగవుతుండగా వీటిలో 47 శాతం పత్తి పంట పైనే ఆశలు పెంచుకుని రైతులు సాగు చేస్తూ వస్తున్నారు. ఈ సీజన్లో గత ఏడాదిని పోల్చిచూస్తే పత్తి సోయాబిన్ పంటల విస్తీర్ణం పెరిగింది. పత్తితర్వాతకండి, సోయాసాగు విస్తీర్ణం ఎక్కువగా ఉంటుంది. సీజన్ మొదట్లో వర్షాలు లేక రైతులు విత్తన దశలోనే తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. తర్వా త జూలై, ఆగస్టులో కురిసిన వర్షాలు రైతులకు ఊరటనిచ్చినప్పటికి పంట ఏపుగా పెరుగుతున్న తరుణంలో తిరిగి వర్షాలు లేకపోవడంతో అక్కడక్కడ భూములనెర్రలు బారి తెగుళ్ల చుట్టు ముట్టడంతో పంటల దిగుబడి తగ్గే కాశం ఉంటుందని రైతులు ఆవేదన వ్య క్తంచేస్తున్నారు. అడపాదడపా మోస్తరు వర్షం కురిసినప్పటికి పత్తి, సోయాబిన్ ఏపుగా పెరుగుతున్న దశలో తెగుళ్ల ఆ శించడంతో రైతులు ఉక్కిరిబిక్కిరై పం టను కాపాడుకునేందుకు వేలలో ఖర్చు చేసి మందులు పిచికారి చేశారు. అయితే ఇప్పుడు పూత, కాత దశకు వస్తున్న పత్తి సోయాబిన్ పంటలపై వర్షాభావ పరి స్థితులు రైతుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.

**ఉమ్మడి జిల్లాలో 11.50 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగు**

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో ఈఏడాది కూడ ఖరీఫ్ సీజన్లో 11.50లక్షల ఎకరా లో పత్తి పంట సాగు చేసి పంట దిగుబ డిపై రైతులు ఆశలు పెంచుకున్నారు. ప్రై వేటులో మద్దతు ధర లేకపోయిన సీసీఐ కొనుగోలుచేస్తుందని భరోసాతో ఉమ్మడి జిల్లాలోని రైతులు పత్తి పంటపై మొగ్గు చూపారు. ఆదిలాబాద్ జిల్లాలో 4.37 లక్షలు, కొమరంభీం జిల్లాలో 3.77 లక్ష లు, మంచిర్యాల జిల్లాలో 1.72 లక్షలు, నిర్మల్ జిల్లాలో 1.64 లక్షల ఎకరాల్లో రైతులు పత్తి పంట సాగు చేశారు. ఇప్పటికైతే పంటలు అనుకూలంగా ఉన్నప్పటికి ఒకటి, రెండు వర్షాలు కురిస్తేనే పూత కాత పెరిగి దిగుబడి వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ శాస్ర అవవేత్తలు పేర్కొంటున్నారు. ఆదిలాబాద్, తలమడుగు, జైనథ్,బేల, ఇచ్చోడ, బోథ్ మండలాల్లో వర్షాభావం కార ణంగా రైతులు గత్యంతరం లేక తమ పత్తి పంటను కాపాడుకునేందుకు స్ప్రిం క్లర్లు, బిందుసేద్యంపైనే ఆధారపడిసాగు చేస్తున్నారు. ఇటీవల తలమడుగు మండలంలో విద్యుత్ స్థంభాలు లేక కరెంటు కొరత కారణంగా రైతులు సబ్ స్టేషన న్ను ముట్టడి ంచి నిరసన తెలిపారు. ఎండిపోతున్న పంటలకు నీళ్లిచ్చేందుకు నిరంతరం కరెంటు సరఫరా చేయాలని అధికారులకు విన్నవించారు. ఉమ్మడి జిల్లాలో 2.5 లక్షల ఎకరాల్లో సోయా 2.10 లక్షల ఎకరాల్లో కంది, లక్ష10 ఎకరాల్లో





మొక్కజొన్న పంటలు సాగు చేస్తున్నారు. వర్షాలు కురిస్తేనే పత్తికి ఈసారి ఎకరాకు 8 నుండి 10 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, వర్షాలు కురియకపోతే నాలు గదు క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

**ఉమ్మడి జిల్లాలో 38 శాతం వర్షం లోటు**

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో సాధారణ వర్షాపాతం ఇప్పటివరకు 875 మి. మీలు కాగా 642 మి. మీలు మాత్రమే నమోదైంది. 33 శాతం లోటుగా ఉంది. పంట కీలక సమయంలో వర్షాలు లే కపోవడంతో పత్తి సోయా కంది పంటల దిగుబడి తగ్గే వీలుండనుంది. అయితే వర్షపు లోటు నేపథ్యంలో పూత దశలో భూమినుండి పోషకాలు నత్ర జని, భాస్వరం అవసరం ఉంటుందని, ఈవారంలో ఒక వర్షం కురిస్తేనే పం టలకు ఖరీఫ్ పంటలకు జీవం పోస్తుం దని వ్యవసాయశాస్త్రవేత్త డాక్టర్ రాజ శేఖర్ ఆంధ్రప్రభకు తెలిపారు.

# వినాయక విగ్రహాల నిమజ్జనాలకు రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ పత్తి కుంట (వినాయక్ సాగర్) సిద్ధం

**- పత్తి కుంట వద్ద శాశ్వత షెడ్డు నిర్మాణం - జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్**





రాజేంద్రనగర్ : వినాయక నిమజ్జనోత్సవాల కు పత్తి కుంట సిద్ధమైంది. పత్తి కుంట వద్ద వినాయక కొలను ముస్తాబు చేశారు. చెరువు వద్ద రూ. 12 లక్షలతో శాశ్వత షెడ్డు నిర్మాణం ఏర్పాటు చేశారు. షెడ్డు ను శనివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, గణేష్ ఉత్సవ సమితి నాయకులతో కలిసి ప్రారంభించారు. భక్తులు, అధికారులు నిలబడటానికి ప్రతి సంవత్సరం తాత్కాలిక టెంట్ లు , షామియానాలు వేసే చోట ఈ సంవత్సరం రూ. 12 లక్షలతో శాశ్వత షెడ్డు నిర్మాణం చేసినట్లు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి లు తెలిపారు. పత్తి కుంట మంచినీటి చెరువని ఈ చెరువు లో ప్రతి సంవత్సరం వేలాది వినాయకుల నిమజ్జనాలు జరుగుతుంటాయని తెలిపారు. పత్తి కుంట వినాయక కొలను వద్ద విద్యుత్ దీపాలు, క్రేన్ల ఏర్పాటు, పారిశు ద్ధ్య నిర్వహణ, నిమజ్జనం జరిగే వినాయక ప్రతిమలను ఎప్పటికప్పుడు తొలగించడం లాంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారజరుపుకోవాలన్నారు. వినాయక చవితి, నిమజ్జోనోత్సవాలను ప్రజలు, భక్తులు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేటట్లు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ జోనల్ ఈఈ నరేందర్ గౌడ్, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధి లు వై. శ్రీధర్ , సామా ఇంద్రపాల్ రెడ్డి, బొక్క బాల్ రెడ్డి, ఎన్ మల్లారెడ్డి, పడమటి శ్రీధర్ రెడ్డి, ఎస్ విజయ్ కుమార్, పలుగుచెరువు మహేష్, రగడంపల్లి శ్రావణ్, ఎన్ ధనుంజయ, ఈ వేణు గోపాల్, పెండ్యాల సాయి మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి.

సిఎంఆర్ఎఫ్ నిధులు అందజేస్తున్న ఎమ్మెల్యే.



**మంచిర్యాల జిల్లా (ప్రతినిధి లోకల్ గైడ్) :** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్నహస్తంగా నిలుస్తోంది.అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 41వ డివిజన్ కు చెందిన ఎం శివనారాయణకు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు 2లక్షల50వేలు,అదేవిదంగా మియాపూర్ కు చెందిన యు సూర్య ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా చికిత్స నిమిత్తం 2 లక్షల ఎల్ఓసి ని జిల్లా డిసిసి మాజీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ శనివారం ఆయన కుటుంబ సభ్యులకు అందజేసారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతు భారీగా వైద్య ఖర్చులు భరించలేని పేద కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో ఊరటనిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పేద,మధ్యతరగతి కుటుంబాల్లో అనుకోని అనారోగ్య సమస్యలు తలెత్తితే వైద్య ఖర్చులు భరించడం పెద్ద భారంగా మారుతోందని,కుటుంబంలో సంపాదించే వ్యక్తి అనారోగ్యానికి గురైతే ఆ కుటుంబ పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని,ఇలాంటి సందర్భాల్లో ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి వారికి ఆర్థికంగా అండగా నిలుస్తోందని సంతోషం వ్యక్తం చేసారు.ముఖ్యమంత్రి సహాయాన్ని అర్హులైన బాధిత కుటుంబాలకు అందించడంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపుతున్నారనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది.

# నవ శకం" సంస్థ ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లిలో ఘనంగా, ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం....

ప్రారంభించిన బ్రాహ్మణపల్లి గ్రామ ఉప,సర్పంచ్ ఏలూరి రవికుమార్...




**బోనకల్ ;లోకల్ గైడ్:** గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని బోనకల్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామ ఉపసర్పంచ్ ఏలూరి రవికుమార్ పేర్కొన్నారు. శనివారం బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో "నవ శకం" స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం అత్యంత విజయవంతంగా ముగిసింది.?విజయవాడకు చెందిన ప్రముఖ 'రావెళ్ల కంటి హాస్పిటల్' వైద్య బృందం సారథ్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి ఉపసర్పంచ్ ఏలూరి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై, లాంఛనంగా రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామీణులకే నాణ్యమైన వైద్యం – మేకల రమేష్... ఈ సందర్భంగా నవ శకం ఫౌండేషన్ వ్యవస్థాపకులు (ఫౌండర్) మేకల రమేష్ మాట్లాడుతూ... నిరుపేదలకు, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలను చెంతకే తీసుకురావాలనే ఉన్నతమైన లక్ష్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గ్రామంలోని పౌరులు, వృద్ధులు పెద్ద ఎత్తున తరలివచ్చి కంటి పరీక్షలు చేయించుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. శిబిరంలో రావెళ్ల కంటి హాస్పిటల్ నిపుణులైన వైద్య బృందం గ్రామస్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తగిన సలహాలు, సూచనలు మరియు మందులు అందజేశారు.?ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మాగి ముఖేష్, నవ శకం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చిన్నారి హర్షకు రూ.3 లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం

ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో ఎల్‌వోసీ మంజూరు




**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 12, లోకల్ గైడ్ న్యూస్ :** ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన అజ్మీరా సాయికుమార్--మౌనిక దంపతుల కుమారుడు హర్ష జన్మించిన నాటి నుంచి గుండెకు రంధ్రం (ఏఎస్‌డీ/వీఎస్‌డీ) సమస్యతో బాధపడుతున్నాడు. ప్రస్తుతం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి హర్షకు శస్త్రచికిత్స, ఇతర వైద్య చికిత్సల కోసం సుమారు రూ.3 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి వైద్య ఖర్చులు భారంగా మారడంతో కుటుంబ సభ్యులు గ్రామ సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మి రాజును సంప్రదించారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ వెంటనే స్పందించి చిన్నారి పరిస్థితిని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. కుటుంబ పరిస్థితిని, చిన్నారి ఆరోగ్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.3 లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించేందుకు చొరవ చూపారు. దీంతో చిన్నారి హర్షకు మెరుగైన వైద్యం అందించేందుకు కుటుంబానికి ఆర్థిక భరోసా లభించింది. ప్రజా సమస్యలపై తక్షణ స్పందన: ప్రజలకు ఏ ఆపద వచ్చినా తన దృష్టికి తీసుకొస్తే సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కృషి చేస్తున్నారని గ్రామస్థులు పేర్కొన్నారు. ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్, ఎల్‌వోసీల ద్వారా వైద్య సహాయం అందేలా చొరవ తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన సందర్భాల్లో అధికారులతో సమన్వయం చేసుకుంటూ బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. చిన్నారి హర్ష వైద్య చికిత్సకు రూ.3 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్‌వోసీ మంజూరు చేయించడంపై ఉసిరికాయలపల్లి గ్రామ పంచాయతీ ప్రజలు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు, సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లి సహాయం అందేలా కృషి చేసిన సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మి రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు, హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# పంట కాలువలో పడి వ్యక్తి మృతి

కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 12, లోకల్ గైడ్ న్యూస్ : పేరుపల్లి గ్రామ సమీపంలో పంట కాలువలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం వెలుగుచూసింది. పేరుపల్లి పాత కేసీఆర్ కాలనీకి చెందిన పోలబోయిన వెంకన్న (రాయుడి) (43) చిన్నకట్టుగూడెంలో ఓ రైతు వద్ద పాలేరుగా పనిచేస్తున్నాడు. శు క్రవారం ఇంటి నుంచి బయటకు వెళ్లిన వెంకన్న రాత్రి వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో గాలించారు. అయినప్పటికీ ఆయన ఆచూకీ లభించలేదు. శనివారం ఉదయం నాగరాజుకట్టు నుంచి పేరుపల్లి పెద్దచెరువుకు వెళ్లే పంట కాలువలో వెంకన్న మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. కాలువ వద్దకు వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు జారిపడి నీటిలో మునిగి మృతి చెంది ఉండవచ్చని స్థానికులు భావిస్తున్నారు. మృతదేహాన్ని గుర్తించిన విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో వారు విషాదంలో మునిగిపోయారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కామంచికల్ గ్రామపంచాయతీ పరిధిలో బీఆర్ఎస్,
# సీపీఐ నుంచి 25 కుటుంబాల చేరిక



**ఖమ్మం రూరల్: లోకల్ గైడ్ :** కామంచికల్ గ్రామపంచాయతీ పరిధిలో బీఆర్ఎస్, సీపీఐ పార్టీలకు చెందిన 25 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. శనివారం ఖమ్మంలోని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వమని అన్నారు. ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను గడపగడపకూ చేరుస్తున్నామని పేర్కొన్నారు. ప్రజా పాలనకు జై.. కాంగ్రెస్‌లో చేరికలకు సై అంటూ వలసల జోరు కొనసాగుతోందని అన్నారు.కాంగ్రెస్‌లో చేరిన ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో..: కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రతాపనేని రఘు, మాజీ సర్పంచ్ యాదా లింగయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ మక్కా మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ కె. మైబు, జంగాల రామారావు, చింతకాయల వెంకన్న, బండారు నాగేశ్వరరావు, దాసరి వెంకటనారాయణ, అనంతనేని మురళి, లక్ష్మణ్, జంగం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి




## విద్యుత్ ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు

### జీరో యాక్సిడెంట్ లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ: ఎస్ఈ

**ఖమ్మం, సెప్టెంబర్,12: లోకల్ గైడ్:** నార్దర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ ఖమ్మం సర్కిల్ పరిధిలో విద్యుత్ ప్రమాదాలను పూర్తిగా నివారించి "జీరో యాక్సిడెంట్" లక్ష్యాన్ని సాధించే దిశగా సమగ్ర భద్రతా చర్యలు చేపడుతున్నామని సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసచారి తెలిపారు. వినియోగదారుల భద్రతతో పాటు సిబ్బంది రక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ విద్యుత్ లైన్లు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఎర్తింగ్ వ్యవస్థలు, ఏబీ స్విచ్‌ల నిర్వహణలో ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైన సాంకేతిక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. జీరో యాక్సిడెంట్ లక్ష్య సాధనలో భాగంగా చేపట్టిన ప్రధాన చర్యలు: వదులుగా ఉన్న విద్యుత్ లైన్ల వద్ద మిడిల్ పోల్స్‌ను జనవరి నుంచి ఇప్పటివరకు 1946 నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది. వంగిపోయిన, తుప్పు పట్టిన, బలహీనంగా ఉన్న విద్యుత్ స్తంభాలను గుర్తించి,635 వంగిపోయిన స్తంభాలను సరిచేయుట మరియు 1415 నూతన స్తంభాలను ఏర్పాటు చేసి మార్చారు. పశువులు, రైతులు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు 53 ట్రాన్స్‌ఫార్మర్ గద్దెల ఎత్తును పెంచి భద్రతా ప్రమాణాలను మెరుగుపరిచారు. పాతబడిన విద్యుత్ లైన్లను తొలగించి వాటి స్థానంలో 257 మీటర్ల మేర నూతన విద్యుత్ లైన్లను ఏర్పాటు చేశారు. సరైన ఎర్తింగ్ లేని ప్రాంతాలను 1274 ప్రాంతాల్లో గుర్తించి, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఎర్తింగ్ వ్యవస్థను సరిచేశారు. ఫీడర్లలో ఇంటర్లింక్ ఏర్పాటే అవకాశం ఉన్న ప్రాంతాలను 271 చోట్ల గుర్తించి అవసరమైన సాంకేతిక చర్యల ద్వారా సమస్యను పరిష్కరించారు. రెండు వైపుల నుంచి విద్యుత్ సరఫరా జరిగే ప్రాంతాల్లో డేంజర్ బోర్డులను ఏర్పాటు చేసి, మరమ్మతులు, నిర్వహణ పనుల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించేలా చర్యలు చేపట్టారు. ప్రతి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఏబీ స్విచ్‌లను ఏర్పాటు చేసి లోకల్ లైన్ క్లియర్ నడుపాయాన్ని కల్పిస్తున్నారు. దీనివల్ల మరమ్మతుల సమయంలో నిర్దిష్ట ప్రాంతానికి మాత్రమే విద్యుత్ సరఫరాను నిలిపివేసి, సిబ్బంది భద్రతతో పాటు వినియోగదారులకు కలిగే విద్యుత్ అంతరాయ సమయాన్ని గణనీయంగా తగ్గించే చర్యలు చేపట్టారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు, ముందస్తు నివారణ చర్యలు, నిరంతర తనిఖీలు, సిబ్బందికి భద్రతా అవగాహన వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని ఎస్ఈ తెలిపారు. విద్యుత్ పరికరాలు, లైన్ల నిర్వహణలో ఎక్కడా రాజీ లేకుండా నాణ్యతా ప్రమాణాలను పాటిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు విద్యుత్ లైన్లు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు తదితర విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలని, తెగిపోయిన లేదా ప్రమాదకర స్థితిలో ఉన్న విద్యుత్ వైర్లు కనిపిస్తే వాటిని తాకకుండా వెంటనే విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందించాలని ఎస్ఈ సూచించారు. వినియోగదారుల భద్రతే ప్రధాన లక్ష్యంగా, విద్యుత్ ప్రమాదాలకు పూర్తిగా తావులేని సురక్షిత విద్యుత్ వ్యవస్థను నిర్మించేందుకు నిరంతరం చర్యలు కొనసాగిస్తామని ఎస్ఈ స్పష్టం చేశారు.

## బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి భూమి పూజ

### సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ ఆధ్వర్యంలో



**ఓదెల, సెప్టెంబర్ 12 (లోకల్ గైడ్) :** ఓదెల మండల కేంద్రంలోని ఊర చెరువు వద్ద బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ ఆధ్వర్యంలో శనివారం భూమి పూజ నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలకు సౌకర్యవంతంగా ఉండేలా బతుకమ్మ మెట్లు, ఘాట్ నిర్మించాలని గ్రామ పాలకవర్గం తీర్మానం చేసింది. ఈ సందర్భంగా సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ మాట్లాడుతూ మహిళలు అత్యంత ఆనందోత్సాహాలతో జరుపుకునే బతుకమ్మ పండుగకు ఊర చెరువు వద్ద మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా కల్పిస్తామని పేర్కొన్నారు. భూమి పూజ అనంతరం సర్పంచ్, పాలకవర్గ సభ్యులు కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్, వార్డు సభ్యులు గొర్ల శ్రీనివాస్, దూలం సదానందం, రాపెల్లి రాజయ్య, చింతం విజయస్వామి, పెండం లక్ష్మీ ఓదెలు, కొండ్ర లక్ష్మణ్, తోట ఉమా మహేశ్వరి, తీర్థాల శ్రీనివాస్, బుద్దే కుమార్, నూతి శంకర్, మాట్లా కుమార్, బోడకుంట శివన్న, చెరుకు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాల సాధనకు ప్రతి ఒక్క సభ్యులు ముందు ఉండాలి

### ద్వితీయ వర్ధంతి సందర్భంగా జీకే అన్నారం లో సిపిఎం ఆధ్వర్యంలో ఘన నివాళి.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** సీపీఐ(ఎం) అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు, ప్రజా ఉద్యమాల స్ఫూర్తిదాత కామ్రేడ్ సీతారాం ఏచూరి ద్వితీయ వర్ధంతి సందర్భంగా నల్గొండమండల లోని జీకే అన్నారం గ్రామంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భం సిపిఎం పార్టీ జిల్లా సభ్యురాలు కొండ అనురాధ మాట్లాడుతూ సీతారాం ఏచూరి జీవితాంతం కార్మికులు, కర్షకులు, పేదలు, సామాన్య ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడారని అన్నారుభారతదేశంలో లౌకిక, ప్రజాస్వామ్య, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు . దేశంలో మతోన్మాదం, కార్పొరేట్ అనుకూల విధానాలు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విశాల ప్రజా ఐక్యతను నిర్మించడంలో సీతారాం ఏచూరి కీలక పాత్ర పోషించారని తెలిపారు. పార్లమెంటరీ రాజకీయాలతో పాటు ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడంలో ఆయన చేసిన కృషి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, యువత, మహిళలు విద్యార్థుల సమస్యలపై పోరాటాలను మరింత ఉధృతం చేయడమే సీతారాం ఏచూరి కి నిజమైన నివాళి అని నాయకులు అన్నారు. సీతారాం ఏచూరి గారు చూపిన ప్రజా పోరాటాల మార్గంలో పయనిస్తూ, దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.సీతారాం ఏచూరి ఆశయాలను సాధిద్దాం . ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కొండా వెంకన్న. నల్పరాజు మధు. భాగ్యము. కొండ రాములు.సిద్దు.రామ్.లక్ష్మణ్. వరుణ్.లాదర్. వర్మ. లక్ష్మమ్మ. పార్వతమ్మ. మనీ.తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాలి

### అదనపు కలెక్టర్ విక్టర్



**కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 12 లోకల్ గైడ్ :** మహ్మద్‌నగర్ మండలం బురుగుల్, గునుకుల్ గ్రామాల్లో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను జుక్కల్ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బురుగుల్, గునుకుల్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల నంబర్లు 238, 241లో నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. మహ్మద్‌నగర్ తహసీల్దార్‌తో కలిసి ఎస్ఐఆర్ పనుల పురోగతిని సమీక్షించారు. గునుకుల్ గ్రామంలో ఓటర్ల నుంచి సమర్పించిన సంబంధిత పత్రాలను పరిశీలించి, వివరాల నమోదు మరియు పత్రాల పరిశీలన తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో, నిష్పక్షపాతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఓటర్ల వివరాల పరిశీలన, దరఖాస్తుల స్వీకరణ, సంబంధిత పత్రాల పరిశీలన తదితర ప్రక్రియలను నిబంధనల ప్రకారం జాగ్రత్తగా పూర్తి చేయాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వివరాల నమోదు లేదా పత్రాల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పేర్లను గుర్తించి, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేక ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించి, ఓటర్లు సమర్పించాల్సిన పత్రాలు, దరఖాస్తులపై వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. అనంతరం బురుగుల్ గ్రామంలోని టీకాల కేంద్రాన్ని కూడా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్ సందర్శించి, అక్కడ అందుతున్న సేవలు, కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్‌నగర్ తహసీల్దార్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల అభిమానం చూస్తుంటే కేసీఆర్ మళ్లీ రావాలనే ఆకాంక్ష స్పష్టమవుతోంది



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 12 :** ఆదిలాబాద్: యావత్ రైతాంగం కేసీఆర్ మళ్లీ రావాలని కోరుకుంటుంటే.. కాంగ్రెస్ నాయకులు కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరంగా ఉందని మాజీ మంత్రి జోగు రామన్న ఆవేదన వ్యక్తం చేశారు.పొలాల పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని రైతులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తమకున్న అభిమానాన్ని వినూత్నంగా చాటుకోవడం తనను ఎంతగానో ఆనందపరిచిందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ, కేసీఆర్, కేటీఆర్ ఫ్లెక్సీలతో బసవన్నలను అలంకరించి రైతులు తమ అభిమానాన్ని చాటుకున్నారని తెలిపారు.శనివారం మాజీ మంత్రి జోగు రామన్న కరింజా గ్రామాన్ని సందర్శించారు. గ్రామస్తులు మహిళలు జోగు రామన్న గారిని సాదరంగా ఆహ్వానించి మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడి రైతులను ఆత్మీయంగా కలుసుకుని పలకరించారు. పొలాల పండుగ సందర్భంగా "రేవంత్ రెడ్డి పోవాలి.. కేసీఆర్ రావాలి" అంటూ సోషల్ మీడియాలో వైరల్ అయిన రైతులను శాలువాలతో సత్కరించి అభినందించారు. గ్రామస్తులతో కలిసి ఆప్యాయంగా మాట్లాడి, వారితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమానికి పెద్దపీట వేశారని అన్నారు. దళిత కుటుంబాల ఆర్థికాభివృద్ధి కోసం దళిత బస్తీ, దళిత బంధు వంటి పథకాలను అమలు చేశారని తెలిపారు. దళిత కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేలా రూ.10 లక్షల దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు.దళిత విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళిత బస్తీ పథకం ద్వారా కేటాయించిన భూముల్లో ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం బోర్లు వేయకపోవడం అమానుషమని విమర్శించారు. ప్రతి చేల్లకు బోరు సౌకర్యం కల్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన బోర్లను ఇప్పటివరకు రైతుల చేనులలో వేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల వివక్షను వ్యవహరిస్తుందన్నారు.రైతులకు ఇవ్వాల్సిన రైతుబంధు, రైతుబీమా, రైతు కార్మికులు, మహిళలు, విద్యార్థులకు ఇచ్చిన హామీల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని జోగు రామన్న ఆరోపించారు.కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న విమర్శలను ఆయన ఖండించారు. వ్యవసాయంపై అవగాహన లేకుండా మాట్లాడటం సరికాదని అన్నారు. వ్యవసాయంపై ఉన్న మక్కువతోనే కేసీఆర్ తన నివాసాన్ని పంట పొలాల మధ్య నిర్మించుకున్నారని పేర్కొన్నారు.రైతాంగానికి అండగా నిలిచిన కేసీఆర్‌పై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం కొనసాగిస్తే రానున్న రోజుల్లో రైతుల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వానికి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుందని జోగు రామన్న హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మారశెట్టి గోవర్ధన్ , ఇజ్జగిరి నారాయణ, యాసం నర్సింగరావు, మెట్టు ప్రలాద్,గణేష్ యాదవ్,రామ్ రెడ్డి,మహేందర్ రెడ్డి, దేవన్న,వెంకన్న,చెన్నూరు గంగన్న,సంకపాక లక్ష్మణ్, సంకపాక శంకర్, ఇరిగోళ్ల అశోక్, ఇరిగోళ్ల సంతోష్, బిక్కి కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి ఆశయాల కొనసాగింపే ఆయనకిచ్చే ఘన నివాళి



సిపిఎం జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ఉత్తమ పార్లమెంటేరియన్ కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాల కొనసాగించే ఆయన కిచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి మన వీరారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు శనివారం సిపిఎం జిల్లా కార్యాలయం దొడ్డి కొమురయ్య భవన్లో సీతారామ్ ఏచూరి చిత్రపటానికి అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజకీయాల్లో తనదైన ముద్ర వేసి 2024 పార్లమెంట్ ఎన్నికలకు ముందు చెల్లాచెదురుగా ఉన్న బిజెపి యేతర పార్టీలన్నింటినీ ఐక్యం చేయడంలో ఇండియా కూటమికి శ్రీకారం చుట్టడంలో కీలకపాత్ర పోషించిన బహుముఖ ప్రజ్ఞాశాలి, గొప్ప రాజకీయ ఆర్థికవేత్త , మార్క్సిస్టు, లెనినిస్ట్, ఒక సిద్ధాంత వేత్త సీతారాం ఏచూరిని కోల్పోవడం భారత రాజకీయాలకు తీరని నష్టం అని అన్నారు. గత 12 సంవత్సరాలుగా దేశాన్ని,దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మతోన్మాద ఎజెండాకు ఎదురు నిలిచి పోరాడుతూనే దేశంలో కమ్యూనిస్టు పార్టీలను ఐక్యం చేసే కృషిచేసిన కమ్యూనిస్టు మేధావి సీతారాం ఏచూరి.అని అన్నారు.1970 దశకంలో విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించి. క్రమక్రమంగా విద్యార్థి యువజన సంఘాలకు జాతీయస్థాయిలో నాయకత్వం వహించి నాటి భారత ప్రధాని ఇందిరాగాంధీని అతి చిన్న వయస్సులో 1983లో ఎదురెల్లి వారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన దిశాలి. సిపిఎం కేంద్ర కమిటీ లోకి చిన్న వయస్సులో ఎదిగిన వారి పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తి.అని అన్నారు.సనాతన ధర్మాన్ని ఆచార సాంప్రదాయాలను పాటించే నేపథ్యం గల బ్రాహ్మణీయ కుటుంబం నుండి వచ్చిన వాటిని పటాపంచలు చేసి పేదలు వ్యవసాయ కార్మికులు కష్టజీవులు కార్మికుల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసి 50 ఏళ్ల పాటు వెనుదిరగకుండా దేశ రాజకీయాల్లో కీలక నేతగా ఎదిగిన వారి జీవితం నేటి యువతకు ఒక గొప్ప ఆదర్శం. నీ కచ్చిగా మాట్లాడడం, వెన్ను చూపని ధీరత్వం ఆయనను దేశ రాజకీయాల్లో ఒక శక్తిగా నిలబెట్టింది.అని కొనియాడారు.తెలుగు,ఇంగ్లీషు, మలయాళం,బెంగాలీ లాంటి ఉర్దూ భాషల్లో తనకున్న ప్రావీణ్యం వారిని ప్రపంచ రాజకీయాల్లో కీలక నేతగా మార్చింది. నేపాల్ మావోయిస్టు పార్టీ ఆయుధాలను వదిలి పార్లమెంటరీ రాజకీయాల్లో ప్రవేశించే విషయంలో వారి సలహాలు సూచనలు తీసుకొని ముందుకు సాగిందనేది ప్రపంచానికి తెలిసిన ఒక బహిరంగ వాస్తవం.అని అన్నారు భారత పార్లమెంట్లో రాజ్యసభకు రెండు పర్యాయాలు ఎన్నికైన వారు పోషించిన పాత్ర వారికి గొప్ప పార్లమెంటరీ నాయకుడిగా అవార్డులు ఇచ్చిన సందర్భంలో విపక్ష పార్టీల నేతలు వారి కోసం మాట్లాడిన మాటలు వారి దార్శనికతను పోరాటపటిమను గుర్తు చేస్తున్నాయి. భారత రాజ్యాంగ రక్షణకై సామాజిక సమస్యలపై దేశంలో పెట్రేగిపోతున్న మతోన్మాదంపై దళితులు,గిరిజనులు, ఆదివాసీలు, మైనార్టీ,క్రిస్టియన్ల,సిక్కులు, జైనులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు వారి హక్కుల ఉల్లంఘన పై పార్లమెంట్ లో వారు పోరాడిన తీరు వారి పదవి విరమణ సందర్భంగా ఇతర రాజకీయ నేతలను కన్నీరు పెట్టించింది. ఉత్తమ పార్లమెంటేరియన్ గా,రాజకీయవేత్తగానే కాకుండా పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను ఎండగడుతూ అనేక పుస్తకాలను రచించిన ఒక గొప్ప రచయితగా ఆయన గుర్తింపును పొందాడు.కమ్యూనిస్టు ఉద్యమ వ్యతిరేకులు సైతం ఆయనతో సైతాంతికంగా లేదా ఆర్థిక అంశాలపై సవాల్ చేసే సాహసం చేసే వారు కాదన్నది జగమెరిగిన సత్యం.సిపిఎం నిర్మాణంలో ఎలాంటి సమస్యలు రాకుండా అందర్నీ కలుపుకో పోవాలని ఐక్యంగా పార్టీ నిర్మాణాన్ని రూపొందించాలని వారి అంకితభావం సిపిఎంకు ప్రతిష్టను తెచ్చిపెట్టాయి.అని అన్నారు.దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా జరిగే ప్రతి ఆందోళనకు మద్దతు ఇవ్వడమో కాకుండా ప్రత్యక్ష పరోక్ష సహకారాన్ని అందించే విజయవంతం చేయడంలో కేంద్ర ప్రభుత్వం మెడలు వంచడంలో కీలక భూమిక వారు పోషించారు. 2006 యూపీఏ వన్ ప్రభుత్వ ఏర్పాటు నిర్మాణంలో కీలకంగా వ్యవహరించి ఉపాధి హామీ చట్టం అటవీ హక్కుల చట్టం సమాచార చట్టం విద్యాహక్కు చట్టం లాంటి చట్టాలను సాధించడంలో వారిని ఎనలేని కృషి. దేశం ప్రమాదపుటంచుల్లో ఉన్న ఈ సమయంలో వారు లేకపోవడం దేశ రాజకీయాల్లో వారి ప్రాతినిధ్యం లేకుండా పోవడం సిపిఎం పార్టీకే కాకుండా భారత కమ్యూనిస్టు ఉద్యమాలకు ఎవరు తీర్చలేని నష్టం.వారి ఆశయాలను, ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లే తరాలను తయారు చేయడమే వారికిచ్చే ఘన నివాళులు..అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం గంజి మురళీధర్ పుచ్చకాయల నర్సిరెడ్డి, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, మండల కార్యదర్శి నలపరాజు సైదులు,పట్టణ ,మండల కమిటీ తుమ్మల పద్మ, అవుట రవీందర్ పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి దండెంపల్లి సరోజ అద్దంకి నరసింహ బొల్లు రవీందర్, కొండ వెంకన్న సలివోజు సైదాచారి కొత్త అంజయ్య పుప్పాల మట్టయ్య పుష్పలత గంజి రాజేష్ శ్రీ వాణి సుష్మ రజిని,మారయ్య తదితరులు పాల్గొన్నారు

## హరీష్ రావు, కేటీఆర్ 22ఎ పేరుతో 420 డ్రామాలు ఆడుతున్నారు

### అర్థం లేని స్క్రిప్టులతో బిఆర్ఎస్ నాయకులు వ్యర్థ ప్రసంగాలు చేస్తున్నారు

### బిఆర్ఎస్ పార్టీ.. కాంగ్రెస్ ప్రభుత్వం పై బట్ట కాల్చి మీద వేసే ప్రయత్నం చేస్తుంది

### రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 (లోకల్ గైడ్ ) :** హైదరాబాద్ అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా పాయింట్ వద్ద 22ఏ పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అద్దంకి దయాకర్ గార్లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ హరీష్ రావు, కేటీఆర్ తెలంగాణ భవన్‌లో 22ఏ పేరుతో 420 డ్రామాలు ఆడుతున్నారని అక్కసు, అసూయ, ద్వేషంతో కేటీఆర్ రగిలిపోతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్థాన విధ్వంసులు రాసి ఇచ్చిన స్క్రిప్టుతో పిచ్చి, వ్యర్థ ప్రసంగాలు చేస్తున్నారని 22ఏపై అసెంబ్లీలో సమగ్ర చర్చ చేస్తామని ప్రభుత్వం మాట ఇచ్చి సభలో ఈ అంశంపై చర్చ జరుగుతుందని అన్నారు. 22ఎ పై అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వం సమాధానం ఇస్తుందని 22ఏ నిషేధిత భూముల జాబితాపై సాంకేతిక కారణాల వల్ల సమస్య తలెత్తి దానిపై మా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనేకసార్లు స్పష్టత ఇచ్చారని తెలిపారు.అసెంబ్లీలో కూడా మంత్రి పొంగులేటి వివరణ ఇస్తున్నారని ఇది తెలిసి తెలంగాణ భవన్లో కేటీఆర్, హరీష్ రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ పేరుతో డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. దశాబ్దాల తరబడి నిషేధిత జాబితాలో భూములు ఉన్న వాళ్లను తీసుకువచ్చి ప్రభుత్వాన్ని, గౌరవ సీఎం రేవంత్ రెడ్డిని తిట్టించారని నిషేధిత జాబితాలో పొరపాటున పడ్డా కూడా భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు ఆగడం లేదని వివరించారు. ఇప్పటికే 90 శాతం సమస్య పరిష్కారం అయిందని 2025 హైకోర్టు ఆదేశాల మేరకే ఆ ఏడాది డిసెంబర్‌లో నిషేధిత భూముల జాబితాను అప్‌లోడ్ చేశారని తెలిపారు.కొన్ని సర్వే నంబర్లు పూర్తిగా నిషేధిత జాబితాలోకి వెళ్లడంతో కొన్ని చోట్ల సమస్యలు వచ్చాయని మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం కూడా ఈ జాబితాలోకి వెళ్ళిందని వేరే ఉద్దేశం ఉంటే ఎవరైనా తమ సొంత ఇంటిని నిషేధిత జాబితాలోకి ఎక్కించుకుంటారా అని ప్రశ్నించారు. ఈ మాత్రం అవగాహన కూడా లేకుండా హరీష్ రావు, కేటీఆర్ నోటికొచ్చినట్లు మాట్లాడుతూ కోటి ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టారని పిచ్చి పిచ్చిగా వాగుతున్నారని విమర్శించారు.ప్రస్తుతం నిషేధిత జాబితాలో ఉన్న ప్రైవేట్ భూమి 3.60 లక్షల ఎకరాలు మాత్రమే అని కోర్టు కేసులు, ఇతర అంశాల వల్ల ఇవి నిషేధిత జాబితాలోకి వెళ్ళాయని కేంద్ర ప్రభుత్వ భూములు, దేవాలయ భూములు, అటవీ భూములు, అసైన్డ్ ల్యాండ్స్, భూదాన్ భూములు, వక్ఫ్ భూములు, సీలింగ్ భూములు ఇలాంటివి నిషేధిత జాబితాలో ఉంటాయని స్పష్టం చేశారు. ఎ ప్రభుత్వ హయాంలో నైనా ఇవే నిషేధిత జాబితాలోనే ఉంటాయని దాదాపు ఇవి కోటి ఎకరాలకు పైన ఉన్నాయని ఈ విషయం తెలిసి కూడా కుట్రపూరితంగా కోటి ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టారని కేటీఆర్, హరీష్ రావు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఆయన సోదరులపై పడి ఏడవడమే వీళ్ల పనిగా పెట్టుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై బట్టకాల్చి మీదేసి రాక్షస ఆనందం పొందడమే హరీష్ రావు, కేటీఆర్ పనిగా పెట్టుకున్నారని అన్నారు. హరీష్ రావు భూముల వ్యవహారం త్వరలో బయట పెడతామని అలాగే పదేళ్లలో బీఆర్ఎస్ నాయకుల భూ దందాలు బయటకు రాబోతున్నాయని తెలిపారు. కేటిఆర్ , హరీష్ రావు గార్లు వాటికి సమాధానం చెప్పాలి డిమాండ్ చేశారు. మీరెన్ని తప్పుడు ప్రచారాలు చేసినా తెలంగాణ ప్రజలు మిమ్మల్ని నమ్మరు అలాగే దళిత వ్యతిరేక బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో నూకలు చెల్లాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కోసం అలోచించే వ్యక్తి అని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తుందని తెలిపారు. అసెంబ్లీలో జనగణ జరిగే సమయంలో కులగణన జరగాలని ఆనాడు 2022 సంవత్సరంలో రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రంలో భారత్ జోడో యాత్ర అనే నినాదంతో పాదయాత్ర చేసినప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత కులగణన చేస్తామని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కులగణన చేస్తామని చెప్పడం జరిగింది. దానికి అనుగుణంగా ఇచ్చిన మాట మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో బీసీ లు,ఎస్సిలు, మైనారిటీ వర్గలు ఎంతమంది ఉన్నారో నిష్పత్తి ప్రకారం బీసీలకు న్యాయం జరగాలని ఆనాడు కులగణన చేసి కేంద్ర ప్రభుత్వనికి నివేదిక పంపించడం జరిగిందని అలాగే రాష్ట్రపతి గెజిట్ కీ పంపిస్తే రాజకీయ అక్కసుతో దానిని నిలిపి వేశారని కేంద్ర ప్రభుత్వం కూడా కులగణన చేస్తుందని నరేంద్ర మోది గారు చెప్పడం జరిగింది. అలాగే ఈరోజు జనగణనతో పాటు కులగణన చేస్తామని చెప్పి అది చెయ్యకుండా దేశ బీసీ జనాభాను కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తుందని అసెంబ్లీలో చర్చ జరిపితే ఈ రాష్ట్రంలో బీజేపీ 8 మంది ఎంపీ లు, ఎమ్మెల్యేలు ఉంటే వాళ్ళు మళ్ళీ గ్రామాలల్లో తిరిగి బీసీల ఓట్లు ఎలా అడుగుతారో సమాధానం చెప్పాలని బీజేపీ పార్టీని డిమాండ్ చేసారు. నిన్న అసెంబ్లీలో జనగణనతో పాటు కులగణన పై తీర్మానం పెడితే బీజేపీ ఎమ్మెల్యే లు పారిపోవడం జరిగిందని తెలిపారు. బీజేపీ పార్టీ బీసీ వ్యతిరేక పార్టీ అని దేశంలో 12 సంవత్సరాల నుండి ప్రధాన మంత్రిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన నరేంద్ర మోది ఉన్నారని 29 రాష్ట్రాల్లో ఉన్న బీసీలకు ఏం న్యాయం చేశారని డిమాండ్ చేశారు.బీసీ ప్రధానమంత్రి ఉన్నప్పుడు బీసీ కులగణన జరగకపోతే ఇంకా ఎప్పుడు జరుగుతోందని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన వెంటనే మా నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కులగణన చేస్తామని తెలిపారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: అలకమల్ల రాంరెడ్డి



# సుల్తానాబాద్ లో ప్రత్యేక వైద్య శిబిరం



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 (లోకల్ గైడ్) :** సుల్తానాబాద్ మున్సిపల్ 12వ వార్డులో శనివారం రోజున ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి పలువురు నుంచి రక్త నమూనాలు సేకరించారు. అనారోగ్యంతో ఉన్నవారిని పరీక్షించి ఉచిత మందులు పంపిణీ చేశారు. డాక్టర్ షహీభాజ్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో మ్మెలప్ఫా దివ్య డెంగ్యూ మరియు మలేరియా వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దోమల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ప్రజలు తమ పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమల వృద్ధిని అరికట్టేందుకు అవసరమైన పారిశుద్ధ్య చర్యలు పాటించాలని వైద్య సిబ్బంది వార్డు ప్రజలకు సూచించారు. జ్వరం, తీవ్రమైన తలనొప్పి, శరీర నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అమిరిశెట్టి శ్రావణి రాకేష్ , ఎస్. వార్డు మెంబర్ శ్రీ అమిరిశెట్టి తిరుపతి, ఏ న్ ఎం లు శ్రీమతి రమాదేవి,శ్రీమతి వినోద ఆశావర్కర్లు శ్రీమతి సుజాత, శ్రీమతి, స్వరూప కోమల శ్రీమతి సుగుణ అంగన్ వాడి టీచర్ శ్రీమతి అమిరిశెట్టి మేఘమాల, ఎండీ నయీమ్, దొడ్ల సందీప్ తో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కొనసాగిన లయన్స్ క్లబ్ 'అన్న దానం'



**నారాయణపేట సెప్టెంబర్ 12:** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణపే ట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా శనివారం 73వ రోజు క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వ ర్యంలో కొనసాగింది. లయన్ కిరణ్ బందిగి తన కూతురు జన్మదినం సందర్భంగా అన్నదానాన్ని స్పాన్సర్ చేశారు.సత్యనారాయణ స్వామి కమాన్ వద్ద బాటసారులకు అన్నదాన కార్య క్రమం నిర్వ హించారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవి కుమార్ గౌడ్ మాట్లాడు తూ సమాజంలో అవసర మైన వారికి అండగా నిలగ్ వడం, సామాజిక బాధ్యత గా భావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఫోటోరైటప్: 1.అన్నదానం చేస్తున్న లైన్స్ క్లబ్ సభ్యులు

# కేదారీషుని దర్శించిన నామాజీ



**నారాయణపేట సెప్టెంబర్ 12:** బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగూ రావు నామాజీ శనివారం ఉత్తరప్రదేశ్ లోని కేదా రీషుడిని దర్శించుకు న్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వ హించారు.దేశం మరింత పురోగతి సాధించాలని ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.

ఫోటో రైట్ అప్:2.కేదారీషుడికి పూజలు నిర్వహించిన నామాజీ

# ఆపంపల్లి అమరులకు నివాళి అర్పించిన ఎంపి అరుణ

విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్



**నారాయణపేట సెప్టెంబర్ 12:** తెలంగాణ విమోచన కోసం పోరాడి అమరులైన పాలమూరు జిల్లా కొశుంట్ల మండలం అప్పంపల్లి గ్రామంలో అమరవీరుల స్థూపం వద్ద పాలమూరు ఎంపీ డి కె అరుణ శనివా రం నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతుమహబూబ్ నగర్ జిల్లా అప్పంపల్లి గ్రామంలో 1947 అక్టోబర్ 7వ తేదీన బెల్లం నాగన్న నాయకత్వంలో రజాకార్ల అరాచకాలను ఎదురు తిరిగి పోరాటం చేసి 11 మంది అమరులైనా రను.అనేక మంది గాయపడ్డారను ఆవేదన వ్యక్తంచేశారు.ఇదినిజాం రజాకార్ల నిరంకుశత్వానికి ఈ రావి చెట్టు సజీవ సాక్ష్యం అని అన్నారు. దేశమంతా 1947 ఆగస్టు 15వ స్వేచ్ఛ స్వతంత్ర్యం వస్తే తెలంగాణ కు మాత్రం స్వతంత్ర్యం రాలేదన్నారు. తెలంగాణ ప్రాంతంలో రజా కార్ల అరాచకాలను కేంద్ర హోం మంత్రి సర్దార్ పటేల్ తెలుసుకొని హైదరాబాద్ ను, భారత యూనియన్ లో విలీనం చేసేందుకు పోలీసు చర్య నిర్వహించా రన్నారు.దాంతోసెప్టెంబర్17వ తేదీన జరిగే విమోచన లభించిందన్నారు.ఈ సందర్భంగా సమరయోధు లను స్మరించుకోవాల్సిన బాధ్యత మన అందరి పై ఉందన్నారు.ఉద్యమ సమయంలో బి ఆర్ ఎస్ అనేక మాటలు చెప్పి డి,కానీ విమోచన దినోత్స వం అధికారికంగా జరప లేదన్నారు. అదే బాటలో కాంగ్రెస్ కూడా ఒక వర్గం మెప్పు కోసం విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించడం లేదని విమర్శించారు. ప్రతి సంవత్సరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో విమోచన దినోత్సవం కేంద్ర ప్రభుత్వంఅధికారికంగా నిర్వహిస్తున్నదన్నారు. ఈ సంవత్సరం రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పాల్గొనబోతున్నారని తెలిపారు.అమరుల రక్తం తో తడిసిన ఈ అప్పంపల్లి నేలపవిత్రమైనదన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే అధికారికంగా. నిర్వ హించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు రతంగ్ పాండు రెడ్డి , పగుడాకుల శ్రీనివా సులు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి , పవన్ కుమార్ రెడ్డి ,ప్రశాంత్ రెడ్డి , బలరాం రెడ్డి ,విష్ణువర్ధన్ రెడ్డి,జనార్దన్ రెడ్డి ,కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి , రాజశేఖర్ రెడ్డి ,యజ్ఞ భూపాల్ , రఘురామయ్య గౌడ్,తిరుపతి రెడ్డి, నారాయణపేట జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యామ్ సుందర్,రమేష్,శేశవ రెడ్డి , నర్సింద్ మనోహర్ రెడ్డి. కృష్ణవర్ధన్ రెడ్డి, వీరబ్ర హ్మాచారి,చెన్నారెడ్డి, రాజు, కర్నె స్వామి,బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:3.అపంపల్లి అమరులకు నివాళి అర్పించిన ఎంపి అరుణ

# దేవునిపల్లి యాదవ సోదరులకు నమస్కారం





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 లోకల్ గైడ్ :** అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ అట్ల కుమారస్వామి ఆధ్వర్యంలో కమిటీ వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఖిల భారత యాదవ్ మహా సభ ఉప అధ్యక్షులు చిట్టవేని సత్యన్న సుల్తానాబాద్ మండల్ అధ్యక్షులు ఫకీర్ యాదవ్ ఉప అధ్యక్షులు అట్ల శ్రీనివాస్. అఖిల భారత యాదవ మహాసభ దేవునిపల్లి అధ్యక్షులు గా పోలవేణి గంగన్న ఉప అధ్యక్షులు అట్ల రాయమల్లు ఉప అధ్యక్షులు పోలవేణి రామస్వామి జనరల్ సెక్రెటరీ పోలవేణి అంజన్న జనరల్ సెక్రెటరీ అట్ల రాజేశం సెక్రెట్ పోలవేణి కామకయ్య సెక్రెటరీ కొమ్ము హరీష్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పోలవేణి సతీష్ ఆఫీసు కార్యదర్శి పోలవేణి శ్రీనివాస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పోలవేణి కామకరాజు పోలవేణి సతీష్ పోలవేణి రాజయ్య అట్ల రాజయ్య పోలవేణి మాలేషం అట్ల మారి పరమేష్ అట్ల రాజయ్య అట్ల సది తదితరులు పాల్గొన్నారు.

# యువత పోటీ పరీక్షల్లో రాణించి ఉన్నత ఉద్యోగాలు సాధించాలి

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నేవూరి ధర్మేందర్ రెడ్డి

మోత్కూరులో ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** యువత అన్ని రంగాల్లో ముందుంటూ, పోటీ పరీక్షలకు పట్టుదలతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని తెలంగాణ ఉద్యమనేత, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా॥నేవూరి ధర్మేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో తెలంగాణ మాదిగ ప్రైవేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సహకారంతో, ఎస్ ఎన్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా॥నేవూరి ధర్మేందర్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులను ఉన్నత స్థాయిలో ఉంచాలనే మంచి సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు.ముఖ్యంగా కానిస్టేబుల్, సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఈ పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.విద్యార్థులు, యువత సమయాన్ని వృథా చేయకుండా అన్ని రకాల పోటీ పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా చదువుకొని ఉద్యోగాలు సాధించాలని.లక్ష్య సాధన కోసం కృషి చేస్తే విజయం తప్పక లభిస్తుందని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. సామాజిక బాధ్యతతో విద్యార్థులకు చేయూతనందిస్తున్న ఎస్ ఎన్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులను, అసోసియేషన్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీను, నరేష్, రాంబాబులతో పాటు తెలంగాణ మాదిగ ప్రైవేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు, మోత్కూరు/అడ్డగూడూరు మండల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు కొండ సోమల్లు,గజ్జి మల్లేష్, బి.ఆర్.ఎస్.వి .మండల అధ్యక్షులు పబ్బు ప్రవీణ్, పోన్నె బోయిన మచ్చ గిరి కొంపెల్లి మల్లేష్ బోడిగే మల్లేష్ పబ్బు హనుమయ్య ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం కుసుమ్--4 (2ఐ2)మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ గ్రిడ్‌కు అనుసంధానం



**ఖమ్మం: లోకల్ గైడ్:** పీఎం కుసుమ్ పథకం కింద ఏర్పాటు చేసిన 2 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్‌ను 33/11 కేవీ మిట్టపల్లి సబ్‌స్టేషన్, కల్లూరు మండలంలో మరియు వైరా మండలం జానకిపురం సబ్‌స్టేషన్ పరిధిలో మరొక రెండు మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ (మొత్తం ఫోర్ మెగావాట్) ఈరోజు గ్రిడ్‌కు విజయవంతంగా అనుసంధానం (సింక్రనైజేషన్) చేశామని సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసా చారి తెలిపారు . ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ సౌర విద్యుత్ వ్యవస్థ ద్వారా సౌరశక్తిని వినియోగించుకోవడంతో పాటు పర్యావరణహిత విద్యుత్ ఉత్పత్తికి ప్రోత్సాహం లభించనుంది. సౌర విద్యుత్ ఉత్పత్తి ద్వారా సంస్థకు అదనపు విద్యుత్ లభ్యత పెరిగి, స్థానికంగా విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. రైతులకు 25 సంవత్సరాల పాటు స్థిరమైన ఆదాయం లభించనున్నది . ఇప్పటి వరకు పి ఎం కుసుం పథకం కింద ఐదు ప్లాంట్ల ద్వారా 9 మెగా వాట్స్ సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను గ్రిడ్ కు అనుసంధానం చేయడం జరిగింది.. జిల్లా వ్యాప్తంగా 55 సౌర విద్యుత్తు ప్లాంట్లకు 93.5 మెగావాట్స్ విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళిక చేయగా, మిగతా ప్లాంట్స్ పనులు పురోగతిలో ఉన్నవి. ఇవి రెండు లేదా మూడు నెలల్లో అందుబాటులోకి రానున్నాయి. ఇవే కాకుండా జిల్లా వ్యాప్తంగా విద్యుత్ సబ్‌స్టేషన్ల దగ్గర్లో ఉన్న ప్రభుత్వ భూములు సేకరించి సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటుకు జిల్లా విద్యుత్ శాఖ సన్నాహాలు చేస్తుంది. ఇప్పటికే తిరుమలాయపాలెం, పెద్దగోపతి ,తల్లాడ సబ్ స్టేషన్ లో సంస్థ స్వయంగా ఒక్కో మెగావాట్ విద్యుత్ ప్లాంట్ల పనులు చేపట్టినది పీఎం కుసుమ్ పథకం ద్వారా పునరుత్పాదక ఇంధనాన్ని ప్రోత్సహిస్తూ, సుస్థిర విద్యుత్ ఉత్పత్తి దిశగా టీజీఎన్‌పీడీసీఎల్ వేగంగా అడుగులు వేస్తుందనీ పేర్కొన్నారు.

# భక్తి శ్రద్దలతో వినాయక చవితి పండుగను జరుపుకోవాలి

నెక్నాంపూర్ డివిజన్ ప్రెసిడెంట్ జితేందర్ మెరుగు



**గండిపేట, సెప్టెంబర్ 12 లోకల్ గైడ్:** వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని నెక్నాంపూర్ డివిజన్ ప్రెసిడెంట్ జితేందర్ మెరుగు ఆకాంక్షించారు. శనివారం నార్సింగి సర్కిల్ నెక్నాంపూర్ డివిజన్ ఎంజీ పార్క్‌లో పర్యావరణహిత వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....పర్యావరణహిత వినాయక చవితికి శ్రీకారం ఎంజీ పార్క్‌లో 800 విగ్రహాల పంపిణీ చేశారు, వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ముఖ్యంగా మన చెరువులు, నీటి వనరులు, మట్టి పరిసరాలను కాలుష్యం నుంచి కాపాడేందుకు ప్రతి ఒక్కరూ పర్యావరణహిత వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్,మాజీ కౌన్సిలర్లు కిరణ్, పురుషోత్తం, ముత్యాలు, యాలాల నరేష్, మహిళా ప్రెసిడెంట్ సావిత్రి, కస్తూరి సతీష్ కాలనీల ట్రెజరర్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# దక్షిణ తెలంగాణను అవమానిస్తే సహించం

ఫ్యూచర్ సిటీపై కేటీఆర్ వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అవ్వారి శివలింగం

ఆమనగల్లు లో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం.. కాంగ్రెస్ నాయకుల నిరసన



**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 12 :** ఫ్యూచర్ సిటీపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అవ్వారి శివలింగం అన్నారు. శనివారం ఆమనగల్లు పట్టణంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులతో కలిసి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అవ్వారి శివలింగం మాట్లాడుతూ.. ఫ్యూచర్ సిటీలో భవిష్యత్తు లేదంటూ కేటీఆర్, హరీశ్‌రావు వ్యాఖ్యానించడం దక్షిణ తెలంగాణ ప్రజలను అవమానించడమేనని మండిపడ్డారు. దక్షిణ తెలంగాణకు చెందిన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఫ్యూచర్ సిటీతో పాటు ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. గత పాలకుల హయాంలో పాలమూరు జిల్లా వలసల జిల్లాగా మారిందని, ఉపాధి అవకాశాలు లేక ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని విమర్శించారు. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో గత ప్రభుత్వం ఏం చేసిందో భారత రాష్ట్ర సమితి నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిని కించపరిచేలా, దక్షిణ తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. దక్షిణ తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాదర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దావ ధనంజయ, కాలే మల్లయ్య, జిల్లా కార్మిక విభాగం అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, గాజుల సురేష్, అబ్దుల్ అలీమ్, వగ్గు మహేష్, కండె సాయి, అండేకర్ రాజు, శ్రీపాల్, హరిలాల్, కొండల్‌రెడ్డి, సురేష్ నాయక్, దేవరశెట్టి మహేష్, నాజర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, విద్యార్థి కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ ఫరీద్, దుడ్డు కృష్ణయాదవ్, పూసల వెంకటేష్, శ్రీనునాయక్, అంజాత్, ఫిరోజ్, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లు రజక సంఘానికి కొత్త సారథి

రజక సంఘం అధ్యక్షుడిగా నాగిళ్ల లింగం (చంటి) ఏకగ్రీవ ఎన్నిక

నూతన కార్యవర్గం ఏర్పాటు.. రజకుల సంక్షేమానికి సమష్టి కృషి





**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 12:రంగారెడ్డి జిల్లా :** ఆమనగల్లు మున్సిపాలిటీ రజక సంఘానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా నాగిళ్ల లింగం (చంటి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సభ్యులందరి ఏకాభిప్రాయంతో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. రజకుల ఐక్యత, సంక్షేమం, హక్కుల పరిరక్షణతో పాటు స్థానికంగా ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సంఘం తరపున సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన నూతన నాయకత్వానికి సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు. నూతన కార్యవర్గం ఉపాధ్యక్షులు: మద్దూరి అయోధ్య, మద్దూరి రమేష్ ప్రధాన కార్యదర్శి: నాగిళ్ల తిరుపతయ్య సలహాదారు: నాగిళ్ల అంజయ్య గౌరవ అధ్యక్షులు: నాగిళ్ల బుచ్చయ్య, నాగిళ్ల యాదయ్య, పాత కోట నరసింహకార్యదర్శులు: సోమరాజు యాదగిరి, పాతకోట నరసింహ, మద్దూరి ఆనంద్, మద్దూరి తిరుపతి కోశాధికారి: శ్రీశైలం పాతకోట ప్రచార కార్యదర్శులు: నాగిళ్ల బాలయ్య, నాగిళ్ల యాదయ్య కార్యవర్గ సభ్యులు: నాగిళ్ల శేఖర్, నాగిళ్ల జగన్, పాతకోట శివ, పాతకోట శివ (టిల్లు), సోమడి రాజు న్యాయ సలహాదారులు: పాతకోట శీను, నాగిళ్ల లక్ష్మణ్, నాగిళ్ల నిరంజన్. రజక సంఘాన్ని మరింత బలోపేతం చేసి, సభ్యుల సంక్షేమం కోసం నూతన కార్యవర్గం చిత్తశు ద్ధితో పనిచేయాలని సభ్యులు ఆకాంక్షించారు.

# శ్రీ ఇందు కళాశాలలో ఘనంగా ముగిసిన 30 గంటల హ్యాకథాన్





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 12( లోకల్ గైడ్ ) :** శేరిగూడలోని శ్రీ ఇందు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో నిర్వహించిన 30 గంటల హ్యాకథాన్--2026 ఘనంగా ముగిసింది. సెప్టెంబర్ 11, 12 తేదీల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముందు నాలుగు రోజుల పాటు విద్యార్థులకు ప్రత్యేక బూట్‌క్యాంప్ నిర్వహించి ఆధునిక సాంకేతిక అంశాలపై శిక్షణ అందించారు. కళాశాల చైర్మన్ ఆర్. వెంకట్రావు , కార్యదర్శి ఆర్. అనుప్ చక్రవర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ హ్యాకథాన్‌లో సుమారు 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు 92 ప్రాజెక్టులను రూపొందించారు. ఐడెంటిటీ ఏఐ , డాటా సైన్స్ , ఏజెంటిక్ ఏ ఐ,వంటి సాంకేతిక అంశాలతో పాటు ప్రభుత్వ ప్రాజెక్టులు, మహిళల భద్రత, మహిళలకు సంబంధించిన విధానాలు, సామాజిక సమస్యలకు సాంకేతిక పరిష్కారాలపై ప్రాజెక్టులను అభివృద్ధి చేశారు.30 గంటల పాటు విద్యార్థులు బృందాలుగా పనిచేసి తమ ఆలోచనలను ప్రాజెక్టుల రూపంలో అభివృద్ధి చేశారు. విద్యార్థులు తమ సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మక ఆలోచనలు, బృందపని, సమస్య పరిష్కార నైపుణ్యాలను ప్రదర్శించారు.టి సి ఎస్ , టెక్ మహేంద్ర, ఇన్ఫోసిస్, మైక్రోసాఫ్ట్, క్యాప్ జెమినీ,తదితర ప్రముఖ సంస్థల నుంచి వచ్చిన మేనేజర్లు, టెక్నికల్ నిపుణులు ప్రాజెక్టులను పరిశీలించి, వాటి నాణ్యత, సాంకేతికత, ఆవిష్కరణ, సమస్య పరిష్కార సామర్థ్యం, సామాజిక ప్రయోజనం వంటి అంశాల ఆధారంగా మొదటి, రెండో, మూడో బహుమతులకు అర్హమైన ప్రాజెక్టులను ఎంపిక చేశారు. విజేతలకు ప్రైజ్ మనీ అందజేశారు.విద్యార్థులు రూపొందించిన ఉత్తమ ప్రాజెక్టులను భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసి వాస్తవ జీవితంలో అమలు చేసేందుకు ఆయా సంస్థల ప్రతినిధులు సాంకేతిక సహకారం, మార్గదర్శకత్వం అందించేందుకు ముందుకు వచ్చారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడంతో పాటు సమాజానికి ఉపయోగపడే వినూత్న సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.

# ఎమ్మెల్యే శంకరన్న అసెంబ్లీలో సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ప్రస్తావన అభినందనీయం..

పచ్చని పంట పొలాల మధ్య నుంచి డంపింగ్ యార్డు పూర్తి రద్దు కూడాను ఆయన బాధ్యతనే ..

దొడ్డి శ్రీనివాస్ బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు.



**లోకల్ గైడ్ న్యూస్ 12 కొందుర్గ్:** సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్న పోరాటాన్ని బీఎస్పీ పార్టీ స్వాగ తిస్తుందని బహుజన సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, సిద్ధాపూర్ డంపింగ్ వ్యతిరేక పోరాట జె ఏ సి వర్కింగ్ చైర్మన్ దొడ్డి శ్రీనివాస్ ఒక ప్రకటనలు తెలిపారు,సిద్ధాపూర్ గ్రామంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డు ఏర్పాటును వ్యతిరేకిస్తూ షాద్‌నగర్ ఎమ్మెల్యే శ్రీ వీర్లపల్లి శంకర్ , తెలంగాణ శాసనసభలో ప్రస్తావిస్తూ సిద్ధాపూర్, పరిసర గ్రామాల ప్రజలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, యువత తో పాటుగా అన్ని రాజకీయ పార్టీలు గత కొంతకాలంగా డంపింగ్ యార్డు ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఈ డంపింగ్ యార్డు వల్ల పర్యావరణ కాలుష్యం,భూగర్భ జలాల కలుషితం, ప్రజారోగ్య సమస్యలు, వ్యవసాయానికి నష్టం ప్రముఖ పుణ్య స్థలం ఐనా జే పి దర్గా ను కాపాడాలని ప్రజా ఆరోగ్యానికి తీవ్రమైన పరిణామాలు సంభవించే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అని గ్రహించి అసెంబ్లీలో సమస్యను లేవనెత్తిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్న కు బీఎస్ పీ బి అభినందనలు తెలుపుతూ పచ్చని పంటపొల్లలా మధ్యన విషం విరజిమ్మే డంపింగ్ యార్డు ను పూర్తిగా రద్దు చేసే బాధ్యత కూడాను ఎమ్మెల్యేదేనని ఆయన ఒక ప్రకటనలో మీడియాకు తెలిపారు..

# పండుగల నేపథ్యంలో పోలీసులకు లాఠీ డ్రిల్ రిహార్సల్స్



నారాయణపేట సెప్టెంబర్ 12:రానున్న గణేష్ ఉత్సవా లు, తాఖీ బాబా దర్గా జాత రను దృష్టిలో పెట్టుకొని నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ సిబ్బందికి లాఠీ డ్రిల్ రిహార్సల్స్ నిర్వహించారు. నారాయణపేట సీఐ శివ శంకర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందికి వివిధ పరిస్థితు ల్లో శాంతిభద్రతలను సమ ర్థవంతంగా పరిరక్షించే విధంగా డ్రిల్ నిర్వహించా రు.ఈ సందర్భంగా సీఐ శివశంకర్ మాట్లాడుతూ రానున్న పండుగల సంద ర్భంగా పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసు కున్నా వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితు లను అదుపులోకి తీసుకు రావాలని సూచించారు. ప్రజల రక్షణ, భద్రతే పోలీ సుల ప్రధాన కర్తవ్యమని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. గణేష్ ఉత్సవాలు, తాఖీ బాబా దర్గా జాతరలను ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో, పరస్పర సమన్వయంతో నిర్వహిం చుకోవాలని ఆయన కోరా రు.పండుగల సందర్భంగా పోలీస్ సిబ్బంది విధుల్లో క్రమశిక్షణ, అప్రమత్తత, సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు, ఆర్ఎస్ఐ శివశంకర్తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:6.రిహార్సల్ నిర్వహించిన పోలీసులు

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




# బీసీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

**– ఈ నెల 15లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి**

**– జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక**



**నారాయణపేట సెప్టెంబర్ 12 :** జిల్లాలోని బీసీ మహి ళల ఆర్థిక స్వావలంబనకు ప్రోత్సాహం అందించేందు కు ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్ల పంపిణీ పథ కం కింద ఉచిత కుట్టు మిష న్ల పంపిణీకి అర్హులైన మహి ళలు సెప్టెంబర్ 15లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకో వాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన మహిళలు http://tgobmms.cgg.gov.in పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు ఈ నెల 15 చివరి తేదీ అని తెలిపారు. దరఖాస్తుదారుల వయస్సు 18 నిండి 55 సంవత్సరాల లోపు ఉండాలని, నిరుద్యో గ మహిళలు, నిరుపేదలు, నిరాధారణకు గురైన వితం తు, ఒంటరి, వికలాంగులు, అనాధ మహిళలకు, టైల రింగ్ ట్రైనింగ్ సర్టిఫికెట్ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. నివాసం, కులం, ఆదాయం, ఆధార్, విద్యార్హత, టైల రింగ్ శిక్షణకు సంబంధిం చిన ధ్రువపత్రాలు, తెల్ల రేషన్ కార్డ్ లేదా ఆహార భద్రత కార్డు కలిగి ఉండా లని, కనీస అక్షరాస్యత తప్పనిసరి అని, ఎక్కువ దరఖాస్తులు వస్తే కనీస విద్యార్హత ఐదవ తరగతి పాసైన వారికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. కుటుంబంలో ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుందని, కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణులకు 1.50 లక్షలు, పట్టణ వాసులకు రెండు లక్షల లోపు ఉన్నవారు అర్హులని తెలిపారు. 2023-24 ఆర్థిక సంవ త్సరంలో బీసీ స్వయం ఉపాధి పథకం కింద ఆర్థిక లబ్ది పొందిన వారు అర్హులు కాదని స్పష్టం చేశారు. దర ఖాస్తుదారులు దరఖాస్తు లను సంబంధిత వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకుని కుల, ఆదాయ, నివాస, ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, విద్యార్హతలు, టైలరింగ్ శిక్షణ, అనుభవం తదితర ధ్రువీకరణ పత్రాలతో గ్రామీణులు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారికి, పట్టణ ప్రాంత వాసులు సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు ఈ నెల 15లోగా దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

ఫోటో రైట్ అప్:4.కలెక్టర్ ప్రియాంక

# పేట అగ్నిమాపక అధికారి రికార్డ్




**నారాయణపేట సెప్టెంబర్ 12 :** నారాయణపేట అగ్నిమాపక అధికారి జి వి ప్రసాద్17,965 అడుగుల ఎత్తులో 13 గంటల్లో 72 కి.మీ. ఖర్దుంగ్ లా ఛాలెంజ్ పూర్తి రికార్డ్ సృష్టించారు. నారాయణపేట జిల్లా అగ్ని మాపక కేంద్రంలో డి ఎఫ్ ఓ గా విధులు నిర్వర్తిస్తూ పరుగుల ప్రపంచంలో సరి కొత్త రికార్డులను సొంతం చేసుకుంటున్నారు. ప్రజల ప్రాణాలను రక్షించే బాధ్య తలో నిరంతరం అప్రమ త్తంగా ఉండే ఆయన తాజా గా లడాఖ్లో సముద్ర మట్టానికి 17,965 అడుగుల (5,476 మీటర్లు) ఎత్తులో ఉన్న ఖర్దుంగ్ లా పర్వత ప్రాంతంలో నిర్వ హించిన 72 కిలోమీటర్ల ఖర్దుంగ్ లా ఛాలెంజ్--2026ను 13 గంటల్లో విజయవంతంగా పూర్తి చేసి అరుదైన ఘనత సాధించారు.అత్యంత ఎత్తైన ప్రాంతాల్లో నిర్వ హించే కఠినమైన పరుగుల్లో ఖర్దుంగ్ లా ఛాలెంజ్ ఒకటి. తక్కువ ఆక్సిజన్, చలి వాతావరణం, కఠినమైన పర్వత మార్గాలు రన్నర్ల సామర్థ్యానికి పెద్ద సవాల్గా నిలుస్తాయి. అలాంటి పరి స్థితులను అధిగమిస్తూ ప్రసాద్ ఈ సవాల్ను పూర్తి చేశారు.లడాఖ్ మారథాన్లో అర్హత ఖర్దుంగ్ లా ఛాలెంజ్కు ముందు జీవీ ప్రసాద్ లడా ఖ్ మారథాన్ను విజయవం తంగా పూర్తి చేశారు. సము ద్ర మట్టానికి సుమారు 11,500 అడుగుల ఎత్తులో ఉన్న లడాఖ్లో 42.20 కిలోమీటర్ల దూరాన్ని పూర్తి చేయడం ద్వారా ఖర్దుంగ్ లా ఛాలెంజ్లో పాల్గొనే అర్హత సాధించారు. 'ప్రోకామ్ స్లామ్'లోనూ ఘనత 2024--25లో ప్రోకామ్ స్లామ్లో భాగంగా బెంగళూరులో 10 కి.మీ., ఢిల్లీలో 25 కి.మీ., కోల్కతాలో 25 కి.మీ., ముంబైలో 42.20 కి.మీ. రేసులను విజయవంతంగా పూర్తి చేశారు. వివిధ రేసుల్లో ఇప్పటివరకు 50 పతకాలు సాధించారు. డీజీ అభినందనలు ఈ అరుదైన విజయంపై తెలంగాణ అగ్నిమాపక సేవల డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్ అభినందనలు తెలిపారు.

ఫోటో రైట్ అప్:5.ఘనత సాధించిన డి ఎఫ్ ఓ జి.వి.ప్రసాద్

# ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

**డీఎస్పీ లింగయ్య**



**నారాయణపేట సెప్టెంబర్ 12 :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని భువమ్మగుట్ట తఖీ బాబా దర్గా జాతర, గణేష్ ఉత్సవాలు ఒకే సమయంలో జరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా రెండు వర్గా ల ప్రజలు పరస్పరం సహక రించుకుంటూ ఉత్సవాల ను భక్తి శ్రద్ధలతో ప్రశాంతం గా నిర్వహించుకోవాలని డీఎస్పీ నల్లపు లింగయ్య సూచించారు.తఖీ బాబా దర్గా జాతర సందర్భంగా డీఎస్పీ నల్లపు లింగయ్య, నారాయణపేట టౌన్ సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటే శ్వర్లు ముస్లిం మత పెద్దల తో కలిసి దర్గా పరిసర ప్రాంతాలతో పాటు బార్పే ట్, గుడ్లక్ కమాన్, జామా మసీదు తదితర ప్రాంతాల్లో పర్యటించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లా డుతూ సెప్టెంబర్ 24న గణేష్ నిమజ్జనం, తఖీ బాబా దర్గా జాతరలో కవ్వాలి, గ్యార్మీ, ప్రార్థనలు, గంధం తదితర కార్యక్ర మాలు ఒకే సమయంలో జరుగనున్నందున ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పోలీస్ శాఖ తరపున పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.గణేష్ ఉత్సవా లు, తఖీ బాబా దర్గా జాత రను ప్రతి ఒక్కరూ మత సామరస్యానికి ప్రతీకగా, ప్రశాంత వాతావరణంలో తమ పండగలు నిర్వహిం చుకోవాలని కోరారు. ప్రజ లు సంయమనం పాటిస్తూ ఎలాంటి వదంతులను నమ్మకుండా పోలీసులకు సహకరించాలని సూచిం చారు.ఎలాంటి అవాంఛనీ య ఘటనలు చోటుచేసు కోకుండా పోలీస్ అధికా రులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటారని, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఉపేక్షిం చబోమని డీఎస్పీ స్పష్టం చేశారు.అంతకుముందు నారాయణపేట టౌన్ పోలీస్ స్టేషన్లో సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటే శ్వర్లు ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలతో శాంతి సమా వేశం నిర్వహించారు. జాతరను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని, మత సామరస్యాన్ని కాపాడుతూ ఉత్సవాలను విజయ వంతం చేయాలని వారు కోరారు.

ఫోటో రైట్ అప్:7.సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించిన డీఎస్పీ

# మణికొండలో ఘనంగా మట్టి వినాయకుల ఉచిత పంపిణీ

**'మట్టి విగ్రహాలను పూజిద్దాం**

**-- పర్యావరణాన్ని కాపాడదాం" : వాసిరెడ్డి నరేష్**



**గండిపేట, సెప్టెంబర్ 12 లోకల్ గైడ్ :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మణికొండ డివిజన్లో మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శనివారం నార్సింగి సర్కిల్ మణికొండ డివిజన్ పరిధిలోని తానాషా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, భాగ్యలక్ష్మి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, ఎంప్లాయిస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, శివపురి కాలనీ అసోసియేషన్, మహాత్మా గాంధీ పార్క్--అల్కాపురి కాలనీలో కాంగ్రెస్ పార్టీ మీడియా, కమ్యూనికేషన్స్ రాష్ట్ర సమన్వయకర్త వాసిరెడ్డి నరేష్, ప్రజా సేవా సమితి, సీనియర్ జర్నలిస్ట్ తిప్పరాజు రమేష్ బాబు ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు, స్థానిక నివాసితుల సహకారంతో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి నరేష్ మాట్లాడుతూ, వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మట్టి వినాయక విగ్రహాలను పూజించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించి, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తానాషా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దామరాజు సీతారాం దాస్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు రామ్ మోహన్ రెడ్డి, మహమ్మద్ ఇక్బాల్, మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి పీ.ఎస్.ఎన్. మూర్తి, ఫెడరేషన్ ఆఫ్ ఆల్ కాలనీ అసోసియేషన్స్ ఉపాధ్యక్షుడు రాజశేఖర్, ప్రజా సేవా సమితి సభ్యులు రాజేష్ రెడ్డి, శివ శంకరరావు, సుభాష్, సీతారామరాజు, ఈశ్వర్, ఎం.ఆర్.పి.ఎస్. నాయకుడు కుమ్మరి సత్యనారాయణ, ఎంప్లాయిస్ కాలనీ అధ్యక్షుడు కుమ్మరి రమేష్, ప్రధాన కార్యదర్శి ఎం.ఎన్.ఎస్. ఆచార్యులు, సలహాదారుడు అజ్మతుల్లా, కోశాధికారి ప్రేమ్ కుమార్, వసంత, కొండూరి కిషోర్, జట్ల వంశీ, గుత్తా రోహన్, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రఘు సతీష్ కుమార్, గౌరవ అధ్యక్షుడు రామానుజం, బుజ్జయ్య, రమణయ్య, వెంకటేశ్వర్లు, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ నాయకుని అంత్యక్రియలకు హాజరైన ఎస్ ఆర్ రెడ్డి

**నారాయణపేట సెప్టెంబర్ 12 :**,నారాయణపేట నియోజకవర్గం దామరగిద్ద మండలానికి చెందిన సీనియర్ బి ఆర్ ఎస్ నాయకు లు క్యాసారం భీమ్ రెడ్డి అనారోగ్యంతో మృతిచెం దారు .మరణవార్త విన్న నారాయణపేట మాజీ ఎమ్మెల్యే,బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్ .రా జేందర్ రెడ్డ శనివారం అంత్యక్రియలకు హాజరై నివాళులు అర్పించి కుటుంబ సభ్య లను పరామర్శించి ఓదార్చారు.

ఫోటో రైట్ అప్:8.నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి

# నలంద డిగ్రీ, అరవిందో జూనియర్ కళాశాలలో వెల్కమ్ పార్టీ వేడుకలు






**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ సెప్టెంబర్ 12 (లోకల్ గైడ్):** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని నలంద డిగ్రీ, అరబిందో జూనియర్ కళాశాల విద్యార్థులు వెల్కమ్ పార్టీ వేడుకలను జయ శ్రీ వేడుకల మందిరం శనివారం లో ఘనంగా నిర్వహించారు. మారుతున్న కాలం తగ్గట్టు విద్యార్థి విద్యార్థులు తమ ఆలోచన విధానాన్ని మార్చుకుంటూ విద్యను అభ్యసించా లని క్రమశిక్షణ విలువల తో కూడిన జీవితం అలవర్చుకోవాలని నలంద డిగ్రీ అరవిందో జూనియర్ కళాశాల చైర్మన్ బత్తుల శంకర్ అన్నారు. స్థానిక జయశ్రీ ఫంక్షన్ హాల్ లో అరవింద జూనియర్ నలంద డిగ్రీ కళాశాల ప్రొసెస్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఇందుకుగాను డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి విష్ణుకుమార్ అధ్యక్షతన విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకోవడం జరిగినది విద్యార్థులు బాగా కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశలను నెరవేరుస్తూ భవిష్యత్తులో అభివృద్ధి చెందాలని కళాశాల కరస్పాండెంట్ మీ రాజశేఖర్ కోరారు విద్యార్థులు తమ భవిష్యత్ కోసం ఇప్పటినుండి మంచి ఆలోచన చేస్తూ ప్లాన్ ప్రకారం చదివితే ర్యాంకులు మంచి ఉత్తమ ఫలితాలు సాధించడం చాలా సులభమని కళాశాల ప్రిన్సిపాల్ పి విష్ణుకుమార్ అన్నారు. విద్యార్థిని విద్యార్థులు నూతన ఆవిష్కరణ లు చేస్తూ సమాజానికి తోడ్పాటు కావాలని సిహెచ్ దుర్గయ్య కోరారు అదేవిధంగా ఇంటర్ డిగ్రీ విద్యార్థులు తమ సంస్కృతిక ఆట,పాట ల ద్వారా అలరించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ వి శ్రీనివాసులు, సిహెచ్ దుర్గయ్య, కే లింగస్వామి, అధ్యాపక బృందం లింగయ్య, మహేష్, కళ్యాణి, నాగలక్ష్మి ,సువర్ణ, పుష్పలత, బాలరాజు, లింగారెడ్డి, మానస, శ్రీదేవి, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకోటలో రైతుల నిరసన దీక్ష

**ముఖ్య అతిథిగా పాల్గొన్న పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ గారు**

**రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై రైతులతో కలిసి బీజేపీ పోరాటం**

**డీకే అరుణమ్మ గారితో కలిసి నిరసన దీక్షలో పాల్గొన్న బీజేపీ షాద్నగర్ నియోజకవర్గ ఇంచార్జి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**




**లోకల్ గైడ్ తెలంగాణ / రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండలం :** కొత్తకోట: కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ నిర్వహించిన రైతుల నిరసన దీక్షలో బీజేపీ షాద్నగర్ నియోజకవర్గ ఇంచార్జి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారు పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు గౌరవ శ్రీమతి డీకే అరుణమ్మ గారు మాట్లాడుతూ రైతుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సంక్షేమం కోసం భారతీయ జనతా పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని తెలిపారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడం, వ్యవసాయ రంగానికి అవసరమైన మద్దతు అందించడం వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ నిరసన దీక్షకు ముఖ్య అతిథిగా పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ గారు, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు బి. లక్ష్మి నరసయ్య గారు హాజరై రైతులకు సంఘీభావం తెలిపారు.రైతుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో స్పందించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. రైతుల హక్కులు, సంక్షేమం కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాలమూరు పార్లమెంట్ కన్వీనర్ డి. పవన్ కుమార్ రెడ్డి, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్ రెడ్డి, జాతీయ కౌన్సిల్ మెంబర్ పద్మజ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ షాద్నగర్ తాలూకా ధార్మిక సెల్ కన్వీనర్ పసుల నర్సింహ యాదవ్, బీజేపీ సీనియర్ నాయకుడు విజయ్ భాస్కర్, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచుకోట మహేష్, కొత్తూరు మండల అధ్యక్షుడు అత్తాపురం మహేందర్ రెడ్డి, బీజేపీ నాయకులు పవన్ కుమార్ రెడ్డి, కృష్ణ యాదవ్, శివ విక్రమ్ తదితర నాయకులు, కార్యకర్తలు, రైతులు, యువత మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులనే పూజించాలి

**వై ఆర్ పీ ఫౌండేషన్ చైర్మన్ ఎలిశాల రవిప్రసాద్ తనయుడు ఎలిశాల హేమచంద్ర.**




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రజలు పర్యావరణ పరిరక్షణకు పాటు పడేలా మట్టి గణపతులనే పూజించాలని వై ఆర్ పీ ఫౌండేషన్ చైర్మన్ ఎలిశాల రవిప్రసాద్ తనయుడు ఎలిశాల హేమచంద్ర పిలుపునిచ్చారు. వై ఆర్ పీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో ని పలు ప్రధాన కూడళ్లలో నిర్వహించిన మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఆయన ప్రారంభించి మాట్లాడారు పౌరునిగా పర్యావరణ ప్రేమికుడిగా తన వంతు బాధ్యతగా గత 9 సంవత్సరాల నుంచి నల్గొండ తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ పర్యాయం 12 వేల మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు ఎలిశాల హేమచంద్ వెల్లడించారు. నీటిలో కరగకపోవడం కరిగినా జీవరాశులకు నష్టం వాటిలల్లే పీ ఓ పీ లతో తయారైన విగ్రహాలకు బదులు మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలను పూజించాలని ఆయన సూచించారు. ప్రకృతిని.. పర్యావరణాన్ని కాపాడకపోతే ఆ విపత్తు కు ప్రపంచం మూల్యాన్ని చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణను ప్రజలు సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. ప్రభుత్వం కూడా వివిధ వేదికల ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నదని పౌరులుగా మన కర్తవ్యాన్నిమన చుట్టూ ఉండే పరిసరాలను వ్యర్థమయం చేసుకోకుండా చూడాలన్నారు. ఈ విషయంలో వైఆర్ పీ ఫౌండేషన్ సామాజిక బాధ్యత తో వ్యవహరిస్తూ ముందుకు వెళ్తుందని రవిప్రసాద్ చెప్పారు. ఈ కార్యక్రమంలో భరత్, అభినవ్ రెడ్డి, వై ఆర్ పి ఫౌండేషన్ ఆర్గనైజర్ యామ దయాకర్ , 48వ డివిజన్ కార్పొరేటర్ యామ కవిత, బొమ్మపాల గిరిబాబు , వెంకట్, శివ ,గణేష్ సురేష్, శివ, సంతోష్, విజయ్, మిర్యాల శ్రీను , ప్రవీణ్, కర్నాటి లక్ష్మీ జీనుగు జ్యోతి, రజిత, కుమారి, నవనీతా, విజయ పలువురు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలే ఏచూరికి నిజమైన నివాళి



**కారేపల్లి (సింగరేణి ), సెప్టెంబర్ 12 (లోకల్ గైడ్ న్యూస్) :** నిర్దిష్ట పరిస్థితులకు నిర్దిష్టంగా మార్క్సిజాన్ని అన్వయిస్తూ ప్రజా ఉద్యమాలకు దిశానిర్దేశం చేసిన సీతారాం ఏచూరి నిజమైన మార్క్సిస్టు యోధుడని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. సీతారాం ఏచూరి 2వ వర్ధంతిని పురస్కరించుకుని కారేపల్లి, మాణిక్యారం గ్రామాల్లో సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం స్మరణ కార్యక్రమాలు నిర్వహించారు. సీపీఎం సింగరేణి మండల కార్యదర్శి కే. నరేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏచూరి చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు తలారి దేవ ప్రకాష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమం నుంచి సీపీఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి స్థాయి వరకు ఏచూరి సాగించిన ప్రస్థానం స్ఫూర్తిదాయకమన్నారు. నిత్య అధ్యయనశీలిగా, కార్మికులు, పేదలు, సామాన్య ప్రజల హక్కుల కోసం ఆయన నిరంతరం పోరాడారని పేర్కొన్నారు. దేశంలో ప్రజా సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరుస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రజా చైతన్యాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సీతారాం ఏచూరి లేకపోవడం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. ప్రజలను చైతన్యపరిచి ఉధృతమైన ప్రజా పోరాటాలను నిర్మించడమే ఏచూరికి ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వజ్జ రామారావు, మక్కా సీతారాములు, కరపటి సీతారామయ్య, కరపటి లక్ష్మయ్య, ప్రజానాట్యమండలి నాయకులు కరకపల్లి రాయమల్లు, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆధర్ల వినయ్ కుమార్, పాయం వరలక్ష్మి, సీఐటీయూ నాయకులు ఆరెల్లి శ్రీరాములు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, సంపత్, సైదులు, బాబు తదితరులు పాల్గొన్నారు.

# రేపు మద్దిలేశ్వరి మాత జాతర మహోత్సవాలు

**నారాయణపేట సెప్టెంబర్ 12 :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని మద్దిలేశ్వరి కాలనీ కొలువుదీరిన శ్రీ మద్దిలేశ్వరి మాత ఆలయం లో జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు క్యాతన్ రఘునాథ్, తిలక్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుభాష్ రోడ్డు లోని శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయంలో అమ్మ వారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు చేపట్టి, అనంత రం భక్త మార్కండేయ స్వామి ఆలయం నుండి విగ్రహ మూర్తితో పల్లకి సేవను మద్దిలేశ్వరి కాలనీ అమ్మవారి ఆలయం వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సాయంత్రం ఐదు (5) గంటలకు అమ్మ వారికి విశేష పూజలు నిర్వహించి, మహా అన్నా ప్రసాద కుంభం నైవేద్యం నివేదన చేసి భక్తులకు అన్న ప్రసాదం వితరణ ఉంటుందని చెప్పారు. కావున పట్టణంలోని భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలని కోరారు.

# విద్యే విముక్తికి మార్గం ప్రతిభే మనకు బలం






**విజయవాడ,12: లోకల్ గైడ్:** 10వ తరగతి, ఇంటర్మీడియట్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మాదిగ విద్యార్థుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ . ఈ సమావేశం విజయవాడ, తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఉత్తమ ప్రతిభ కలిగిన మాదిగ విద్యార్థులు రాష్ట్రం నలుమూలల నుండి భారీగా తరలివచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతిభావంతులైన విద్యార్థులను పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు అభినందించారు. సామాజికంగా వెనుకబడిన వర్గాల పిల్లలు చదువులో ముందుకు రావడం కేవలం వ్యక్తిగత విజయం కాదు, అది సమాజం సాధిస్తున్న గొప్ప విజయం గా భావించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం, ఉన్నత విద్యకు అండగా నిలవడం, ప్రతి బిడ్డకు సమాన అవకాశాలు కల్పించడం మన సమాజం యొక్క బాధ్యత.

## ఒక్క తరం చదువుకుంటే ఒక కుటుంబం ఎదుగుతుంది.

ఒక తరం విద్యావంతులైతే ఒక సమాజం మారుతుంది

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి

# సీడ్ గణపతికి సీపీ రమేష్ అభినందన

**సైబరాబాద్ సీపీ ఎం. రమేష్కు సీడ్ గణపతి అందజేసిన చిర్రా రవీందర్ యాదవ్**



**లోకల్ గైడ్ శేరిలింగంపల్లి :** వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చిర్రా రవీందర్ యాదవ్ చేపట్టిన వినూత్న కార్యక్రమానికి పలువురు నుంచి ప్రశంసలు అభిస్తున్నాయి. ఇందులో భాగంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం. రమేష్ను కలిసి పర్యావరణహితంగా రూపొందించిన సీడ్ గణపతి విగ్రహాన్ని ఆయనకు అందజేశారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకంగా రూపొందించిన ఈ సీడ్ గణపతి విగ్రహాల్లో విత్తనాలను పొందుపరిచారు. గణపతి నిమజ్జనం అనంతరం విగ్రహంలోని విత్తనాలు మొలకెత్తి మొక్కలుగా ఎదిగేలా వీటిని తయారు చేశారు. తద్వారా భక్తితో వినాయకుడిని పూజించడంతో పాటు ప్రకృతిని పరిరక్షించే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం అందిస్తోందని సీపీ కొనియాడారు. ఈ సందర్భంగా సీపీ ఎం. రమేష్ సీడ్ గణపతి కార్యక్రమాన్ని అభినందించారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, భక్తితో గణపతిని పూజిద్దాం... బాధ్యతతో ప్రకృతిని కాపాడుదాం అని పిలుపునిచ్చారు. పండుగల సందర్భంగా పర్యావరణానికి హాని కలగకుండా ప్రతి ఒక్కరూ పర్యావరణహిత పద్ధతులను పాటించాలని కోరారు.

# హరిదాసు తండాలో CMRF

# చెక్కు వ్యవహారం దుమారం : 3 నెలలుగా పెండింగ్



**లోకల్ గైడ్ సెప్టెంబర్ 12 కురవి :** మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం హరిదాసు తండా గ్రామపంచాయతీ పరిధిలోని బాలు తండాకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన భూక్య కోటేశ్వరరావుకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మూడు నెలలుగా అందకపోవడంపై గ్రామంలో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రభుత్వం నుంచి రూ.60,000 సహాయం 17-06-2026 తేదీననే మంజూరై, చెక్కు కూడా జారీ అయినట్లు అధికారిక పత్రాల్లో ఉంది. కానీ లబ్ధిదారుడికి 12-09-2026 వరకు చెక్కు అందలేదు. ఈ విషయాన్ని , కురవి మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వీరభద్రం సంప్రదించగా, "చెక్కు గ్రామంలోనే ఉంది" అని సమాధానం వచ్చినట్లు సమాచారం.

దీనిపై గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

పేదోడికి ఆపద సమయంలో ఇచ్చే సహాయాన్ని 3 నెలలు ఎందుకు దాచిపెట్టారు చెక్కు ఎవరి దగ్గర ఉంది? ఎందుకు లబ్ధిదారుడికి చెప్పలేదు? ఇదేనా ప్రజా పాలన?" అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు కురవి మండలంలో జవీ=ఖీ చెక్కు ఆలస్యం కలకలం హరిదాసు తండా - బాలు తండాకు చెందిన భూక్య కోటేశ్వరరావుకు 17-06-2026 న వచ్చిన జవీ=ఖీ రూ.60 వేల చెక్కు, 12-09-2026 వరకు అందలేదు. దాదాపు 3 నెలలు ఆలస్యం. పేదవాడి సొమ్మును ఎందుకు ఆపారు? అనేది గ్రామస్తుల ప్రశ్న. ప్రజా పాలనలో ఇలా జరగడం సరికాదని ఆరోపణ. సంబంధిత నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


## వైరాలో గణేష్ మండపాల విద్యుత్ భద్రతా గోడపత్రిక ఆవిష్కరణ..



**వైరా: లోకల్ గైడ్ :** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వైరా డివిజన్, వైరా సబ్ డివిజన్, వైరా సెక్షన్ పరిధిలోని గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు తీసుకోవలసిన విద్యుత్ భద్రతా చర్యల గోడపత్రికను (పోస్టర్) ఖమ్మం జిల్లా గౌరవ సూపర్ డెంటెంట్ ఇంజనీర్ ఎస్సీశనివారం ఆవిష్కరించారు. ఉత్సవాల సమయంలో ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలనే ఉద్దేశంతో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఈ అవగాహన గోడపత్రికను రూపొందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. మండపాల నిర్వాహకులు నాణ్యమైన వైరింగ్ ఉపయోగించాలని, అనధికారిక విద్యుత్ కనెక్షన్లు తీసుకోకూడదని మరియు విద్యుత్ లైన్లకు దూరంగా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో: డి ఈ ఎం ఆర్ టి అండ్ కన్స్ట్రక్షన్ డి ఈ ఓ పివైరా ఏడిఈ / కన్స్ట్రక్షన్ / కమర్షియల్ ఏడీఈఓపి/ / వైరా ఏఈఓపివైరా మరియు ఇతర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షపు నీటిలో విద్యార్థుల అవస్థలు!



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 12 (లోకల్ గైడ్ న్యూస్) :** మండలంలోని కారేపల్లి బీసీ కాలనీలో వర్షం కురిసిన ప్రతిసారీ పాఠశాల, అంగన్వాడీ కేంద్రం పరిసరాల్లో వర్షపు నీరు భారీగా నిలిచిపోతోంది. ఇటీవల కురిసిన వర్షాలకు పాఠశాల ఆవరణ మొత్తం నీటితో నిండిపోవడంతో విద్యార్థులు, చిన్నారులు పాఠశాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పాఠశాల ఆవరణ చిత్తడిగా మారడంతో విద్యార్థులు జారిపడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేక ఆవరణలోనే నిలిచిపోతుందని పేర్కొంటున్నారు. వర్షాకాలంలో ప్రతి ఏడాది ఇదే సమస్య పునరావృతమవుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పాఠశాల, అంగన్వాడీ పరిసరాల్లో డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. వర్షపు నీరు నిలవకుండా శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఖమ్మం జోన్ స్థాయి వాయిస్ ఆఫ్ గురు -- 2026 పోటీలు





**ఖమ్మం : లోకల్ గైడ్ :** నారాయణ పాఠశాల ఆధ్వర్యంలో ఖమ్మం జోన్ స్థాయిలో నిర్వహించిన "వాయిస్ ఆఫ్ గురు -- 2026" (ఆ టీచర్ స్పీకింగ్ ఛాంపియన్షిప్ ) కార్యక్రమం ఘనంగా జరిగింది . ఉపాధ్యాయులలోని వక్తృత్వ నైపుణ్యాలను వెలికితీసి వారి ఆలోచనలను సమాజానికి చేరవేయాలనే ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఖమ్మం జోన్‌కు చెందిన వివిధ నారాయణ పాఠశాలల ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని విద్య, విలువలు , నాయకత్వం , విద్యార్థుల అభివృద్ధి వంటి అంశాలపై తమ అభిప్రాయాలను సమర్థవంతంగా వ్యక్తపరిచారు. పోటీలు అత్యంత ఆసక్తికరంగా సాగగా , ఉపాధ్యాయుల ప్రసంగ నైపుణ్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి . జోన్ స్థాయిలో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను నిర్వాహకులు అభినందించి , భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమం ఉపాధ్యాయుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు , వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నారాయణ విద్యాసంస్థల ఏ.జి.ఎం ఎస్. రాంకీ , ఆర్.ఐ క్రాంతి కుమార్ , కోఆర్డినేటర్ వినోద్‌లక్ష్మి , పాఠశాల ప్రిన్సిపల్ జి.నవీన్ కుమార్ , లైఫ్ స్కిల్స్ ట్రైనర్ నరేష్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు .

## 33 -సివిల్,2813-క్రిమినల్, 68-మోటార్ వాహన ప్రమాద బీమా కేసులు, 9281-ట్రాఫిక్ చాలన్ కేసులు, 77-బ్యాంకు రికవరీ కేసులు, 11-సైబర్ క్రైమ్ కేసులు లోక్ ఆదాలత్ లో పరిష్కారం.

జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ , నల్లగొండ



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. :** రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ వారి ఆదేశాలతో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, నల్లగొండ వారి ఆధ్వర్యంలో శనివారం జిల్లా లోని అన్ని కోర్ట్ ప్రాంగణాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు . ఈ లోక్ అదాలత్ కొరకు జిల్లా వ్యాప్తంగా 14 లోక్ అదాలత్ బెంచిలను ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేశారు . ఈ లోక్ అదాలత్ లో 33- సివిల్, 2813 - క్రిమినల్, 68- మోటార్ వాహన ప్రమాద బీమా కేసులు, 9281-ట్రాఫిక్ చలాన్ కాసులు, 77 -బ్యాంకు రికవరీ కేసులు మరియు 11 - సైబర్ క్రైమ్ కేసులు, మొత్తం -- 12283 పెండింగ్ , ప్రి-లిటిగేషన్ కేసులు పరిష్కరించబడినవి. ఇందులో ప్రమాద బీమా కేసులలో రూ.7,62,44,348/- నష్టపరిహారం ఇప్పించగా, బ్యాంకు రికవరీ -6217000/-, ట్రాఫిక్ చలాన్ -31,32,180/, మరియు సైబర్ క్రైమ్ కేసులలో రూ.117262/- రికవరీ డబ్బులు ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా జడ్జి , చైర్మన్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ .పి .వసంత్ , కార్యదర్శి పురుషోత్తం రావు , ఇతర న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎ.సతీష్ కుమార్, బి.అశోక్ కుమార్, బి ఎల్ ఎ సి సూపరింటెండెంట్ సుధాకర్ , ప్రభాకర్ , జిల్లా కోర్టు నాజర్ గిరిధర్, పి ఎల్ వీలు బోగారి రాములు , శ్రీకాంత్ ,షబ్బీర్ అలీ, బైరు సైదులు గౌడ్, ఇతర న్యాయవాదులు, బ్యాంకు, బి ఎస్ ఎన్ ఎల్ అండ్ ఇతర ఫైనాన్స్ ఇన్స్టిట్యూషన్స్ ఆఫీసర్స్ , కక్షిదారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలకు వై.ఆర్ పి. ఫౌండేషన్ ఆదర్శం

మట్టి వినాయకుల పంపిణీలో పాల్గొన్న చత్రపతి శివాజీ స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపకులు బొమ్మపాల గిరిబాబు



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** సమాజసేవే లక్ష్యంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు అండగా నిలుస్తున్న వై ఆర్ పి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎలిజాల రవిప్రసాద్ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో పలు ప్రాంతాల్లో శనివారం కొన్ని వేల మట్టి వినాయకులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో అభినందనీయమని చత్రపతి శివాజీ స్పోర్ట్స్ వ్యవస్థాపకులు బొమ్మపాల గిరిబాబు అన్నారు. వై ఆర్ పి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎలిజాల రవి ప్రసాద్ అనేక సామాజిక, ఆధ్యాత్మిక, విద్యా సేవ, క్రీడా సేవ కార్యక్రమాలు చేపడుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని గిరిబాబు పేర్కొన్నారు. ముఖ్యంగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు ప్రతి సంవత్సరం కోట్ల రూపాయలు వెచ్చిస్తు విద్యాదానం చేయడం, విద్యార్థులకు అండగా నిలవడం అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుల పంపిణీ వంటి కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ప్రశంసనీయమని తెలిపారు.

## రాజీ మార్గమే రాజ మార్గం..

## రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసుల్లో రాజీ పడవచ్చు..

రాజీ మార్గమే రాజ మార్గం.. రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసుల్లో రాజీ పడవచ్చు.. జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నాగరాజు

జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదన్ లో 3 వ జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి





**ఖమ్మం, సెప్టెంబర్- 12 : లోకల్ గైడ్ :** రాజీ మార్గమే రాజ మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి, సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. నాగరాజు తెలిపారు. జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 3వ జాతీయ లోక్ అదాలత్‌ను శనివారం ఖమ్మం న్యాయ సేవా సదన్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 15 లోక్ అదాలత్ బెంచ్‌లు ఏర్పాటు చేసినట్లు, ఇందులో ఖమ్మం హెడ్ క్వార్టర్ లో 9, సత్తుపల్లిలో 3, మధిరలో 3 బెంచ్ లు ఉన్నాయని అన్నారు. ప్రజలకు వేగంగా, సమర్థవంతంగా న్యాయం అందించేందుకు వీటిని ఏర్పాటుచేశామన్నారు. సివిల్ కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, మోటార్ వాహన ప్రమాద పరిహార కేసులు, బ్యాంక్ రికవరీ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ/వైవాహిక వివాదాలు, ప్రీ-లిటిగేషన్ కేసులు, వినియోగదారుల వివాదాలు, రాజీపడదగ్గ కేసులన్నీ లోక్ అదాలత్ లో పరిష్కారం అవుతాయన్నారు. ప్రాచీన కాలం నుంచే మన సంస్కృతిలో సామరస్య పరిష్కార వ్యవస్థలు ఉన్నాయని, లోక్ అదాలత్ అనేది వివాదాలను త్వరగా, తక్కువ ఖర్చుతో ముగించే సరళమైన మార్గమని తెలిపారు. కోర్టు ఫీజులు చెల్లించి ఉంటే వాటిని సంబంధిత పక్షాలకు తిరిగి చెల్లిస్తారని, లోక్ అదాలత్ ఇచ్చే తీర్పు సివిల్ కోర్టు డిక్రీతో సమానమైన చట్టబద్ధత కలిగి ఉంటుందని అన్నారు. లోక్ అదాలత్ ద్వారా సమయం, ధనం ఆదా అవుతుందని, కోర్టుల చుట్టూ తిరిగే శ్రమ తగ్గడమే కాకుండా, కక్షలు-కార్పణ్యాలు లేకుండా రెండు పక్షాలకు విన్-విన్ ఫలితం లభిస్తుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఇరుపక్షాల అంగీకారంతో తీర్పు వెలువడటం వల్ల మళ్లీ ఉన్నత కోర్టుల్లో అప్పీలు చేసుకునే అవసరం ఉండదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ అన్నారు. గతంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లలో ఖమ్మం జిల్లా న్యాయశాఖ, పోలీసు విభాగం, న్యాయవాదుల సహకారంతో తెలంగాణ రాష్ట్రంలోనే 5వ ర్యాంకు సాధించిందని గుర్తుచేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ వంటి మెట్రోపాలిటన్ ప్రాంతాలతో పోటీపడి ఈ స్థాయిని సాధించడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, సమాజంలో వివాదాలను పరస్పర అవగాహన, ఒప్పందాల ద్వారా పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ అత్యంత ప్రాముఖ్యమైన వేదిక అని అన్నారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల బాధితులకు, వివాదంలో ఉన్న ఇరువర్గాలకు సమయం, డబ్బు ఆదా కావడంతో పాటు చట్టబద్ధమైన శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. చిన్న చిన్న వివాదాలను ఇరుపక్షాలు కూర్చొని మాట్లాడుకోవడం వల్ల న్యాయస్థానాలపై కేసుల భారం తగ్గుతుందని తెలిపారు. పోలీసు శాఖ, బార్ కౌన్సిల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయాధికారులు సమన్వయంతో పనిచేసి లోక్ అదాలత్ ద్వారా గరిష్ఠ సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా చూడాలని అన్నారు. గత లోక్ అదాలత్‌లో దాదాపు 5,800 కేసులు పరిష్కారం కాగా, ప్రస్తుతం 7,800 కేసులు సిద్ధంగా ఉన్నాయని, ఈ సంఖ్యను 10,000 దాటించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ వివాదాలను స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ లో పరిష్కారం అయిన కేసులకు సంబంధించి చెక్కులను ప్రధాన న్యాయమూర్తి అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కోర్ట్ న్యాయమూర్తి వీ. శివయ్య, ఎస్సీ, ఎస్టీ కోర్ట్ న్యాయమూర్తి పి.పి. కృష్ణారెడ్డి, కుటుంబ న్యాయస్థానం న్యాయమూర్తి మహేష్ నాథ్, బార్ కౌన్సిల్ సభ్యులు ఎం. శ్రీనివాస రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు యర్రపల్లి రమేష్, జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి దేవీ మానస, న్యాయమూర్తులు కల్పన, శివరంజని, మురళీమోహన్, ఛైత్రిణ్య, రజని, బిందుప్రియ, ప్రవీణ్, నాగలక్ష్మి, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్యానెల్ అడ్వకేట్లు, వివిధ శాఖల అధికారులు, బ్యాంకింగ్/ఇన్సూరెన్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## మహాదేవపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ ధర్నా

గ్యాస్ ఏజెన్సీ పునరుద్ధరించాలి..

లేదంటే ఉద్యమం తప్పదు

గిరిజనుల హక్కులను కాపాడాలి.. గ్యాస్ ఏజెన్సీ పునరుద్ధరణకు డిమాండ్





**భూపాలపల్లి: (లోకల్ గైడ్ ప్రతినిధి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్యాస్ ఏజెన్సీని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ శ్రీపతి బాపు ఆధ్వర్యంలో శనివారం నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్యాస్ ఏజెన్సీ ఎత్తివేతతో స్థానిక ప్రజలు, ముఖ్యంగా గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఒకప్పుడు తాలూకా కేంద్రంగా ఉన్న మహాదేవపూర్‌లోని పలు కీలక కార్యాలయాలు క్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిపోతుండడం ఆందోళన కలిగించే విషయమని అన్నారు. మహాదేవపూర్‌కు వచ్చిన కోర్టును కూడా కాటారం మండలానికి తరలించారని, ఎస్‌టీఓ కార్యాలయాన్ని సైతం ఇతర ప్రాంతానికి మార్చారని నాయకులు ఆరోపించారు. గిరిజన సహకార సంస్థను బలోపేతం చేయాల్సిన సమయంలో గ్యాస్ ఏజెన్సీని తొలగించడం వల్ల సంస్థతో పాటు స్థానిక ఉపాధి అవకాశాలు కూడా దెబ్బతింటున్నాయని విమర్శించారు. మహాదేవపూర్ ప్రాంతంలోని గోదావరి నుంచి ఇసుక హైదరాబాద్ తదితర ప్రాంతాలకు తరలిపోతున్నప్పటికీ, ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదని నాయకులు ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వానికి ఇంతటి సంపదను అందిస్తున్న ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా, ఇప్పటికే ఉన్న కార్యాలయాలను కూడా తరలించడం అన్యాయమని అన్నారు. రానున్న రోజుల్లో మహాదేవపూర్ మండలాన్ని కూడా తొలగించే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ల కోసం వినియోగదారులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, అదనపు రవాణా ఖర్చులతో ప్రజలపై భారం పడుతోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి గ్యాస్ ఏజెన్సీని తిరిగి మహాదేవపూర్‌లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్యాస్ ఏజెన్సీని తక్షణమే మహాదేవపూర్ ప్రజలకు అప్పగించి, గిరిజన సహకార సంస్థను కాపాడాలని నాయకులు కోరారు. డిమాండ్‌ను నెరవేర్చని పక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు శ్రీపతి బాపు, కేదారి గీత, పోత వెంకటస్వామి, వెన్నంపల్లి మహేష్, అలీం ఖాన్, సాజిద్ అలీ, కూరతోట రాకేష్, కలికోట దేవేందర్, సుంకే మధు, అన్నమనేని అరుణ, ఒడేటి స్వప్న, దుర్గం పోచం, శ్రీపతి అర్జున్, రెవెల్లి రాజశేఖర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధునాతన వైద్య సేవల్లో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి మరో మైలురాయి

-- మూడు క్లిష్ట కేసులకు విజయవంతమైన శస్త్రచికిత్సలు



**పెద్దపల్లి, సెప్టెంబర్, 12 : (లోకల్ గైడ్) :** మంథని మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన 75 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి ఎడమ మోకాలిలో తీవ్రమైన ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ సుమారు నెల రోజులుగా పలు ఆసుపత్రులను సంప్రదించినప్పటికీ ఇన్ఫెక్షన్ తగ్గకపోవడంతో, జిల్లా ఆసుపత్రి పెద్దపల్లిని సంప్రదించడం జరిగింది. వైద్యులు రోగిని పూర్తిగా పరీక్షించిన అనంతరం ఎడమ మోకాలిని శస్త్రచికిత్స ద్వారా తెరిచి, లోపల పేరుకుపోయిన చీమును తొలగించడం (ఆర్థ్రోటమీ మరియు వాష్) జరిగింది. అనంతరం అవసరమైన చికిత్స అందిస్తూ, ఇన్ఫెక్షన్ పూర్తిగా తగ్గే వరకు వైద్యుల పర్యవేక్షణలో ఉంచడం జరిగింది. ఇన్ఫెక్షన్ పూర్తిగా తగ్గి, గాయం ఆరోగ్యకరమైన స్థితికి చేరుకున్న అనంతరం, ఈరోజు కుడి తొడ భాగం నుంచి చర్మాన్ని తీసుకుని ఎడమ మోకాలి ప్రాంతంలో చర్మ మార్పిడి (స్కిన్ గ్రాఫ్టింగ్) శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ ప్రక్రియ ద్వారా మోకాలి ప్రాంతంలోని గాయాన్ని కప్పి, రోగికి మెరుగైన పునరావాసానికి మార్గం సుగమం చేయడం జరిగింది. శివ పల్లి గ్రామానికి చెందిన 50 సంవత్సరాల ఒక వ్యక్తి జ్వరం వాంతులు కళ్ళు పచ్చబడడం కడుపునొప్పి వంటి వాటితో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రికి రావడం జరిగింది. వైద్యుల సూచనల మేరకు అన్ని పరీక్షలు చేయగా కాలేయంలో చీము ఏర్పడినట్లుగా గుర్తించడం జరిగింది. రోగి పరిస్థితి పరిశీలించిన వైద్యులు, శస్త్రచికిత్స అవసరం లేకుండా అల్ట్రాసౌండ్ గైడెడ్ పెర్క్యుటేనియస్ డ్రైనేజ్ విధానం ద్వారా కాలేయంలోని చీమును తొలగించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఈరోజు జిల్లా ఆసుపత్రి, పెద్దపల్లిలో జిల్లాలోనే మొట్టమొదటిసారిగా అల్ట్రాసౌండ్ గైడెడ్ పెర్క్యుటేనియస్ డ్రైనేజ్ విజయవంతంగా నిర్వహించి, కాలేయంలోని చీమును తొలగించడం జరిగింది. అదేవిధంగా కనగర్తి గ్రామానికి చెందిన 75 సంవత్సరాల వయస్సు గల వృద్ధ మహిళకు డయాబెటిస్ కారణంగా కాలి బొటనవేలు తీవ్రంగా దెబ్బతిని, కణజాలం చెడిపోవడంతో జిల్లా ఆసుపత్రికి రావడం జరిగింది. వైద్యుల పరీక్షల అనంతరం చెడిపోయిన కణజాలాన్ని తొలగించాలని తో పాటు, ఇన్ఫెక్షన్ సోకిన మొదటి మెటాటార్సల్ ఎముకను విజయవంతంగా తొలగించడం జరిగింది. ఈ శస్త్రచికిత్సల్లో ప్లాస్టిక్ సర్జన్ డా. అశోక్ రెడ్డి, ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డా. మొయినుద్దీన్, ఆర్థోపెడిక్ సర్జన్లు డా. కుమార్ గౌడ్, డా. శ్రీనివాస్ రెడ్డి, డా. మేఘన, డా. వినయ్, జనరల్ సర్జన్లు డాక్టర్ సాయి ప్రసాద్, డా. రాము, అనస్థీషియా వైద్యులు డా. చంద్రశేఖర్, డా. రాముతో పాటు నర్సింగ్ సిబ్బంది మరియు ఆపరేషన్ థియేటర్ సిబ్బంది సమన్వయంతో సేవలందించారు. ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందాన్ని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ గారు అభినందించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ గారు మాట్లాడుతూ, జిల్లా ఆసుపత్రి పెద్దపల్లిలో లాపరోస్కోపిక్ సర్జరీలు, లేజర్ చికిత్సలు, ఫిస్టులా చికిత్సలు, యూరాలజీ శస్త్రచికిత్సలు, ఆర్థ్రోస్కోపీ, క్యాటరాక్ట్ సర్జరీలు, రూట్ కెనాల్ సర్జరీలు మరియు ఇంటర్వెన్షనల్ రేడియాలజీ ద్వారా అందించే అధునాతన చికిత్సలు వంటి అనేక వైద్య సేవలు ప్రజలకు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పెద్దపల్లి జిల్లా ప్రజలు ఈ అధునాతన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ఖరీదైన వైద్య చికిత్సల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా జిల్లా ఆసుపత్రి పెద్దపల్లిలోనే నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా పొందాలని డా. కె. శ్రీధర్ గారు కోరారు.

## మృతురాలి రేషన్ కార్డుతో రెండేళ్లుగా బియ్యం స్వాహా

- చనిపోయిన బాలమ్మ పేరుతోనే కార్డు కొనసాగింపు.
- ఇతరులను చేర్చి బియ్యం మాయం చేసినట్లు ఆరోపణ.
- ఆన్‌లైన్‌లో పరిశీలించడంతో వెలుగులోకి ఘటన.
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మనుమడు వెంకటేష్ డిమాండ్.







**లోకల్ గైడ్/బంట్వారం :** మృతి చెందిన మహిళ రేషన్ కార్డును తొలగించకుండా కొనసాగిస్తూ.. అందులో ఇతరుల పేర్లను చేర్చి రెండేళ్లుగా బియ్యం తీసుకుంటున్నారనే ఆరోపణలు బంట్వారం మండలం నూర్‌ల్లాపూర్ గ్రామంలో కలకలం రేపుతున్నాయి. మృతురాలి కార్డుపై ప్రతి నెల కేటాయించే 35 కిలోల బియ్యం ఎవరికి వెళ్తోంది? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నూర్‌ల్లాపూర్‌కు చెందిన జనగామ బాలమ్మ, భర్త నర్సయ్య రెండేళ్ల క్రితం మృతి చెందారు. బాలమ్మ జీవించి ఉన్న సమయంలో ఆమె రేషన్ కార్డు ద్వారా ప్రతి నెలా 35 కిలోల బియ్యం అందేది. ఆమె మృతి తర్వాత కార్డు కూడా రద్దు చేయకుండా కుటుంబ సభ్యులు భావించి ఇంతకాలం పట్టించుకోలేదని తెలిపారు. అయితే శనివారం బాలమ్మ మనుమడు జనగామ వెంకటేష్ ఆన్‌లైన్‌లో రేషన్ కార్డు వివరాలను పరిశీలించడంతో విషయం వెలుగులోకి వచ్చిందని పేర్కొన్నారు. మృతురాలి పేరుతో కొనసాగుతున్న రేషన్ కార్డులో ఇతర వ్యక్తుల పేర్లు నమోదై ఉండటాన్ని గుర్తించినట్లు తెలిపారు. ఆ కార్డు ఆధారంగా గత రెండేళ్లుగా బియ్యం తీసుకుంటున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. మృతురాలి పేరుతో ఉన్న రేషన్ కార్డులో ఇతరుల పేర్లు ఎలా నమోదయ్యాయి? ఎవరి ఆదేశాలతో మార్పులు చేశారు? గత రెండేళ్లుగా బియ్యం ఎవరు తీసుకున్నారు? అనే అంశాలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని వెంకటేష్ కోరారు. రేషన్ కార్డు వివరాలు, బియ్యం పంపిణీ రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో ఎవరైనా అక్రమాలకు పాల్పడినట్లు తేలితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సంబంధిత రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులు స్పందించకపోతే విజిలెన్స్, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని వెంకటేష్ స్పష్టం చేశారు. మృతుల పేర్లతో కొనసాగుతున్న రేషన్ కార్డులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, వాటిలో అనధికారికంగా పేర్ల మార్పులు జరిగాయా? అనే అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అధికారుల విచారణకు డిమాండ్.

# 13న ఇస్కఫ్ నల్లగొండ జిల్లా మహాసభ

## ఇస్కఫ్ జిల్లా కన్వీనర్ ఎల్. సత్యం

**నల్లగొండ :** భారత సాంస్కృతిక సహకార, స్నేహ సంఘం (ఇస్కఫ్) నల్లగొండ జిల్లా మహాసభలను ఈ నెల 13వ తేదీన ఆదివారం నల్లగొండ పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ( ఐఎంఏ ) మీటింగ్ హాలులో నిర్వహిస్తున్నట్లు ఇస్కఫ్ జిల్లా కన్వీనర్ ఎల్. సత్యం తెలిపారు.భారతదేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సామాజిక, సాంస్కృతిక సమస్యలపై మహాసభలో విస్తృతంగా చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి, సత్ సంప్రదాయాలు, రాజ్యాంగ విలువలను పరిరక్షిస్తూ వాటిని భవిష్యత్ తరాలకు అందించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై మహాసభలో చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు.మహాసభకు ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం,ఇస్కఫ్ రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది కడారు ప్రభాకర్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ గోపాల్, ప్రముఖ న్యాయవాది, ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేపల్లి ఆది రెడ్డి, ఇస్కఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కారింగ్ భిక్షమయ్య, ఐఎంఏ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు, నల్లగొండ పట్టణ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రమేష్ పాల్గొననున్నట్లు ఎల్. సత్యం తెలిపారు.ఇస్కఫ్ జిల్లా మహాసభకు డాక్టర్లు, న్యాయవాదులు, ఉద్యోగులు, విద్యార్థులు, యువకులు, మేధావులు, సాంస్కృతిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## సి.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబాలకు అదజేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు విక్రాంత్ బాబు

మంజూరుకి కృష చేసిన, మంత్రి సీతక్క,ఎమ్మెల్యే తెల్లంకి ప్రత్యేక ధన్యవాదాలు.



**వాజేడు, లోకల్ గైడ్ న్యూస్ :-** ములుగు జిల్లా వాజేడు మండలం, నాగారం, చంద్రుపట్ల గ్రామాలకు చెందిన వ్యక్తులు అనారోగ్యానికి గురై ఆసుపత్రికి వెళ్లి ఆర్థికంగా నష్టపోయిన కుటుంబస్తులు సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నారు. ఈసందర్భంగా, యాలం హనుమంతరావు, వనపర్తి సృజనకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులు మంజూరు అయ్యాయి. ఈ చెక్కులను వాజేడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకర్లపూడి విక్రాంత్ బాబు చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు అందజేశారు. నాగారం గ్రామానికి చెందిన యాలం హనుమంతరావుకు రూ. 1,50,500 రూపాయలు, మరియు 1,47,000, చంద్రుపట్ల గ్రామానికి చెందిన వనపర్తి సృజనకు రూ. 85,000 చెక్కు అందజేయడం జరిగింది. మొత్తం రూ. 3,82,500 మంజూరు చేయడం జరిగింది.ఈ సందర్భంగా విక్రాంత్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి సీఎం రిలీఫ్ ఫండ్ అందించడానికి కృషిచేసిన మంత్రి సీతక్కకు, భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎవరైనా అనారోగ్యానికి గురై ఆసుపత్రిపాలై ఆర్థికంగా నష్టపోయి ఉంటే ప్రతి ఒక్కరు సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేసుకోవాలని, ప్రభుత్వం ఆదుకోవడానికి సిద్ధంగా ఉందనని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తల్లడి ఆదినారాయణ, నల్లగాసి రమేష్, అనుముల సంజీవ, బోదెబోయిన రామన్న, యాలం సీతాలు, తల్లడి నానిబాబు, చింతకుంట్ల మదనయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేట జిల్లా కోర్ట్ లో 5552 కేసుల రాజీ

జిల్లా జడ్జి బోయ శ్రీనివాసులు.

**నారాయణపేట సెప్టెంబర్ 11:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో శనివారం నారాయపేట జిల్లా పరిధి లోని అన్ని కోర్టులో 5 బెంచులను ఏర్పాటు చేసి, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కం చైర్మన్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ నారాయణపేట బోయ శ్రీనివాసులు, లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్య దర్శి కం సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ , జూనియర్ సివిల్ జడ్జి సాయి మనోజ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే.అవినాష్ కోస్గి జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి సుష్మిత గారు హాజరై కోర్టు ఆవర ణలో జరిగిన లోక్ అదాల త్ లో అన్ని జిల్లా కోర్టు పరిధిలో వున్నా అన్ని కోర్టులలో 5552 కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించామని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. జిల్లాలో 14 పోలీస్ స్టేషన్లతో పాటు రెండు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల (కోస్గి, నారాయణ పేట) పరిధిలో ఉన్న కేసులకు న్యాయవాదులు మరియు పోలీస్ ఆఫీసర్స్ సహకరించి పెద్ద మొత్తం లో కేసుల పరిష్కారానికి కృషి చేశారు.కాగా మొత్తం కేసుల పరిష్కారానికి గాను రూ 49,41451 ఆదాయం ప్రభుత్వానికి సమకూరింద ని ప్రధాన న్యాయమూర్తి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజేశ్వర్ గౌడ్, మదన్ , కే. కృష్ణ గౌడ్ , నర్సిములు , ఓం ప్రకాష్ అడ్వకేట్ , న్యాయ వాదులు కక్షిదారులు, కోర్ట్ పోలీసులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కల్పిత పుస్తకం రాస్తున్న హమారా ప్రసాద్ పై కేసు నమోదు చేయాలి



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి గురించి కల్పిత నాయకుడు పుస్తకాన్ని రాస్తున్న హమారా ప్రసాద్ పై కేసు నమోదు చేయాలని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ని మాల సంఘాలు కలిసి అతనిపై కేసు నమోదు చేయాలని కలవడం జరిగింది. దళితులకు బహుజనులకు ఆశాదీపం అంబేద్కర్ పై ఇలాంటి కుట్రలు చేసే వాళ్లని దేశ శుద్ధిచేసి పిచ్చివాళ్లను జైల్లో వేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అద్దంకి రవీందర్‌రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాతీయ మాలల ఐక్యవేదిక రేకుల సైదులు మాల మహానాడు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి .హెచ్.లింగమయ్య మాల మహానాడురాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.అనిల్ కుమార్ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే మహాశిల్పులు గురువులు.

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.

- ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం.



**లోకల్ గైడ్/తాండూర్:** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే మహాశిల్పులు గురువులు అని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కొనియాడారు. శుక్రవారం తాండూర్ పట్టణంలోని తులసి గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పెద్దేముల్ మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో విశిష్ట సేవలు అందిస్తున్న 17 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రశంస పత్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఉపాధ్యాయులు విద్యార్థులకు కేవలం విద్యాబోధన చేయడమే కాకుండా, వారి వ్యక్తిత్వ వికాసానికి, భవిష్యత్తు నిర్మాణానికి మార్గదర్శకులుగా నిలుస్తారని ఎమ్మెల్యే అన్నారు.విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, సృజనాత్మకతను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. సమాజ అభివృద్ధికి, దేశ భవిష్యత్తుకు మంచి పౌరులను తీర్చిదిద్దడంలో గురువుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు.అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించి ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు,సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలి.

యువత క్రీడలపై దృష్టి సారించాలి..

సిఐడి రిటైర్డ్ అడిషనల్ ఎస్పి పులియాల రవికుమార్.

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** యువత మత్తు పదార్థాలకు,సెల్‌ఫోన్ వ్యసనానికి దూరంగా ఉంటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ పులియాల రవికుమార్ సూచించారు.క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక సింగరేణి సంస్థ తిలక్ స్టేడియంలో జరిగిన 11వ బాలుర రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు.ప్రస్తుత కాలంలో యువతలో మత్తు పదార్థాల వినియోగం,సెల్‌ఫోన్లపై అధికంగా ఆధారపడటం ఆందోళన కలిగించే అంశమని



పేర్కొన్నారు.గంటల తరబడి సెల్‌ఫోన్లకు పరిమితమవడం వల్ల శారీరక శ్రమ తగ్గడంతో పాటు ఏకాగ్రత,ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు.మత్తు పదార్థాల జోలికి వెళ్లడం



వల్ల యువత భవిష్యత్తు నాశనం కావడమే కాకుండా కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.యువత తమ ఖాళీ సమయాన్ని క్రీడలకు కేటాయించాలని సూచించారు.క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం,క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం,నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు.ముఖ్యంగా విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను చురుగ్గా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు.తల్లిదండ్రులు కూడా పిల్లలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వారి దైనందిన కార్యకలాపాలను గమనించాలి.యువతను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచేందుకు కుటుంబం,విద్యాసంస్థలు,పోలీస్ శాఖ,క్రీడా సంఘాలు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సెల్‌ఫోన్ వినియోగాన్ని పరిమితం చేసుకుని క్రీడలను జీవితంలో భాగంగా చేసుకుంటే యువత ఆరోగ్యవంతమైన,క్రమశిక్షణతో కూడిన భవిష్యత్తును నిర్మించుకోవచ్చని ఆయన సూచించారు.ఈ రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ పోటీల పరిశీలకులుగా తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనార్దన్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ పరిశీలకులుగా జిల్లా డివైఎస్ఓ హనుమంతు వ్యవహరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో సాఫ్ట్ బాల్ ఫెడరేషన్ ఇండియా




ఉపాధ్యక్షులు శోభన్ బాబు,సాఫ్ట్ బాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్,ఉపాధ్యక్షులు బి వేణుగోపాల్,సంయుక్త కార్యదర్శి నాగిరెడ్డి జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి కిరణ్ కుమార్,ఆర్గనైజింగ్ కార్యదర్శి బి వెంకటేష్,పిఈటిలు కిన్నెర పద్మ,నిట్టూరి సంతోష్ కుమార్,యాదగిరి, సీనియర్ క్రీడాకారులు జిశాన్,సాజన్,వెంకటేష్,కమల్, డానియల్,అంజని ప్రసాద్,నిఖిల్, శ్రీకర్,ప్రభాస్,శ్రీహర్ష,బూర్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### మొదటి రోజు జరిగిన మ్యాచ్ లు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఆదివారం జరిగిన పోటీలలో మంచిర్యాల జిల్లా జట్టు హనుమకొండ జట్టుపై 3-2తేడాతో విజయం సాధించి క్వాటర్ ఫైనల్స్ లోకి దూసుకెల్లింది.అదేవిధంగా ఈ పోటీలలో పెద్దపల్లిపై నిజామాబాద్,సిరిసిల్లపై కొత్తగూడెం,మహబూబాబాద్ పై హైదరాబాద్,నల్గొండపై జగిత్యాల,రంగారెడ్డి పై నిర్మల్,జనగామ పై సిద్దిపేట,మెదక్ పై వరంగల్ జట్లు గెలుపొందినట్లు నిర్వాహకులు తెలిపారు.

# రాజ్యాంగాన్ని గౌరవించా ...కేసీఆర్ అసెంబ్లీకి రావాలి

కాంగ్రెస్ అధికార ప్రతినిధి లోకేష్ యాదవ్

**నారాయణపేట సెప్టెంబర్ 11 :** రాజ్యాంగంపై విలువ ఇస్తే ప్రతిపక్ష నాయకుడు కే సి ఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించా లని లేకపోతే గెలిపించిన ప్రజలను అవమానించ డమే నని కాంగ్రెస్ నాయ కులుఅన్నారు. నారాయ ణపేట జిల్లా కేంద్రంలోని సివిఅర్ భవన్ లో శనివా రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధి కార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్,కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ డిసీసీ అధ్యక్షులు కుంభం.శివకుమార్ రెడ్డి,డీసీసీ అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి లు మాట్లాడుతూ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. స్పీకర్ పదవి ఒక వ్యక్తికి సంబం ధించినది కాదని,అది రాజ్యాంగబద్ధమైన అత్యు న్నత బాధ్యత అని అన్నా రు.దళిత నాయకుడికి స్పీకర్‌గా అవకాశం కల్పిం చడం ద్వారా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. అలాంటి పదవిని అవమా నించేలా మాట్లాడటం ప్రజాస్వామ్యానికే అవమానమని స్పష్టం చేశారు. ఏ పార్టీకి చెందిన నాయకుడైనా రాజ్యాంగ పదవులకు గౌరవం ఇవ్వా ల్సిందేననిఅన్నారు.బిఆర్ఎస్ యమ్మెల్సీ తాత మధును వెంటనే పదవి నుండి భర్తరఫ్ చేయాలని, మళ్ళీ పోటీ చేయకుండా అనర్హవుడిగా ప్రకటించాల ని డిమాండ్ చేశారు. మళ్ళీ భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని రాజకీయ పార్టీలు కలిసి కఠిన నిర్ణ యాలు తీసుకోవాలని, అవసరమైతే అన్ని రాజకీ య పార్టీలు తీర్మానం చేయాలని కోరారు.అసెంబ్లీ ప్రజా సమస్యలపై చర్చిం చేందుకు ఉన్న వేదిక అని, అక్కడికి వచ్చి ప్రశ్నిస్తే ప్రతి ప్రశ్నకు ప్రభుత్వం సమాధా నం చెప్పేందుకు సిద్ధంగా ఉందన్నారు. కేసీఆర్‌కు ఉన్న రాజకీయ అనుభ వాన్ని తెలంగాణ అభివృ ద్ధికి ఉపయోగించాలని సూచించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయ




కత్వంలో ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్య క్రమాలను ముందుకు తీసుకెళ్తోందన్నారు. "తెలం గాణ ప్రజలు మళ్లీ పాత పాలన కోరుకోవడం లేదు అభివృద్ధి, సంక్షేమం, ప్రజా పాలన కోరుకుంటున్నారు" అని స్పష్టం చేశారు. తెలంగాణను రాజకీయ కలహాలకు వేదికగా కాకుం డా అభివృద్ధి దిశగా నడి పించేందుకు కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నా రు.ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ శివారె డ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. సలీం, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్లు బండి. వేణుగోపాల్, సరఫ్ నాగరాజ్, జి. సుధాకర్, మండల, పట్టణ అధ్యక్షులు కోట్ల. రవీందర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, ఓబిసి జిల్లా అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎండి. గౌస్, బోయ శరణ ప్ప,శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్ రాజేష్ ఘాట్, మాజీ కౌన్సిలర్ ఆమిరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:10:సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

# మట్టి వినాయకుని పూజిద్దాం..పర్యావరణాన్ని కాపాడుదాం

- కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మట్టి వినాయకుల తయారీపై విద్యార్థులకు అవగాహన
- ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలతో నీటి కాలుష్యం.
- మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ
- పాఠశాల డైరెక్టర్ జయవర్ధన్ రెడ్డి.

**లోకల్ గైడ్/తాండూర్:** మట్టి వినాయకుని పూజించి.. పర్యావరణాన్ని కాపాడుకోవాలని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ ధ్యావరి జయవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు.వినాయక చవితి సందర్భంగా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు తాండూర్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం మట్టి వినాయకుల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా మట్టి వినాయకుల తయారీలో నైపుణ్యం కలిగిన కళాకారుడిని పాఠశాలకు ఆహ్వానించి, విద్యార్థులకు మట్టి విగ్రహాల తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా వివరించారు.కళాకారుడు మట్టిని సిద్ధం చేయడం నుంచి వినాయక విగ్రహాలను వివిధ ఆకృతుల్లో రూపొందించే వరకు ప్రతి దశను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా కార్యక్రమంలో పాల్గొని, స్వయంగా మట్టి వినాయకులను తయారు చేశారు. ఈ సందర్భంగాపాఠశాల చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ... ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందన్నారు. రసాయన రంగులు నీటిలో కలవడం వల్ల జలచరాలకు, పర్యావరణానికి హాని కలిగే ప్రమాదం ఉందని తెలిపారు. మట్టి వినాయకులను పూజించి నిమజ్జనం చేయడం ద్వారా పర్యావరణానికి హాని తక్కువగా ఉంటుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ పర్యావరణహితమైన మట్టి




వినాయకులను పూజించాలని సూచించారు.విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే పర్యావరణ పరిరక్షణపై బాధ్యతను పెంపొందించడంతో పాటు, వారి సృజనాత్మకతను వెలికితీయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అంతేకాకుండా మట్టి వినాయకుల తయారీ ద్వారా సంప్రదాయాలను కాపాడటంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని వివరించారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల మంగళహారతులు, భక్తిగీతాలు, నృత్యాలతో సందడి చేయడంతో పాఠశాల ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పాఠశాల డైరెక్టర్ జయవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ...గణపతి పూజా విశిష్టతను, వినాయక చవితి పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు, పర్యావరణహితమైన ఆలోచనలను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్.రమేష్ ఉపాధ్యాయులు పి చంద్రశేఖర్ రెడ్డి అనిల్ కుమార్, సునీత, ఉపాధ్యాయుల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రావణ మాస భజన కార్యక్రమం.

నెల రోజులుగా భక్తిశ్రద్ధలతో కొనసాగిన భజన కార్యక్రమం.



**నిర్మల్ : లోకల్ గైడ్ :** కుబీర్ మండలం పార్డి (బి) గ్రామంలో కొలువైన శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో నెల రోజులుగా భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న శ్రావణమాస భజన కార్యక్రమం శుక్రవారం ఘనంగా ముగిసింది. శ్రావణమాసం ప్రారంభం నుంచి ప్రతిరోజూ ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలు, కీర్తనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు, యువత, వృద్ధులు భక్తి పాటలు ఆలపిస్తూ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. నెల రోజుల పాటు భజన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన భక్తులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. శ్రావణమాస భజన సమాప్తి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంతో ఆలయ పరిసరాలు భక్తి వాతావరణంతో సందడిగా మారాయి.ఈ ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు పూజారి జంగం దత్తాత్రి, గోపు రాజేశ్వర్, శేరి భోజన్న చింతల రాజన్న, లింగంపల్లి నందు, బండి శంకర్, కుష్టపూర్ శంకర్, కొట్టె సాయినాథ్, గాంధారి సాయినాథ్, బ్యారపు రమేష్, దావుల శివ్వయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం చేసిన సర్పంచ్ బాసు నాయక్





**( లోకల్ గైడ్ కొత్తూర్ ) :** కొత్తూరు మండల్ సిద్దాపూర్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ ను షాద్నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే నిధులనుండి నిర్మించబడింది, ఈరోజు సిద్దాపూర్ గ్రామ సర్పంచ్ బాసు నాయక్ ఆధ్వర్యంలో ఎస్సీ కమిటీ హాల్ను ఓపెనింగ్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఉప సర్పంచ్ దొబ్బల యాదయ్య వార్డు మెంబర్స్ ఖయ్యూం ఖాన్, పిప్పల్లా గణేష్, కిషన్ నాయక్, బ్యాగరి మల్లేష ,వెంకట్ నాయక్, గుండమ్మని నరసింహ, కొత్తూరు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రాశుల జంగయ్య , గ్రామ పెద్దలు , ఎర్రోళ్ల జంగయ్య , పాషా, దొబ్బల పెద్ద మైసయ్య ,గుండమ్మని కుమార్, కమ్మరి జనార్ధన్ చారి, మోడీ మల్లేష్, దొబ్బల భీమయ్య , గ్రామ ప్రజలు పాల్గొన్నారు

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: అలకమర్రి రెంరెడ్డి




## కాంగ్రెస్ పార్టీ కొత్వాల్ గూడ 119 డివిజన్ నూతన అధ్యక్షులుగా బొబ్బిలి చంద్రశేఖర్ ముదిరాజ్ నియామకం

**బొబ్బిలి చంద్ర శేఖర్ కి నియామక పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**





**శంషాబాద్,ప్రతినిధి,(లోకల్ గైడ్ )సెప్టెంబర్12 :** గ్రేటర్ హైదరాబాద్ శంషాబాద్ జోన్ పరిధిలోని నీ రెండు డివిజన్లలో నూతన అధ్యక్షులను నియమించిన కాంగ్రెస్ పార్టీ శంషాబాద్ జోన్ పరిధిలోని 119కొత్వాలగూడ డివిజన్ అధ్యక్షుడిగా బొబ్బిలి చంద్రశేఖర్ ముదిరాజ్ ను నియమించారు,ఈ సందర్భంగా శనివారం రోజు నూతన అధ్యక్షుడికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి చేతుల మీదుగా కొత్వాల్ గూడ 119 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బొబ్బిలి చంద్రశేఖర్ ముదిరాజ్ కు నియమిస్తూ నియామక పత్రన్నీ అందజేశారు.తనపై ఎంతో నమ్మకంతో కొత్వాల్ గూడ 119 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తనను నియమించినందుకు టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి అందరికీ హృదయపూర్వక, కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని,అప్పగించిన బాధ్యతను గౌరవంగా స్వీకరిస్తూ కొత్వాల్ గూడ 119 డివిజన్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి, కార్యకర్తలందరినీ సమన్వయంతో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి అహర్నిశలు కృషి చేస్తాను. కార్యకర్తే పార్టీకి వెన్నెముక అనే స్ఫూర్తితో ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతాను. కొత్వాల్ గూడ 119 డివిజన్ కాంగ్రెస్ పార్టీని మరింత బలమైన శక్తిగా తీర్చిదిద్దడమే నా ప్రధాన లక్ష్యం.నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి, ఎమ్మెల్యేకి మరియు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం.

ప్రమాదంలో ఒకరి మృతి.



**శంషాబాద్ ప్రతినిధి,లోకల్ గైడ్ సెప్టెంబర్12.:** శంషాబాద్ పోలీస్ స్టేషన్ ఘురిధిలోని మదనపల్లి తాండ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఒకరు ఘటన స్థలంలోనే మృత్యువాతపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నేషన్ హైవే 44 పై అగర్వాల్ ఎస్టేట్ పాత మదనపల్లి తండా నుంచి సుమారు 200 మీటర్ల దూరంలో ఈ ప్రమాదం సంభవించింది. శనివారం న ఉదయం సుమారు 11:30 నుండి 11:40 ప్రాంతంలో సయ్యద్ జహీరుద్దీన్ అహ్మద్, వయస్సు 57 సంవత్సరాలు, మహిళా, శిశు సంక్షేమ శాఖ, షాద్‌నగర్‌లో ఉద్యోగిగా పనిచేస్తున్న వ్యక్తి మృతి చెందారు. ఆయన తన ఓలా స్కూటీ నంబర్ టీ 11 ఈ జెడ్ 0038పై తన నివాసం నుండి విధులకు షాద్‌నగర్ వైపు వెళ్తున్నారు.ఈ క్రమంలో వెనుక వైపు నుండి వచ్చిన గుర్తుతెలియని వాహనం అధిక వేగంతో, అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడుపుతూ స్కూటీని ఢీకొట్టినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. ఢీకొన్న ప్రభావంతో సయ్యద్ జహీరుద్దీన్ అహ్మద్ రోడ్డుపై పడిపోగా, తలకు శరీరంలోని ఇతర భాగాలకు తీవ్ర రక్తస్రావ గాయాలు కావడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. ఈ ఘటనపై శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనం, డ్రైవర్‌ను గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టారు. సమీపంలోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తూ వాహనాన్ని గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు.ఇమేరకు కేసు ధర్యాప్తులో ఉంది.

## పర్యావరణహితం అందరి అభిమతం

**మట్టితో బంధం.. భక్తితో రూపం**

**11 ఏళ్లుగా మట్టి గణపతుల పంపిణీలో గంప లక్ష్మయ్య ట్రస్ట్ సేవలు**




**కడ్తాల్, సెప్టెంబర్ 12 ( లోకల్ గైడ్):** పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా, ప్రజల్లో సామాజిక స్పృహ పెంపొందించేందుకు గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయం. ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో 11 సంవత్సరాలుగా మట్టి గణపతుల పంపిణీ నిర్విరామంగా కొనసాగుతోంది. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ ఆర్యవైశ్య సంఘం మరియు గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం కడ్తాల్ పట్టణంలోని మిల్క్ చిల్లింగ్ సెంటర్ వద్ద మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. వేద పండితులు శ్రీధర్ పంతులు, మూర్తి గార్ల ఆశీర్వచనాలు, పూజల అనంతరం సుమారు లి2000 మట్టి గణపతి ప్రతిమలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ... "మట్టి గణపతులను పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం" అనే నినాదంతో ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఓపి) విగ్రహాల వల్ల చెరువులు, కుంటలు కలుషితమవుతున్నాయని, మట్టి వినాయకులను నిమజ్జనం చేస్తే తిరిగి మట్టిలో కలిసిపోయి పర్యావరణానికి ఎటువంటి హాని జరగదని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, రసాయనాలు లేని మట్టి గణపతులనే పూజించి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. గంప లక్ష్మయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో చేసిన సేవలను పలువురు కొనియాడారు. ట్రస్ట్ చైర్మన్, కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బి. రామకృష్ణ, ట్రెజరర్ కర్ణాకర్, పొలిటికల్ అధ్యక్షుడు అర్థం రవికుమార్, యువజన సంఘం అధ్యక్షుడు వీరేంద్ర గుప్తా, జిల్లా ఉపాధ్యక్షుడు అర్థం వాసుదేవులు, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి, కౌన్సిలర్ ఎనుముల రమేష్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు అమృతం పాండు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె. గోపీనాథ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాలపల్లి పరమేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కడారి రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, నాయకులు జోగు వీరయ్య, మహేష్ యాదవ్, హెచ్ఆర్ మహేష్, న్యాయవాది సంతోష్, మహేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం ప్రకృతిని కాపాడుకుందాం

**కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి**



**లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** కేశంపేట: వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని కేశంపేట మాజీ జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి సూచించారు. గణపతిని భక్తితో పూజించడంతోపాటు ప్రకృతిని కాపాడే విధంగా పండుగను నిర్వహించుకోవాలని ఆమె కోరారు. పర్యావరణానికి హాని కలిగించని మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి కాలుష్యాన్ని తగ్గించేలా ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. భక్తి సాంప్రదాయాలతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ గణేష్ ఉత్సవాలను ఆనందంగా జరుపుకోవాలని విశాల శ్రావణ్ రెడ్డి ఆకాంక్షించారు.

# రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పడమటి శ్రీధర్ రెడ్డి



**రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ):** రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పడమటి శ్రీధర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన నివాసంలో శ్రీధర్ రెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.నూతనంగా నియమితులైన డివిజన్ అధ్యక్షుడు పడమటి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పీసీసీ, డీసీసీ అధ్యక్షలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదురి ప్రభాకర్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి, రగడంపల్లి శ్రావణ్ కుమార్, శ్రీకాంత్ ముదిరాజ్, దాసరి రమేష్, శ్రీనివాస్ యాదవ్, షేక్ సిరాజ్, రాపోలు సత్తయ్య, బద్దం శ్రీధర్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ నిర్వాహకులకు అవగాహన కార్యక్రమం.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గణేష్ ఉత్సవాలను నిర్వహించనున్న నిర్వాహకులందరికీ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి గణేష్ ఉత్సవ నిర్వాహకులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు.గణేష్ ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించాలని సూచించారు.ఉత్సవాల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకుండా, పోలీస్ శాఖ సూచనలు , నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని నిర్వాహకులకు డీఎస్పీ కె శివరాం రెడ్డి స్పష్టంగా తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను సజావుగా నిర్వహించేందుకు పోలీస్ శాఖకు నిర్వాహకులు సహకరించాలని కోరారు. అలాగే శాంతి భద్రతలు మరియు ప్రజా క్రమాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

## పత్తికుంట చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ):** రాజేంద్రనగర్ పరిధిలోని పత్తికుంట చెరువు వద్ద జరుగుతున్న ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ జీ హెచ్ ఎం సి రాజేంద్ర నగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఏసీపీ శ్రీనివాస్ ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. పత్తి కుంట వద్ద జరిగే నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనం సాఫీగా జరిగేలా చెరువు వద్ద ఏర్పాటు విద్యుత్ దీపాలు (లైటింగ్), బారికేడ్ల సదుపాయాలను అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బల్దియా, పోలీస్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశించారు. ముఖ్యంగా పారిశుధ్య పనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. భారీ సంఖ్యలో విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగిన భద్రతా చర్యలు, గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వివిధ శాఖల సిబ్బంది మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల , నిమజ్జన ఏర్పాట్లపై అన్ని శాఖల సమన్వయంతో పరిశీలన



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** రానున్న గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకుని నల్గొండ పట్టణంలో చేపట్టిన ఏర్పాట్లను పోలీస్, మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ, విద్యుత్, ఆర్అండ్‌బీ, వైద్య, అగ్నిమాపక తదితర శాఖల అధికారులతో కలిసి నల్గొండ డిఎస్పీ శివరాం రెడ్డి పరిశీలించారు.నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా, సజావుగా జరిగేలా నిమజ్జన మార్గం, ట్రాఫిక్ నియంత్రణ, రహదారులు, విద్యుత్ సౌకర్యాలు, పారిశుద్ధ్యం, తాగునీరు, వైద్య సదుపాయాలు, బందోబస్తు ఇతర భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.గణేష్ ఉత్సవ నిర్వాహకులు, ప్రజలు అన్ని శాఖలకు సహకరిస్తూ శాంతియుతంగా , భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులు కోరారు.

## ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవనానికి నేడు భూమిపూజ




**మిడ్జిల్, సెప్టెంబర్ 12(లోకల్ గైడ్ ) :** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభకు ప్రభుత్వం కేటాయించిన హైదరాబాద్ ఉప్పల్ భగాయత్ స్థలంలో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన సముదాయం నిర్మాణానికి ఆదివారం భూమిపూజ మహోత్సవం నిర్వహించనున్నట్లు మిడ్జిల్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎన్నం సత్యనారాయణ గుప్త తెలిపారు. ఉదయం 8 గంటలకు భూమిపూజతో పాటు శ్రీనివాస కల్యాణం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఉదయం 10.30 గంటలకు ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని, పలువురు మంత్రులు, ఆర్యవైశ్య ప్రముఖులు, రాజకీయ నాయకులు పాల్గొననున్నారని సత్యనారాయణ గుప్త తెలిపారు. ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బైరంపల్లిలో బీఆర్ఎస్‌కు బలం

**కాంగ్రెస్‌కు చెందిన ఐదుగురు నాయకులు గులాబీ గూటికి..**

**కండువాలు కప్పి ఆహ్వానించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి**



**మిడ్జిల్, సెప్టెంబర్ 12(లోకల్ గైడ్ ) :** మిడ్జిల్ మండలం బైరంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి రాజకీయ బలం చేకూరింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన బందారు పెద్ద ఎల్లయ్య, లకుమల నరేష్, కొర్నె శ్రీశైలం, గొడుగు వెంకటేష్, పోలె శివ బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పనిచేస్తోందన్నారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం కల్పిస్తూ, వారి సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్ ముదిరాజ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ కాడయ్య, బీఆర్ఎస్ నాయకులు వెంకటయ్య ముదిరాజ్, వెంకటయ్యగౌడ్, యాదయ్యగౌడ్, మల్లేష్, కృష్ణ ప్రసాద్, నారాయణ, భాగం రాములు, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) సెప్టెంబర్ 12 :** జోగులాంబ గద్వాల జిల్లా : అలంపూర్ కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ నీయులు శ్రీ ఆర్.వి.ఎస్.ఎస్. మిధున్ తేజ, జూనియర్ సివిల్ జడ్జి, అలంపూర్,-శ్రీ శ్రీ కార్తిక్ రాజ్, అలంపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ జి. శ్రీనివాసులు, అలంపూర్ ఎస్ఐ, రాజోలి ఎస్ఐ, మానోపాడ్ ఎస్ఐ, ఉండవెల్లి ఎస్ఐలు, న్యాయవాదులు, పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. అలంపూర్ మండల న్యాయ సేవా కమిటీ సిబ్బంది ఎస్. జహంగీర్ హుస్సేన్, సాయి తేజ, పరశురాం కార్యక్రమంలో పాల్గొని లోక్ అదాలత్ నిర్వహణలో సహకరించారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 2,874 కేసులు పరిష్కారానికి పరిశీలించబడ్డాయి. కేసులను సత్వరంగా, సౌహార్దపూర్వకంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఒక సమర్థవంతమైన వేదిక అని న్యాయమూర్తి తెలిపారు. ప్రజలు కోర్టు వివాదాలను రాజీ ద్వారా పరిష్కరించుకొని సమయం, ఖర్చును ఆదా చేసుకోవాలని సూచించారు.

## శ్రీహరిరావు ప్రత్యేక చొరవతో సరస్వతి కాలువకు నీటి విడుదల



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 12(నిర్మల్) :** నిర్మల్: నిర్మల్ నియోజకవర్గంలోని సోన్, లక్ష్మణచాందా, మామడ మండలాల రైతుల సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు సరస్వతి కాలువకు ఆదివారం ఉదయం నీటిని విడుదల చేయనున్నట్లు నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్‌రెడ్డి తెలిపారు. శనివారం నిర్మల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా మూడు మండలాల్లో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని భీమ్‌రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు, ప్రజాప్రతినిధులు నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కూచాడి శ్రీహరి రావును కలిసి సరస్వతి కాలువకు నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారని చెప్పారు. రైతుల సమస్యను గుర్తించిన శ్రీహరిరావు ప్రత్యేక చొరవ తీసుకుని ఈ విషయాన్ని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారని, అనంతరం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కూడా విజ్ఞప్తి చేశారని భీమ్‌రెడ్డి తెలిపారు. శ్రీహరిరావు విజ్ఞప్తిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులతో చర్చించి ఆదివారం ఉదయం సరస్వతి కాలువకు నీటిని విడుదల చేయడానికి ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. శ్రీహరిరావు ప్రత్యేక చొరవతో నీటి విడుదలకు మార్గం సుగమం కావడంతో మూడు మండలాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సోన్, లక్ష్మణచాందా, మామడ మండలాల్లో సుమారు 20 వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతున్నాయని, ఈ నీటి విడుదలతో ఆయా ప్రాంతాల రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని భీమ్‌రెడ్డి అన్నారు. నీటిని వారాబందీ పద్ధతిలో విడుదల చేయనున్నందున రైతులు సమన్వయంతో నీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆత్మ చైర్మన్ కొంద్రు రామ్‌రెడ్డి, గండి రామన్న , దత్తసాయి ఆలయ చైర్మన్ కొట్టె శేఖర్, లక్ష్మణచాందా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నరేశ్‌రెడ్డి, మామడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్ , బాపయ్య, ప్రతాప్ రెడ్డి , గంగారెడ్డి కలగిరి తదితరులు పాల్గొన్నారు.

## ట్విన్ టవర్స్‌పై ఉగ్రదాడికి 25 ఏళ్లు.. భారత ప్రధాని మోదీ ఏమన్నారంటే



9/11 ఉగ్రవాద దాడుల 25వ వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ మృతులకు నివాళు లర్పించారు. ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదం సృష్టించిన విలయాన్ని ప్రస్తావించారు. దశాబ్దాలుగా సరిహద్దు ఉగ్రవాద బాధితురాలిగా ఉన్నప్పటికీ, భారత్ ఉగ్రవాదంపై పోరాటంలో దృఢంగా నిలిచిందని మోదీ స్పష్టం చేశారు. ఉగ్రవాద నిరోధక సామర్థ్యాలను బలోపేతం చేయడానికి భారత్ కట్టుబడి ఉందని తెలిపారు.అమెరికాలో 2001 సెప్టెంబర్ 11న జరిగిన భయానక ఉగ్రవాద దాడులకు నేటితో 25 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 9/11 దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించారు. బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదం లెక్కలేనన్ని ప్రాణాలను బలిగొందని పేర్కొన్నారు. భారత్ దశాబ్దాలుగా సరిహద్దు ఉగ్రవాదానికి బాధితురాలిగా ఉంటూనే, ఉగ్రవాదంపై పోరాటంలో దృఢంగా నిలిచిందని ప్రధాని మోదీ అన్నారు. ఉగ్రవాద ముప్పు కొనసాగుతున్నప్పటికీ, అన్ని రూపాల్లోని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశ సంకల్పం ఏమాత్రం తగ్గలేదని స్పష్టం చేశారు. ఉగ్రవాద నిరోధక సామర్థ్యాలను మరింత బలోపేతం చేయడానికి భారత్ కట్టుబడి ఉందని తెలిపారు. 2014లో తాను సందర్శించిన 9/11 స్మారక, మ్యూజియంకు సంబంధించిన చిత్రాలను కూడా ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఇక 2001 సెప్టెంబర్ 11న అల్‌ఖైదాకు చెందిన 19 మంది ఉగ్రవాదులు నాలుగు వాణిజ్య విమానాలను హైజాక్ చేశారు. రెండు విమానాలు న్యూయార్క్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ ట్విన్ టవర్స్‌ను ఢీకొట్టడంతో భవనాలు కూలిపోయాయి. మరో విమానం వర్జీనియాలోని పెంటగాన్‌ను ఢీకొట్టింది. నాలుగో విమానం ప్రయాణికుల ప్రతిఘటనతో పెన్సిల్వేనియాలో కూలిపోయింది. ఈ దాడుల్లో దాదాపు 3,000 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడులకు ప్రధాన సూత్రధారిగా ఒసామా బిన్ లాడెన్‌ను అమెరికా గుర్తించింది. 2011లో పాకిస్థాన్‌లోని అబోటాబాద్‌లో అమెరికా ఆపరేషన్‌లో అతడు హతమయ్యాడు.

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక




# ఒంటరితనం చిదిమేసిన జీవితం..

# నిశ్శబ్దంగా నిష్క్రమించిన నరేందర్

**భార్య దూరం.. తల్లి మృతి.. నాలుగు గోడల మధ్య విషాదాంతం**

**నాలుగు రోజుల తర్వాత వెలుగులోకి వచ్చిన మృతదేహం**



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) సెప్టెంబర్ 12 :** గద్వాల:ఒంటరితనం ఓ నిండు జీవితాన్ని చిదిమేసింది. ఆపదలో అండగా నిలిచే వారు లేక, అనారోగ్యంతో ఇంట్లోనే మృతి చెందిన వ్యక్తి మృతదేహం నాలుగు రోజుల తర్వాత వెలుగులోకి వచ్చింది. గద్వాల పట్టణానికి చెందిన తెలుగు నరేందర్ (38) విషాదాంతమిది. నరేందర్ ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ సాధారణ జీవితం సాగించేవాడు.అయితే అనివార్య కారణాలతో భార్య దూరమై విడాకులు తీసుకోవాల్సి రావడం అతని మనసును తీవ్రంగా కలచివేసింది.తనకు అండగా ఉన్న తల్లి కూడా ఇటీవల మృతి చెందడంతో మరింత ఒంటరిగా మారాడు. 'నాకంటూ ఎవరూ లేరు' అనే భావనతో తీవ్ర నిరాశకు లోనై మద్యానికి బానిసయ్యాడని స్థానికులు తెలిపారు.అనారోగ్యంతో ఇంట్లోనే మృతి చెందినా.. విషయం వెంటనే ఎవరికీ తెలియలేదు. చివరి క్షణాల్లో కనీసం మంచినీళ్లు అందించే వారు కూడా లేకపోయారు. నాలుగు రోజుల తర్వాత మృతదేహం నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.సమాచారం అందుకున్న గద్వాల టౌన్ ఎస్ఐ కళ్యాణ్‌కుమార్, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఒకప్పుడు అందరిలాగే జీవించిన ఓ మనిషి.. చివరికి ఎవరికీ తెలియకుండా నిశ్శబ్దంగా నిష్క్రమించడం స్థానికులను కలచివేసింది. ఆర్థిక సాయం కంటే కొన్ని సందర్భాల్లో 'నేనున్నాను' అనే భరోసానే మనిషికి గొప్ప అండ. చుట్టూ ఉన్న ఒంటరి మనుషులను పలకరించి, వారి బాధను వినాల్సిన బాధ్యత సమాజంపై ఉందనే విషయాన్ని ఈ ఘటన గుర్తుచేస్తోంది.

# షీ జిన్‌పింగ్ బాడీ లాంగ్వేజ్‌పై ఆసక్తికర చర్చ..

# భారత్‌తో సంబంధాలపై కీలక సంకేతాలా



బ్రిక్స్ సదస్సులో షీ జిన్‌పింగ్ బాడీ లాంగ్వేజ్‌పై ఆసక్తికర చర్చ జరుగుతోంది. భారత్‌తో సంబంధాలను మెరుగుపరుచుకోవడానికి చైనా సానుకూల సంకేతాలు ఇస్తుందా అని నిపుణులు విశ్లేషిస్తున్నారు. వ్యాపార ప్రతినిధుల ఉనికి, చైనా మీడియా ధోరణి మార్పు దీనికి ఉదాహరణ. మోడీ–షీ భేటీ సరిహద్దు సమస్యలు, వాణిజ్య సంబంధాలపై స్పష్టతనిస్తుందని అందరూ ఆశిస్తున్నారు.న్యూఢిల్లీ: 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం నేపథ్యంలో ప్రపంచ దేశాల దృష్టి ఢిల్లీపై కేంద్రీకృతమైంది. ఈ సదస్సులో పాల్గొనేందుకు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సహా పలువురు ప్రపంచ నాయకులు భారత్‌కు చేరుకున్నారు. ముఖ్యంగా షీ జిన్‌పింగ్ భారత పర్యటనకు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. సరిహద్దు వివాదం కారణంగా గత కొన్నేళ్లుగా భారత్––చైనా సంబంధాల్లో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో.. ప్రధాని నరేంద్ర మోదీతో షీ జిన్‌పింగ్ ద్వైపాక్షిక భేటీపై ఆసక్తి నెలకొంది. ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న షీ జిన్‌పింగ్‌కు కేంద్ర సహాయ మంత్రి జితిన్ ప్రసాద స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చోటుచేసుకున్న ఓ ఆసక్తికర దృశ్యం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. షీ జిన్‌పింగ్ కొంతసేపు జితిన్ ప్రసాదతో మాట్లాడటం కనిపించింది. ఈ వ్యవహారాన్ని కొందరు నిపుణులు చైనా నుంచి వస్తున్న సానుకూల సంకేతంగా విశ్లేషిస్తున్నారు.

షీ బాడీ లాంగ్వేజ్ ఏం చెబుతోంది?

మాజీ దౌత్యవేత్త సుశీల్ సింఘాల్ అభిప్రాయం ప్రకారం.. షీ జిన్‌పింగ్ భారత పర్యటన సందర్భంగా సానుకూలమైన వాతావరణాన్ని ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. చైనా నాయకత్వం నుంచి వచ్చే చిన్న చిన్న సంకేతాలు కూడా దౌత్యపరంగా ప్రాధాన్యత కలిగి ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల చైనా మీడియా, ముఖ్యంగా గ్లోబల్ టైమ్స్, భారత్‌పై గతంతో పోలిస్తే సానుకూల ధోరణిలో కథనాలను ప్రచురించడం కూడా గమనించాల్సిన అంశమని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీ వాతావరణం, భారత్‌పై సానుకూల వ్యాఖ్యలు వంటి పరిణామాలను కూడా సంబంధాల మెరుగుదలకు సంకేతాలుగా ఆయన అభివర్ణించారు.

వ్యాపార ప్రతినిధుల బృందంపైనా దృష్టి

షీ జిన్‌పింగ్ వెంట వచ్చిన ప్రతినిధి బృందంలో వ్యాపార ప్రతినిధులకు కూడా స్థానం ఉండటం ఆసక్తిని పెంచుతోంది. భారత్‌తో ఆర్థిక, వాణిజ్య సంబంధాలను మెరుగుపరుచుకోవాలనే చైనా ఆసక్తికి ఇది సంకేతం కావచ్చని నిపుణులు భావిస్తున్నారు. అయితే భారత్ మాత్రం గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తగా ముందుకు సాగుతోందని విశ్లేషణలు చెబుతున్నాయి. సరిహద్దు సమస్యతో పాటు వాణిజ్యం, భద్రత, ద్వైపాక్షిక సంబంధాలకు సంబంధించిన పలు అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

మోదీ––షీ భేటీపై ఉత్కంఠ

ఇప్పుడు అందరి దృష్టి ప్రధాని మోదీ––షీ జిన్‌పింగ్ ద్వైపాక్షిక సమావేశంపైనే ఉంది. ఈ భేటీలో సరిహద్దు అంశంతో పాటు భారత్––చైనా సంబంధాలను సాధారణ స్థితికి తీసుకురావడం, వాణిజ్యం, పెట్టుబడులు వంటి అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. చిన్న చిన్న దౌత్య సంకేతాలు సానుకూలంగా కనిపిస్తున్నప్పటికీ.. భారత్––చైనా సంబంధాల్లో వాస్తవిక మార్పు ఎంతవరకు వస్తుందనేది మాత్రం మోదీ––షీ భేటీ తర్వాతే స్పష్టమయ్యే అవకాశం ఉంది.

**ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ ఆధిపత్యం: జీ7పై పుతిన్ వ్యంగ్యాస్త్రాలు..**

# అమెరికా ఆంక్షలపై ఘాటు వ్యాఖ్యలు



ఢిల్లీలో బ్రిక్స్ వేదికగా పుతిన్ జీ7పై తీవ్ర విమర్శలు చేశారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ దేశాల వాటా 40% అని, వాటి ప్రాధాన్యత పెరుగుతోందని పుతిన్ అన్నారు. ప్రపంచం పరివర్తన దశలో ఉందని, అమెరికా ఆంక్షలు ఆర్థిక వ్యవస్థలపై ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. రష్యా ఎవరికీ వ్యతిరేకం కాదని, కేవలం వ్యాపార దౌత్యాన్ని విస్తరిస్తుందని స్పష్టం చేశారు.న్యూఢిల్లీ: బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్ లీడర్స్ సెషన్‌లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ జీ7 దేశాలపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ దేశాల ప్రాధాన్యత వేగంగా పెరుగుతోందని పేర్కొన్నారు. ప్రపంచ జనాభాలో దాదాపు సగం బ్రిక్స్ దేశాల్లోనే ఉందని, ఈ దేశాల మార్కెట్లు భారీగా ఉన్నాయని పుతిన్ అన్నారు. "వారు తమను తాము జీ7 అని ఎందుకు పిలుచుకుంటారో నాకు తెలియదు. మా వాటా 40 శాతం కాగా.. వారి వాటా తక్కువ" అని వ్యాఖ్యానించారు. ప్రపంచ వాణిజ్యంలోనూ బ్రిక్స్ దేశాల పాత్ర గణనీయంగా పెరుగుతోందన్నారు.

ప్రపంచం పరివర్తన దశలో ఉంది: పుతిన్

ప్రపంచం ప్రస్తుతం వేగవంతమైన మార్పుల దశలో ఉందని రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. కొత్త వృద్ధి కేంద్రాలు, భారీ పట్టణీకరణ, పెద్ద కంపెనీల ఆవిర్భావం వంటి పరిణామాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మార్చుతున్నాయని పేర్కొన్నారు. మానవాళి శ్రేయస్సు కోసం ఈ మార్పులకు అనుగుణంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.

అమెరికా ఆంక్షలపై విమర్శలు

అమెరికా విధిస్తున్న ఆంక్షలు, ద్వితీయ ఆంక్షలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయని పుతిన్ విమర్శించారు. ఆంక్షలకు గురైన కొన్ని దేశాల్లో పారిశ్రామిక రంగం, ఆర్థిక వ్యవస్థలు క్షీణిస్తున్నాయని చెప్పారు. ఈ విషయాన్ని ఆయా దేశాల గణాంకాల ఆధారంగానే చెబుతున్నానని పేర్కొన్నారు. రష్యా అణుశక్తి రంగం ప్రపంచంలోనే అతిపెద్దదని చెబుతూ.. అంతర్జాతీయ మార్కెట్లలో పోటీ తీవ్రంగా ఉందన్నారు. రష్యా సంస్థలు కూడా ప్రపంచ పోటీలో నిలబడేందుకు నిరంతరం కృషి చేస్తున్నాయని తెలిపారు.

"మేము ఎవరికీ వ్యతిరేకం కాదు": పుతిన్

రష్యా ఏ దేశానికీ వ్యతిరేకంగా పనిచేయడం లేదని వ్లాదిమిర్ పుతిన్ స్పష్టం చేశారు. తమ దేశ ప్రయోజనాల కోసం వ్యాపార దౌత్యాన్ని ఉపయోగిస్తూ ప్రపంచ దేశాలతో భాగస్వామ్యాలను పెంచుకోవడమే లక్ష్యమన్నారు. బ్రిక్స్ అంతర్జాతీయ వాణిజ్యాన్ని ప్రోత్సహించే మంచి వేదికగా మారుతోందని, సభ్య దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, వ్యాపార భాగస్వామ్యాలను మరింత విస్తరించేందుకు ఇది ఉపయోగపడుతుందని పుతిన్ పేర్కొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**పెండింగ్ నోటీసుల డెలివరీ, హియరింగ్‌లు, దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**

**రోజువారీ లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 12 :** జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ా×=) ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న నోటీసుల డెలివరీ, హియరింగ్‌లు, దరఖాస్తులు, ఫారాల డిస్పోజల్‌లో ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసేందుకు అధికారులు రోజువారీ కార్యాచరణ ప్రణాళికతో పనిచేయాలని స్పష్టం చేశారు. శనివారం తహసీల్దార్లు, సహాయ ఓటరు నమోదు అధికారులు (ాజు=ా), సంబంధిత అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ా×= ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల పరిధిలో మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న నోటీసుల డెలివరీ, హియరింగ్‌లు, దరఖాస్తుల పరిష్కారం, ఫారాల డిస్పోజల్ తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ అర్బన్ మండలంలో ఏఈఆర్వో పరిధిలో సుమారు 26 వేల నోటీసులు డెలివరీకి పెండింగ్‌లో ఉండగా, ఇప్పటివరకు సుమారు 600 హియరింగ్‌లు మాత్రమే పూర్తికావడంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్ నోటీసుల డెలివరీతో పాటు హియరింగ్‌లు, దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. బోథ్ మండలంతో పాటు నియోజకవర్గంలోని ఇతర మండలాల్లోనూ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రక్రియకు నవంబర్ 5వ తేదీ తుది గడువు ఉన్నందున, అందుబాటులో ఉన్న పనిదినాలను దృష్టిలో ఉంచుకుని ప్రతిరోజూ నిర్దేశిత లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు ప్రతి రోజూ కనీసం 900 నోటీసులు, దరఖాస్తుల ప్రక్రియను పూర్తి చేసేలా మండలాల వారీగా కార్యాచరణ రూపొందించుకోవాలని తహసీల్దార్లను ఆదేశించారు. రోజువారీ పురోగతిని ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పెండింగ్‌లో ఉన్న నోటీసులను సంబంధిత ఓటర్లకు వంద శాతం అందజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నోటీసుల డెలివరీ అనంతరం హియరింగ్‌లను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, సంబంధిత ఫారాలను వెంటనే డిస్పోజ్ చేయాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఫస్ట్ డాక్యుమెంట్, సపోర్టింగ్ డాక్యుమెంట్లతో పాటు 1987కు ముందు, 2002కు ముందు, 2004 తర్వాత కాలానికి సంబంధించిన పత్రాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన పత్రాలను నిబంధనల మేరకు రిటర్నింగ్ అధికారికి పంపాలని, పత్రాల పరిశీలనలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదుకు సంబంధించిన ఫారం-6, తొలగింపులు, అభ్యంతరాలకు సంబంధించిన ఫారం-7, సవరణలకు సంబంధించిన ఫారం-8 దరఖాస్తులు క్షేత్రస్థాయి నుంచి సంబంధిత కార్యాలయాలకు సకాలంలో చేరేలా బీఎల్‌వోలు, ఏఈఆర్వోలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అందిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిబంధనల ప్రకారం వెంటనే పరిశీలించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా రూపకల్పన అత్యంత కీలకమైన ప్రక్రియ అని కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా, అనర్హులైన పేర్లను నిబంధనల ప్రకారం తొలగించేలా పారదర్శకంగా చర్యలు చేపట్టాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా, నిర్దేశిత లక్ష్యాలను ప్రతిరోజూ సాధిస్తూ ా×= ప్రక్రియను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ జూమ్ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీవో జగదీశ్వర్ రావు, రెవెన్యూ అధికారులు, తహసీల్దార్లు, ఏఈఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం పూర్తి చేయాలి...

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**జిల్లాలో అత్యాధునిక సదుపాయాలతో ఐదు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం**

**వచ్చే విద్యా సంవత్సరం నుంచి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు అందుబాటులో ఉండాలి**

**విద్యతో పాటు క్రీడలు, సాంకేతిక విద్యకు అనుగుణంగా అన్ని వసతుల కల్పన**

**మధిర నియోజకవర్గం లక్ష్మీపురంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, లచ్చగూడెంలో నూతనంగా నిర్మించే నర్సింగ్ కాలేజ్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం, సెప్టెంబరు- 12: లోకల్ గైడ్: :** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకులాల పనులను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. మధిర నియోజకవర్గం పరిధిలోని బోనకల్ మండలం లక్ష్మీపురంలో కొనసాగుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను శనివారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. స్కూల్ నిర్మాణంలో హాస్టల్స్ భవనాలు, అకడమిక్ బ్లాక్‌లు, డార్మెటరీ భవనం, వంటగది, భోజనశాల, ప్రధాన నివాస గృహం, క్వార్టర్స్ నిర్మాణ ప్రాంతాలను కాలినడకన పరిశీలిస్తూ భవనాల పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రతి పనిని సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నియోజక వర్గానికి ఒకటి చొప్పున జిల్లాలో ఐదు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఒక్కో ఇంటిగ్రేటెడ్ గురుకులాన్ని రూ.200 కోట్ల నిధులతో 25 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రభుత్వం నిర్మిస్తున్నదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ విద్యార్థులు చిన్ననాటి నుంచే ఒకే కుటుంబంలా కలిసి చదువుకునేలా ఈ పాఠశాలల నిర్మాణ పనులు మమ్మురంగా జరుగుతున్నాయని తెలిపారు. అందులో భాగంగానే మధిర నియోజక వర్గానికి సంబంధించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి అగ్రిమెంట్ ప్రకారం స్కూల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ఏర్పాటు చేస్తోందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంకేతిక నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసంలోనూ రాణించేలా అత్యాధునిక మౌళిక వసతులతో ఈ విద్యాసంస్థలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించి భవనాల అన్ని నిర్మాణాలను నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా హాస్టళ్లు, అకడమిక్ బ్లాకులు, అంతర్గత రహదారులు, ఇతర మౌళిక సదుపాయాల పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాన్ని పూర్తిచేసి సంబంధిత శాఖకు అప్పగించాలని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా అన్ని పనులను సమయానికి పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.పాఠశాల ఆవరణలో విద్యార్థుల రాకపోకలకు అనువుగా లింక్ రోడ్లు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, త్రాగునీరు, విద్యుత్, పచ్చదనం వంటి మౌళిక వసతులను సమగ్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రణాళికాబద్ధంగా అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు.నిర్మాణ సంస్థలు, ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతిరోజూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ, నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం చింతకాని మండలంలోని లచ్చగూడెంలో రూ.29 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట బోనకల్ తహసీల్దారు, విద్యశాఖ ఇంజనీరింగ్ అధికారి బుగ్గయ్య, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ఉత్తమ వైద్య సేవలు అందించాలి...

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు కృషి చేయాలి**

**సిరిపురంలో జూనియర్ కాలేజ్ ఐటిఐ, ఏఐటీసీ సెంటర్ నిర్మాణ పనులపై అధికారులకు దిశానిర్దేశం**

**మధిర జూనియర్, డిగ్రీ కాలేజీ భవనాల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి**

**మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసి, నియోజకవర్గం లోని వివిధ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, మధిర, సెప్టెంబరు – 12: లోకల్ గైడ్:** ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి రోగికి సకాలంలో నాణ్యమైన, వైద్య సేవలు అందేలా అధికారులు, వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శనివారం మధిర పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది హాజరు, ఓపీ సేవలు, ల్యాబ్ పరీక్షలు, ఔషధాల లభ్యత, వార్డుల నిర్వహణ, రోగుల నమోదు విధానం, పారిశుద్ధ్య నిర్వహణ, పరిశుభ్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులు, బందువులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే ప్రతి ఒక్కరికి నాణ్యమైన, ఉచిత వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపై పూర్తి విశ్వాసంతో సేవలు పొందేలా వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. రోగులకి సకల సౌకర్యాలు ఉండాలని మధిర హాస్పిటల్లో అన్ని వైద్య సేవలు దొరుకుతాయనే విశ్వాసాన్ని నమ్మకాన్ని మధిర ప్రజలకే కాకుండా చుట్టుపక్కల నియోజకవర్గం ప్రజలకి కల్గించాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య సదుపాయాలు, ఇతర మౌలిక వసతులు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. అత్యవసర మెడిసిన్ తో పాటు సాధారణంగా వినియోగించే అన్ని రకాల ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా పటిష్టమైన నిల్వల నిర్వహణ చేపట్టాలని సూచించారు. మందుల కొరత కారణంగా ఒక్క రోగి కూడా ఇబ్బంది పడకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన స్టాక్‌ను నిర్వహించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఎక్కువగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలపైనే ఆధారపడుతున్న నేపథ్యంలో, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అన్ని రకాల నాణ్యమైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ తెలిపారు. ఆ లక్ష్య సాధనలో ప్రతి వైద్యుడు, ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. వాతావరణం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధులు, దోమల ద్వారా వ్యాపించే జ్వరాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల్లో పరిశుభ్రతపై విస్తృత అవగాహన కల్పించడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకు ముందు మధిర మండలం కేంద్రంలో నూతనంగా మూడు కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కాలేజ్, నాలుగు కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ అదనపు భవనం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మధిర మండలంలోని సిరిపురం గ్రామంలో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం నిర్మాణ పనులు, అలాగే ఐటిఐ భవనం, ఏఐటీసీ సెంటర్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యత తో పూర్తి చేయాలని, సమస్యలుంటే పై అధికారుల దృష్టికి తేవాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో పూర్తి సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు, విద్యశాఖ ఇంజనీరింగ్ అధికారి బుగ్గయ్య, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.



RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com



## బ్రిక్స్ ప్రారంభోపన్యాసంలో మోదీ కీలక వ్యాఖ్యలు



ఢిల్లీ: బ్రిక్స్ సదస్సులో తీసుకునే నిర్ణయాల అమలు కోసం ఒక ప్రత్యేక యంత్రాంగాన్నే ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ అన్నారు. ఢిల్లీలో భరతమండపం వేదికగా జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో మోదీ ప్రారంభోపన్యాసం చేశారు. వచ్చే 20ఏళ్ల కాలానికి అవసరమైన ఎజెండాను రూపొందించాల్సిన అవసరం ఉందని నిర్ణీత గడువులోగా నిర్ణయాల అమలు కోసం వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. మోదీ మాట్లాడుతూ.. "ప్రస్తుతం గ్లోబల్ సౌత్ అనేక సమస్యలను ఎదుర్కొంటుందని ప్రజల మేలు కోసం దేశాలన్నీ కలిసి పని చేయాల్సి ఉంది ప్రపంచ పరిపాలన మరింత మెరుగుపడాల్సి ఉంది. పరస్పరం గౌరవం, ఏకాభిప్రాయంతో ముందుకు వెళ్తున్నాం" అని మోదీ అన్నారు. అయితే అంతకుముందు ప్రధాని మోదీ అబూదాబి యువరాజు మహమ్మద్ బిన్ జాయద్ అలీ నహియాన్‌తో హైదరాబాద్ హౌస్‌లో సమావేశమయ్యారు. ఇరు దేశాధినేతలు మలేషియా, ఇథియోపియా దేశాధినేతలతో రక్షణ రంగంలో సహకారం అంశంపై చర్చలు జరిపారు.కాగా మరికొద్దిసేపట్లో సాయంత్రం 5:45 గంటలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. గల్వాన్ ఘర్షణల తర్వాత తొలిసారిగా జిన్‌పింగ్ భారత్ లో అడుగుపెట్టారు. చైనా అధ్యక్షుడితో ఆ దేశానికి చెందిన వ్యాపార ,అధికార ప్రతినిధి బృందంతో ఢిల్లీకి చేరుకుంది. గతంతో పోలిస్తే ఈ సారి పెద్ద మట్టుత్తంలో అధికార బృందం జిన్‌పింగ్‌తో ఉంది. భారత్‌తో ఆర్థిక వ్యాపార సంబంధాలను మరింత మెరుగుపరచుకోవాలని చైనా భావిస్తోన్నట్లు సమాచారం.

## గణపతి ఉత్సవాలకు కార్పొరేట్ హంగులు



ముంబై: మహానగరం ముంబైలోని ప్రముఖ గణపతి మండపాలకు కార్పొరేట్ సంస్థల సహకారం అంతకంతకు పెరుగుతోంది. ముంబయిలో ప్రసిద్ధి చెందిన లాల్‌బాగ్చా రాజా, చించ్‌పోక్లీచా చింతామణి మండపాలు ఈ వరుసలో ముందున్నాయి. ఈ ఏడాది చించ్‌పోక్లీచా చింతామణికి అదానీ గ్రూప్ సహకారం అందిస్తున్నది. గత ఏడాది అనంత్ అంబానీ లాల్‌బాగ్చా రాజా మండలిలో అధికారికంగా చేరారు. ప్రముఖ మండపాలతో అనుబంధం ద్వారా కార్పొరేట్ కంపెనీలు ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నాయి. లాల్‌బాగ్చా రాజా మండపానికి ఉన్న విస్తృత ప్రజాదరణ, ప్రముఖుల సందర్శనలను తమ ప్రచారానికి అనువుగా కార్పొరేట్ కంపెనీలు మలచుకుంటున్నాయి. అదానీ గ్రూప్ నుంచి రూ.3.5 కోట్లు పొందిన చింతామణి మండపం మరింత వ్యవస్థీకృత విధానాన్ని అనుసరిస్తోంది. అర కిలోమీటరు పొడవైన ప్రత్యేక ప్రచార ప్రాంతాన్ని ఏర్పాటు చేసి, సొంత మార్కెటింగ్ బృందాన్ని నియమించింది. తొలిసారిగా ఎల్‌ఈడీ తెరలను కూడా ఏర్పాటు చేసింది. ఉత్సవానికి ముందే చింతామణి విగ్రహం ఆగమన్‌కు పలువురు ఇన్‌ఫ్లుయెన్సర్లు ప్రచారం చేయడంతో భారీగా జనం తరలివచ్చారు. లాల్‌బాగ్చా రాజా వద్ద సర్దార్ హోటల్ నుంచి కాలాచౌకీ పోలీస్ స్టేషన్ వరకు ప్రధాన రహదారులపై బ్రాండింగ్ కేంద్రీకృతమైంది. భారీగా భక్తులు వచ్చే ప్రాంతాల్లో స్పాన్సర్ల బ్రాండింగ్‌ను ఏర్పాటు చేశారు. చింతామణి మండపంలో నిర్వాహకులే ప్రచార సందేశాలు, కంటెంట్‌ను నిర్వహిస్తూ భక్తుల భాగస్వామ్యం, స్పాన్సర్లకు కనిపించే స్థాయికి ప్రాధాన్యమిస్తున్నారు. చింతామణితో అనుబంధం తమకు గౌరవప్రదంగా ఉందని అదానీ ప్రతినిధి తెలిపారు. భక్తుల భద్రత, జనసమూహాల నిర్వహణపైనే తమ దృష్టి ఉందని, అదే సమయంలో చింతామణి సంప్రదాయాలను గౌరవిస్తూ, పరిరక్షిస్తున్నామని చెప్పారు. విగ్రహాల వద్దకు వెళ్లే రహదారులు, సందులు కూడా ప్రకటనల స్థలాలుగా మారుతున్నాయి. గణేశోత్సవ సమయంలో లక్షలాది భక్తుల కోసం ప్రత్యేక దర్శన మార్గాలు, బ్యారికేడ్లు, ప్రజలకు అందుబాటులో ఉండే మార్గాలకు అనుమతులు తీసుకుంటారు. ఈ మార్గాల్లోని బ్యారికేడ్లు, స్వాగత తోరణాలు, బ్యానర్లు, దిశానిర్దేశక బోర్డులు తదితరాలు స్పాన్సర్‌షిప్‌లో భాగమవుతున్నాయి. క్యూల్లో గంటల తరబడి వేచి ఉండే భక్తులు ప్రకటనదారులకు ఒకే చోట లభించే వినియోగదారులుగా మారుతున్నారని, జనసందోహం పెరిగే కొద్దీ ఈ ప్రాంతాల వాణిజ్య విలువ కూడా పెరుగుతోందని స్పాన్సర్‌షిప్‌తో సంబంధం ఉన్న వ్యక్తి తెలిపారు. స్పాన్సర్ల ప్రాధాన్యం పెరుగుతుండటంపై ఉత్సవ నిర్వాహకుల్లో చర్చ మొదలైంది. వాణిజ్య భాగస్వామ్యం ఉత్సవ స్వభావాన్ని మార్చడం లేదని, భారీ స్థాయిలో వేడుకలు నిర్వహించేందుకు పెరుగుతున్న ఖర్చులను ఎదుర్కొనేందుకు ఇది అవసరమని నిర్వాహకులు చెబుతున్నారు. అయినప్పటికీ సంప్రదాయానికే మొదటి ప్రాధాన్యం ఉంటుందని, ఆచారాలు, పూజా విధానాలు, ఉత్సవ నిర్ణయాలు సంప్రదాయాలు, విలువల ప్రకారమే కొనసాగుతాయని తెలిపారు.ు

## హెచ్‌ఎండీఏ పర్మిషన్ ఇస్తే.. హైడ్రా కూలగొడుతుందా : కాంగ్రెస్ ఎమ్మెల్యే



హైదరాబాద్: హైడ్రాపై కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు ప్రస్తుతం హైడ్రా అవలంభిస్తున్న తీరును ఆయన తప్పుబట్టారు. ఒకవైపు హెచ్‌ఎండీఏ పర్మిషన్ ఇస్తుంటే.. మరొకవైపు హైడ్రా వచ్చి కూలగొడుతుందా? అని నిలదీశారు. "హెచ్‌ఎండీఏ పర్మిషన్ ఇస్తుంది.. హైడ్రా వచ్చి కూలగొడుతుంది" ఇదే ప్రస్తుతం జరుగుతుంది అంటూ అసహనం వ్యక్తం చేశారు. అసలు ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేకపోతే ప్రజల్లో విశ్వాసం కోల్పోతామన్నారాయన. హైడ్రా-హెచ్‌ఎండీఏల మధ్య సమన్వయం లేని కారణంగా పర్మిషన్‌లు ఇవ్వడం-ఆపై కూలగొట్టడమే జరుగుతుందంటూ ఆయన? వ్యాఖ్యానించారు. ' క్యూర్ ఏరియాలో అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరం. ప్రతీ నెల సమన్వయ కమిటీ సమావేశం జరగాలి. ప్రభుత్వ శాఖలే పర్మిషన్ ఇచ్చి.. ప్రభుత్వ శాఖలే కూలగొడితే ప్రజలకు ప్రభుత్వం పై నమ్మకం పోతుంది. హైడ్రా, హెచ్‌ఎండీఏ మధ్య సమన్వయం అవసరం. ఇలా లేకపోతే హెచ్‌ఎండీఏ పర్మిషన్‌లు ఇవ్వటం, మరొకవైపు హైడ్రా వచ్చి కూలగొట్టడమే అవుతుంది' అని వ్యాఖ్యానించారు.

## 'గత ప్రభుత్వం తప్పిదాల వల్లే ఇబ్బందులు'



హైదరాబాద్ : తాము తెలంగాణ ప్రజల ఆస్తుల హక్కుల రక్షణే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. గత ప్రభుత్వం తప్పిదాల వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడితే, తాము వాటిని సరి చేసి ప్రజా ఆస్తుల హక్కుల పరిరక్షిస్తున్నామన్నారు. శనివారం, సెప్టెంబర్ 12వ తేదీ తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. కేసీఆర్ తన స్వప్రయోజనాలకే పనిచేశారని విమర్శించారు. 'గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థ లేకుండా గత ప్రభుత్వం చేసింది. ధరణి పేరుతో వారు ఇష్టం వచ్చినట్లు దోచుకున్నారు. పదేళ్లు అధికారంలో ఉండి 22-ూా పేరుతో పేదల కడుపు కొట్టారు. ధరణి పోర్టల్ వల్ల బీఆర్ఎస్ నేతలకే లాభం చేకూరింది. ధరణి వల్ల ప్రతి జిల్లాలోనూ రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మా ప్రభుత్వం వచ్చే నాటికి ధరణిలో 2.4 లక్షల సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. ధరణిలో ఉన్న సమస్యలను చెప్పినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ధరణి వచ్చిన తర్వాత మూడు నెలలు రిజిస్ట్రేషన్లు ఆగిపోయాయి. ధరణి కాంట్రాక్ట్‌లను వారి తొత్తులకే కట్టబెట్టారు. అనేక మంది రైతులు ధరణి వల్ల నష్టపోయారు' అని ఆరోపించారు. ఇక తమ ప్రభుత్వం వచ్చాక తెచ్చిన భూభారతి పోర్టల్ గురించి అనేక మందితో చర్చించిన తర్వాతే ముందుకెళ్లామన్నారు. మూడు నెలల్లోనే భూభారతి చట్టానికి విధివిధినాలను రూపొందించామన్నారు. కేంద్రం తీసుకొచ్చిన చట్టంతోనే భూభారత చట్టం పనిచేస్తుందన్నారు.

# 'జంక్' వల్లే జంకు లేదు!

### జాలితో మనం పెట్టే ఆహారమే కోతులను హింసాత్మకంగా మారుస్తోందా?
### ప్రాసెస్డ్ ఫుడ్ వల్లనే కోతుల్లో దుందుడుకు స్వభావం పెరుగుతోంది
### సహజ వాతావరణంలో స్వతంత్రంగా జీవించనివ్వటమే మనకు, కోతులకూ మేలు



స్పెషల్ డెస్క్ : మన దేశంలో కోతులు, హనుమాన్ లంగూర్లను దైవస మానంగా భావించి భక్తితో లేదా జాలితో వాటికి బిస్కెట్లు, బ్రెడ్లు, వేపుళ్లు, సమోసాలు, స్వీట్లు వంటి ఆహార పదా ర్థాలను పెట్టటం రోడ్ల పక్కన, దేవాలయాల దగ్గర సర్వసాధా రణంగా కనిపించే దృశ్యాలు. అయితే, మనం చేసే ఈ చిన్న 'ఉపకారం' వాటి ఆరోగ్యానికే కాక, తిరిగి మన భద్రతకే పెనుముప్పుగా మారుతోంది. ఇటీవలి కాలంలో కోతులు మనుషులపై తీవ్రంగా దాడులు చేయటానికి, చేతుల్లోని వస్తువులను లాక్కోవటానికి మనం అలవాటు చేస్తున్న ప్రాసెస్డ్ జంక్ ఫుడ్ ప్రధాన కారణమని వన్యప్రాణి నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### ఆహారం మారి.. అసహనం పెరిగి..

కోతులు, లంగూర్లు సహజంగా అడవుల్లో దొరికే ఆకులు, కాయలు, పండ్లు, బెరడులు తిని జీవించే శాకాహార జీవులు. వాటి జీర్ణవ్యవస్థ అధిక పీచుపదార్థాలు కలిగిన సహజాహారాన్ని అరిగించుకోవటానికి అనువుగా రూపొందినది. వీటికి మనం తినే ఉప్పు, నూనె, శుద్ధి చేసిన చక్కెర, మైదాతో తయారైన కృత్రిమ పదార్థాలు పెట్టటం వల్ల కడుపుబ్బరం, తీవ్రమైన అసిడిటీ, జీర్ణకోశ సమస్యలు, మధుమేహం తలెత్తుతాయి. ప్రాసెస్డ్ ఆహారంలోని కృత్రిమ చక్కెరలు కోతుల్లో ఒకేసారి విపరీతమైన శక్తిని ఉత్పత్తి చేసి, వాటి నాడీవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. శరీరంలో కలిగే ఈ అనారోగ్యకరమైన మార్పులు, శారీరక అసౌకర్యం వాటి ప్రవర్తనను మార్చేస్తాయి. దీనివల్లే అవి అత్యంత అసహనంగా, ఆవేశంగా ప్రవర్తిస్తాయంటున్నారు.

### స్వతంత్రంగా జీవించనివ్వటమే మేలు

అడవుల్లో ఆహారాన్ని వెతుక్కునే సహజ స్వభావాన్ని కోల్పోయి, నగరాల్లో సులువుగా దొరికే కేలరీలు అధికంగా ఉండే ఆహారానికి ఇవి బానిసలవుతాయి. ఎవరైనా ఆహారం ఇవ్వకపోయినా, ఆలస్యం చేసినా అవి కోపంతో మనుషులపై భౌతిక దాడులు చేసి, గాయపరుస్తాయని నిపుణులు చెబుతున్నారు. మనం తినే ఆహారానికి అలవాటు పడటం వల్ల కోతులు అడవులను వీడి జనావాసాలు, రహదారుల వైపు వస్తున్నాయి. రోడ్డు ప్రమాదాల్లో మరణించటం లేదా రోగాల బారిన పడటంతోపాటు నగరాల్లో జనంపై దాడులు పెరగటానికి ఇది కారణమవుతోంది. కుక్క కాట్ల తర్వాత అంత ఎక్కువగా జరుగుతున్నది కోతుల దాడులే. అందుకే, అటవీ ప్రాంతాల్లో అక్కడక్కడా అధికారులు ప్రత్యేకంగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. కోతులకు ఆహారం ఇవ్వటం వాటి మనుగడకే ప్రమాదమని స్పష్టం చేస్తున్నారు. భక్తి, జాలి చూపించాల్సింది వన్యప్రాణులకు ఆహారం విసరటంలో కాదు, వాటిని తమ సహజ వాతావరణంలో స్వతంత్రంగా జీవించనివ్వటం కోసం అడవులను పెంపొందించటం వంటి పనుల్లోనే ఉందన్నది వన్యప్రాణి నిపుణుల మాట. కోతులకు ఆహారం వేయటం ఆపటం ద్వారానే మనుషులు వన్యప్రాణుల మధ్య ఘర్షణను దీర్ఘకాలంలోనైనా నివారించగలం.

# భారత్‌లో పుతిన్-జిన్‌పింగ్ 'పవర్' షో!



ప్రపంచ దేశాల అధినేతలు సదస్సులు, సమావేశాలకు వెళ్లినప్పుడు ప్రసంగాలకే కాదు.. వాళ్ల ప్రయాణాలు, భద్రత-ఆహార ఏర్పాట్లు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంటాయి. వెంట తీసుకొచ్చే వస్తువులు, అందుకునే కానుకల వరకు ప్రతీ అంశంపైనా ఆసక్తికర చర్చ నడుస్తుంటుంది. ఇప్పుడు ఢిల్లీలో జరుగుతున్న 2026 బ్రిక్స్ సదస్సు సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ విషయంలో అంతకు మించిందేదో కనిపిస్తోంది.. ఇద్దరు నేతలు భారత్‌కు చేరుకున్న తీరు ఇప్పుడు ప్రత్యేక చర్చకు దారితీసింది. ఒకవైపు పుతిన్ అత్యంత భద్రతా ప్రమాణాలతో రూపొందించిన ఐఎల్-96-300పీయూలో ఢిల్లీకి వచ్చారు. దీనినే 'డూమ్స్‌డే ప్లేన్', 'ఫ్లయింగ్ క్రెమ్లిన్' వంటి పేర్లతో పిలుస్తారు. మరోవైపు ఎయిర్ చైనా ప్రత్యేక విమానంలో జిన్‌పింగ్ వచ్చారు. గగన ప్రయాణమే కాదు.. ఇటు వీళ్ల కోసం తెచ్చిన ప్రెసిడెన్షియల్ కార్లు కూడా అంతే ఆసక్తికరంగా ఉన్నాయి. పుతిన్ కోసం ఔరస్ సెనాట్.. జిన్‌పింగ్ కోసం సమ్‌థింగ్ స్పెషల్ హోంగ్‌చీ ఎన్701 హైలైట్‌గా నిలిచాయి. ఒకరిది 'ఫోర్ట్‌రెస్ ఆన్ వీల్స్'గా పేరొందితే.. మరొకరి రాజకీయ చరిత్రతో ముడిపడిన 'రెడ్ ఫ్లాగ్' బ్రాండ్‌గా పేరొందాయి.

### 'ఫ్లయింగ్ క్రెమ్లిన్'..

పుతిన్ ప్రయాణించే విమానం ఐఎల్-96-300పీయూ.. ఎంతో ప్రత్యేకం. అత్యవసర పరిస్థితుల్లోనూ రష్యా అధ్యక్షుడు దేశ సైనిక, ప్రభుత్వ వ్యవస్థలతో సురక్షితంగా కమ్యూనికేట్ చేయగలిగేలా దీన్ని మొబైల్ కమాండ్ సెంటర్‌గా రూపొందించారు. శాటిలైట్ లింకులు, ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్, రాడార్ జామింగ్ సహా పలు రక్షణ వ్యవస్థలు ఇందులో ఉంటాయి. అంతేకాదు.. పుతిన్ భారత్‌కు వచ్చినప్పుడు ఒకే తరహాకు చెందిన రెండు విమానాలు ఒకేసారి ప్రయాణించాయి. అసలు అధ్యక్షుడు ఏ విమానంలో ఉన్నారో గుర్తించడం కష్టమయ్యేలా చేసే ఈ వ్యూహం.. భద్రతలో భాగమే. అందుకే ఐఎల్-96-300పీయూకి 'ఫ్లయింగ్ క్రెమ్లిన్', 'డూమ్స్‌డే ప్లేన్' వంటి పేర్లు వచ్చాయి.

### ఫోర్ట్‌రెస్ ఆన్ వీల్స్..

ఆకాశంలో ఇంతటి భద్రత ఉంటే.. పుతిన్ నేలపై ప్రయాణించే కారు కూడా అంతే కట్టుదిట్టంగా ఉంటుంది. ఢిల్లీలో పుతిన్ ఉపయోగించిన ఔరస్ సెనాట్‌ను అందుకే 'ఫోర్ట్‌రెస్ ఆన్ వీల్స్'గా అభివర్ణిస్తారు. బుల్లెట్లు, పేలుళ్ల నుంచి రక్షణ కల్పించేలా రూపొందించిన ఈ ఆర్మర్డ్ లిమోసిన్‌ను రష్యా దేశీయంగా అభివృద్ధి చేసింది. పాశ్చాత్య లగ్జరీ కార్లపై ఆధారపడకుండా.. దేశాధ్యక్షుడి స్థాయికి తగ్గ భద్రతా వాహనాన్ని సొంతంగా తయారు చేసుకోగలిగింది. బ్రిక్స్ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి పుతిన్ ఇదే కారులో ప్రయాణించడం కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

### జిన్‌పింగ్ 'ఎయిర్ చైనా'..

ఇక పుతిన్ విమానంతో పోలిస్తే జిన్‌పింగ్ ప్రయాణించిన విమానం మరో రకమైన ప్రత్యేకతను చూపిస్తుంది. చైనా అధ్యక్షుడు ఎయిర్ చైనా ప్రత్యేక విమానంలో భారత్‌కు చేరుకున్నారు. ఇది పుతిన్ ఐఎల్-96-300పీయూ తరహాలో మొబైల్ కమాండ్ సెంటర్‌గా రూపొందించిన ప్రత్యేక అధ్యక్ష విమానం కాదు. అయితే దేశాధ్యక్షుడి విదేశీ పర్యటన కావడంతో భద్రత, ప్రోటోకాల్‌కు అనుగుణంగా ప్రత్యేక ఏర్పాట్లు ఉంటాయి. అంటే.. ఒకరి విమానం అత్యంత రహస్య భద్రతా వ్యవస్థలకు ప్రతీక అయితే.. మరొకరి ప్రయాణం చైనా అధికారిక విమానయాన వ్యవస్థను ప్రతిబింబిస్తోంది.

### 'రెడ్ ఫ్లాగ్' ఎన్701..

విమానం నుంచి రోడ్డుపైకి వస్తే.. జిన్‌పింగ్ కోసం ఉపయోగించే హోంగ్‌చీ ఎన్701 మరో ప్రత్యేక ఆకర్షణ. హోంగ్‌చీ అంటే చైనీస్‌లో 'రెడ్ ఫ్లాగ్'.. అంటే 'ఎర్ర జెండా' అని అర్థం. చైనా రాజకీయ, అధికార వ్యవస్థతో దశాబ్దాలుగా ముడిపడిన ఈ బ్రాండ్.. దేశ అత్యున్నత నాయకత్వానికి ప్రతీకగా మారింది. జిన్‌పింగ్ కోసం ఉపయోగించే ఎన్701 సాధారణ హోంగ్‌చీ కారు కాదు. సుమారు 5.5 మీటర్ల పొడవుండే ఈ ప్రత్యేక లిమోసిన్‌లో బుల్లెట్ ప్రూఫ్ గ్లాస్, భారీ ఆర్మర్, బుల్లెట్ ప్రూఫ్ టైర్లు వంటి భద్రతా ఏర్పాట్లు ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. అయితే దీని పూర్తి సాంకేతిక వివరాలను చైనా అధికారికంగా వెల్లడించలేదు. అందుకే ఎన్701 చుట్టూ ఉన్న ఆసక్తి.. దాని డిజైన్ కంటే, దానిలో దాగి ఉన్న భద్రతా సాంకేతికతపైనే ఎక్కువ.

### కేవలం ప్రయాణం కాదు.. పవర్ స్టేట్‌మెంట్!

ఈ విమానాలు, కార్లు కేవలం ప్రపంచ నేతలను ఒక చోటు నుంచి మరో చోటుకు తీసుకెళ్లే సాధనాలు మాత్రమే కాదు. ఆ విమానాలు, కార్లు ఆయా దేశాల భద్రతా ఏర్పాట్లు, టెక్నాలజీ, సొంత తయారీ సామర్థ్యాన్ని చూపిస్తాయి. బ్రిక్స్ వంటి ప్రపంచ వేదికపై నేతల రాకతో పాటు వారి వెంట వచ్చిన ఈ 'పవర్ మెషీన్లు' కూడా తమదైన రీతిలో ఒక సందేశాన్ని ఇస్తున్నాయి. ఆకాశంలో భద్రతా కోటలు.. నేలపై కదిలే కోటలు.. మొత్తంగా చూస్తే ఇది కేవలం నేతల ప్రయాణం కాదు.. రష్యా, చైనాల పవర్ స్టేట్‌మెంట్!.

# బంగ్లా నిర్ణయంపై హైటెన్షన్.. భారత్‌కు డేంజర్ బెల్!




ఒకవైపు పాకిస్తాన్.. మరోవైపు టర్కీ.. మధ్యలో సౌదీ అరేబియా. ఇప్పుడు ఈ సమీకరణంలోకి బంగ్లాదేశ్ కూడా అడుగు పెడుతుందా? అదే జరిగితే భారత్‌కు ఏంటి పరిస్థితి? ఢిల్లీకి ఇది కేవలం మరో దేశం తీసుకునే విదేశాంగ నిర్ణయమా? లేక భారత్ చుట్టూ మారుతున్న వ్యూహాత్మక సమీకరణాలకు ఇది సంకేతమా? ఈ ప్రశ్నలే ఇప్పుడు ఆసియాలో హాట్‌టాపిక్‌గా మారాయి. ఎందుకంటే బంగ్లాదేశ్ తొలిసారి సౌదీ--పాక్--టర్కీ రక్షణ వ్యవస్థలో చేరే అవకాశాన్ని పూర్తిగా కొట్టిపారేయకుండా.. 'ముందు బంగ్లాదేశ్ ప్రయోజనాలే' అంటూ తలుపులు తెరిచి ఉంచింది. దీంతో, కొత్త సమీకరణాలు భారత్ ముందుకు వస్తున్నాయి. ఆగస్టు 7న మక్కాలో సౌదీ అరేబియా, పాకిస్తాన్, టర్కీ కీలక రక్షణ ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం ప్రకారం మూడు దేశాల్లో ఏదైనా ఒక దేశంపై సాయుధ దాడి జరిగితే.. మిగిలిన రెండు దేశాలపై కూడా దాడిగా పరిగణించేలా పరస్పర రక్షణ సహకారానికి రూపకల్పన చేశారు. ఇప్పుడు ఇదే వ్యవస్థలోకి బంగ్లాదేశ్ వస్తే.. దక్షిణాసియా భౌగోళిక రాజకీయాల్లో మరో కొత్త సమీకరణం తెరపైకి రావడం ఖాయం. బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ సహాయ మంత్రి హుమాయున్ కబీర్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఈ చర్చకు మరింత బలం చేకూర్చాయి. సౌదీ అరేబియా, పాకిస్తాన్, టర్కీతో కూడిన ఆర్థిక లేదా రక్షణ వ్యవస్థలో చేరే అవకాశంపై బంగ్లాదేశ్ సానుకూల దృక్పథంతో ఉందని ఆయన చెప్పారు. అయితే ఏ నిర్ణయం తీసుకున్నా.. అది బంగ్లాదేశ్, అక్కడి ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. మరో సహాయ మంత్రి షామా ఒబైద్ ఇస్లాం కూడా ఇదే మాట చెప్పారు. ఏ కూటమిలో చేరాలన్నా జాతీయ ప్రయోజనాలే ప్రాతిపదికగా ఉంటాయని తెలిపారు.

### భారత్‌కు అసలు ప్రశ్న..

ఇక్కడే భారత్‌కు అసలు ప్రశ్న మొదలవుతోంది. బంగ్లాదేశ్ ఈ కూటమిలో చేరితే వెంటనే భారత్‌కు సైనిక ముప్పు ఏర్పడుతుందా? ప్రస్తుత పరిస్థితుల్లో అలాంటి అంచనాకు తావు లేదు. ఈ రక్షణ ఒప్పందం భారత్‌ను లక్ష్యంగా చేసుకుని ఏర్పడినదని ఎక్కడా ప్రకటించలేదు. కాబట్టి బంగ్లాదేశ్ చేరినంత మాత్రాన భారత్‌పై యుద్ధ ముప్పు పెరుగుతుందని చెప్పడం తొందరపాటు అవుతుంది. కానీ సమస్య అంతకంటే లోతైనది. ఇది నేరుగా సైనిక ముప్పు కంటే.. దౌత్యం, వ్యూహాత్మక ప్రభావం, ప్రాంతీయ సమీకరణాలకు సంబంధించిన అంశం. ఎందుకంటే భారత్‌కు బంగ్లాదేశ్ సాధారణ పొరుగు దేశం కాదు. ఈశాన్య భారతదేశానికి భౌగోళికంగా అత్యంత కీలకమైన దేశం. సరిహద్దు భద్రత నుంచి వాణిజ్యం వరకు, రవాణా మార్గాల నుంచి ప్రాంతీయ కనెక్టివిటీ వరకు ఢాకాతో న్యూఢిల్లీకి ఉన్న సంబంధాలు వ్యూహాత్మకంగా ఎంతో కీలకం. గత కొన్నేళ్లుగా భారత్-బంగ్లాదేశ్ సంబంధాలు కూడా ఈ ప్రాధాన్యత చుట్టూనే బలపడ్డాయి. అలాంటి దేశం ఇప్పుడు పాకిస్తాన్, టర్కీ, సౌదీ అరేబియాలతో కూడిన రక్షణ వ్యవస్థకు దగ్గరవుతే.. ఢిల్లీకి మాత్రం అది సాధారణ పరిణామం కాదు. అందులోనూ పాకిస్తాన్ పేరు ఉండటం మరింత ఆసక్తికరం. భారత్-పాకిస్తాన్ సంబంధాలు ఇప్పటికే తీవ్ర ఉద్రిక్తతలతో నిండిన నేపథ్యంలో.. ఢాకా ఇస్లామాబాద్‌తో రక్షణ, వ్యూహాత్మక సంబంధాలను పెంచుకుంటే పాక్‌కు దౌత్యపరంగా అదనపు బలం లభించే అవకాశం ఉంటుంది. దక్షిణాసియాలో భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్తాన్ తన ప్రభావాన్ని విస్తరించేందుకు కొత్త వేదిక లభించినట్టవుతుంది.

### టర్కీతో సవాల్..

టర్కీ కూడా ఈ సమీకరణంలో కీలక పాత్ర పోషిస్తోంది. పాక్‌తో టర్కీకి ఇప్పటికే సన్నిహిత రక్షణ సంబంధాలు ఉన్నాయి. బంగ్లాదేశ్‌తోనూ టర్కీ రక్షణ సహకారాన్ని విస్తరిస్తోంది. మరోవైపు సౌదీ అరేబియా ఆర్థిక, వ్యూహాత్మకంగా అత్యంత ప్రభావశీలమైన దేశం. ఈ మూడు దేశాలతో బంగ్లాదేశ్ ఒకే రక్షణ వ్యవస్థలోకి వస్తే.. పాకిస్తాన్‌కు పశ్చిమాసియా నుంచి దక్షిణాసియా వరకు విస్తరించే కొత్త దౌత్య నెట్‌వర్క్ ఏర్పడే అవకాశం ఉంటుంది. అయితే బంగ్లాదేశ్ వెంటనే ఆ కూటమిలో చేరబోతోందని చెప్పడానికి ఇప్పటివరకు ఆధారాలు లేవు. ఢాకా చెబుతున్న "బంగ్లాదేశ్ ఫస్ట్" విధానమే ఇక్కడ కీలకం. ఆర్థికంగా, వాణిజ్యపరంగా లేదా భద్రతాపరంగా తమకు ప్రయోజనం ఉంటేనే అడుగు ముందుకు వేస్తామని బంగ్లాదేశ్ స్పష్టం చేస్తోంది. అంటే ఇది భారత్‌కు వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయం అని ఇప్పుడే తేల్చేయలేం. అయినా ఢిల్లీకి ఇది ఒక కీలక హెచ్చరిక మాత్రం కావచ్చు. బంగ్లాదేశ్ తన విదేశాంగ విధానాన్ని కొత్తగా సమతుల్యం చేసుకుంటోందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. భారత్‌తో సంబంధాలు కొనసాగిస్తూనే.. పాక్, టర్కీ, సౌదీ అరేబియా వంటి దేశాలతో కూడా వ్యూహాత్మక సంబంధాలను పెంచుకోవాలని ఢాకా చూస్తే.. దక్షిణాసియాలో భారత్ ఆధిపత్యానికి కొత్త సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. అంటే.. బంగ్లాదేశ్ ఈ కూటమిలో చేరితే భారత్ సరిహద్దుల్లో వెంటనే సైనిక ముప్పు వచ్చేది కాదు. కానీ భారత్ చుట్టూ వ్యూహాత్మకంగా మారుతున్న సమీకరణాల్లో మరో కీలక మలుపు మాత్రం అవుతుంది. ఇవన్నీ కలిస్తే ఢిల్లీ తన 'నెయిబర్‌హుడ్ ఫస్ట్'వ్యూహాన్ని మరింత చురుగ్గాఅమలు చేయాల్సిన పరిస్థితి రావచ్చు.

RNI NO: APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com
ఆదివారం - 13 - సెప్టెంబర్ - 2026

# కొబ్బరిపాలను తాగుతున్నారా..? అయితే ఈ విషయాలను తెలుసుకోవాల్సిందే..!



కొబ్బరిపాలను కూడా మనం ఆహారంగా తీసుకుంటాం. కొబ్బరిని తురిమి దాని నుండి ఈ పాలను తయారు చేస్తారు. కొబ్బరి పాలల్లో చైన్ ట్రై గ్లిజరాయిడ్స్, లారిక్ యాసిడ్ సమృద్ధిగా ఉంటాయి. కొబ్బరిపాలను తీసుకోవడం వల్ల శరీర జీవక్రియ మెరుగుపడడంతో పాటు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలుగుతుంది. కొన్ని అధ్యయనాలు కొబ్బరిపాలను తీసుకోవడం వల్ల మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుందని చెబుతున్నాయి. అయితే అధికంగా వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరిగే అవకాశం కూడా ఉందని వైద్యులు చెబుతున్నారు. కొబ్బరిపాలను వినియోగించే విధానం, శారీరక శ్రమ, జీవక్రియలపై వాటి వల్ల కలిగే ప్రయోజనాలు ఆధారపడి ఉంటాయని వైద్యులు సూచిస్తున్నారు. అసలు కొబ్బరిపాలను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిల్లో ఎటువంటి మార్పులు వస్తాయి. కొబ్బరిపాలను తీసుకోవడం వల్ల మనకు కలిగే ప్రయోజనాలు ఏమిటి.. అలాగే కొబ్బరిపాలను ఏ విధంగా తీసుకోవాలి.. దీని గురించి వైద్యులు ఏమంటున్నారో.. ఇప్పుడు తెలుసుకుందాం.

## కొలెస్ట్రాల్ స్థాయిలకు..

కొబ్బరిపాలల్లో ఉండే లిపో ప్రోటీన్ మంచి కొలెస్ట్రాల్ ను పెంచడంలో సహాయపడుతుంది. ఈ పాలను తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. గుండెజబ్బులు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది. కొబ్బరిపాలను 8 వారాల పాటు తీసుకోవడం వల్ల మంచి కొలెస్ట్రాల్ 18 శాతం పెరిగిందని అధ్యయనాలు చెబుతున్నాయి. అలాగే కొన్ని పరిశోధనలు కొబ్బరి పాలను తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందని సూచిస్తున్నాయి. కొబ్బరి పాలల్లో ఉండే చైన్ ట్రైగ్లిజరాయిడ్స్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి పాలు మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచినప్పటికీ వీటిని అధికంగా తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వీటిలో క్యాలరీలు అధికంగా ఉంటాయని వీటిని తీసుకోవడం వల్ల బరువు పెరిగే అవకాశం ఉంటుందని, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు. కనుక వీటిని తక్కువ మోతాదులో తీసుకోవడమే మంచిదని నిపుణులు తెలియజేస్తున్నారు.

## మోతాదులోనే తీసుకోవాలి..

ఇక కొబ్బరిపాలను తీసుకోవడం వల్ల ఫ్రీరాడికల్స్ వల్ల కలిగే ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. శరీర జీవక్రియ మెరుగుపడుతుంది. శరీర బరువు అదుపులో ఉంటుంది. జీర్ణ ఆరోగ్యం మెరుగు పడుతుంది. కొబ్బరిపాలు ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాకు కూడా మద్దతును ఇస్తాయి.

ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ కొబ్బరిపాలను మితంగానే తీసుకోవాలి. వీటిలో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి కనుక రోజూ కొన్ని టేబుల్ స్పూన్ల మోతాదులో మాత్రమే తీసుకోవాలి. అలాగే తాజా కొబ్బరిపాలను ఎంచుకునే ప్రయత్నం చేయాలి. ప్యాక్ చేసిన, చక్కెర కలిపిన కొబ్బరి పాలను తీసుకోకూడదు. కూరగాయలు, తృణ ధాన్యాలు, పండ్లు, చిక్కుళ్లు, లీన్ ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలతో కొబ్బరిపాలను తీసుకునే ప్రయత్నం చేయాలి. సూప్స్, కూరలు, స్మూతీ వంటి వాటిలో పాలకు బదులుగా మనం కొబ్బరిపాలను కూడా మనం ఉపయోగించుకోవచ్చు. కొబ్బరిపాలు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయని అయితే వీటిని తగిన మోతాదులో తీసుకోవడం అవసరమని వైద్యులు చెబుతున్నారు. అంతేకాకుండా అధిక కొలెస్ట్రాల్, గుండె జబ్బులు ఉన్న వారు వీటిని అధికంగా తీసుకోకూడదని కూడా వారు చెబుతున్నారు.

# బొప్పాయి పండ్లను గర్భిణీలు తినవచ్చా.. వైద్యులు ఏం సూచిస్తున్నారు..



మహిళలకు గర్భధారణ సమయంలో అన్ని పండ్లను తీసుకోవాలని సూచిస్తూ ఉంటారు. కానీ బొప్పాయి పండును మాత్రం తీసుకోకూడదని చెబుతూ ఉంటారు. బొప్పాయి పండు తియ్యగా చాలా రుచిగా ఉంటుంది. దీనిలో మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. బొప్పాయి పండును తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. కానీ బొప్పాయి పండు విషయంలో ముఖ్యంగా పచ్చి బొప్పాయి విషయంలో అనేక అనుమానాలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. అయితే నిజంగానే బొప్పాయి పండు గర్భిణీలకు హాని కలిగిస్తుందా.. దీనిని గర్భధారణ సమయంలో అస్సలు తీసుకోకూడదా.. దీని గురించి వైద్యులు ఏమంటున్నారో.. ఇప్పుడు తెలుసుకుందాం.

## కాస్త తింటే ఫర్లేదు.. కానీ ఇవి ముఖ్యం..

గర్భిణీ స్త్రీలు బొప్పాయి పండును తీసుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు. జీర్ణక్రియ మందగించడం, ఆకలి తగ్గిపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్న గర్భిణీలు బొప్పాయి పండును కొద్ది మోతాదులో తీసుకోవడం వల్ల చక్కని ఉపశమనం కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు. సమస్య పండులో కాదని బొప్పాయి పండు ఎంత వరకు పండింది, దానిని ఎంత మోతాదులో తీసుకుంటున్నాం, అలాగే గర్భిణీల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది అనే అంశాలపై ఆధారపడి ఉంటుందని వైద్యులు తెలియజేస్తున్నారు. బొప్పాయి పండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. అలాగే పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్ వంటి పోషకాలు కూడా ఉంటాయి. శరీరంలో ఉండే హానికారక మూలాలను తొలగించే కెరోటినాయిడ్లు కూడా ఇందులో పుష్కలంగా ఉంటాయి.

## మలబద్ధకం తగ్గేందుకు..

గర్భధారణ సమయంలో స్త్రీలు ఎక్కువగా మలబద్ధకం సమస్యను ఎదుర్కొంటారు. అలాంటి వారు బొప్పాయి పండును తగిన మోతాదులో తీసుకోవడం వల్ల సమస్య నుండి చక్కని ఉపశమనం కలుగుతుంది. అలాగే గర్భధారణ సమయంలో వచ్చే మార్నింగ్ సిక్‌నెస్, హార్ట్‌బర్న్ వంటి సమస్యలను తగ్గించడంలో కూడా బొప్పాయి పండు మనకు సహాయపడుతుంది. ఈ పండును తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ లు రాకుండా ఉంటాయి. బొప్పాయి పండులో ఫోలేట్ ఉంటుంది. ఇది పిండం మెదడు, వెన్నునిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తుంది.

## ఇలా ఉంటే తినకూడదు..

గర్భిణీలు తమ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తగిన మోతాదులో పండిన బొప్పాయిని తీసుకోవడం వల్ల ఎంతో మేలు కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు. అయితే గర్భస్రావం, ముందస్తు ప్రసవం, లాటెక్స్ అలెర్జీ వంటి సమస్యలు ఉన్నవారు దీనిని తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడమే మంచిదని వారు చెబుతున్నారు. ఇక గర్భిణీలు బాగా పండిన బొప్పాయిని ఒక కప్పు మోతాదులో వారానికి ఒకటి లేదా రెండు సార్లు తీసుకోవచ్చు. పచ్చి బొప్పాయిని, దోరగా పండిన బొప్పాయిని మాత్రం గర్భిణీలు తీసుకోకపోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.



# మీ కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే తరచూ ఈ ఆహారాలను తీసుకోవాల్సిందే..!

మన శరీరం సక్రమంగా పనిచేయడానికి సహాయపడే అతి ముఖ్యమైన అవయవాల్లో మూత్రపిండాలు కూడా ఒకటి. ఇవి మన శరీరంలో అతి ముఖ్యమైన విధులను నిర్వర్తిస్తాయి. వ్యర్థాలను బయటకు పంపించడం, రక్తపోటును అదుపులో ఉంచడం, శరీరంలో ద్రవాలను సమతుల్యంగా ఉంచడం, శరీర జీవక్రియలకు మద్దతు ఇవ్వడం వంటి అనేక విధులను మూత్రపిండాలు నిర్వర్తిస్తాయి. అయితే ప్రస్తుత కాలంలో మనలో చాలా మంది మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్నారు. జంక్ ఫుడ్ ను, ప్రాసెస్ చేసిన ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం వల్ల మూత్రపిండాలపై ఒత్తిడి ఎక్కువగా పడుతోంది. దీంతో మూత్రపిండాల ఆరోగ్యం దెబ్బతింటోంది. వాటి పనితీరు కూడా తగ్గుతోంది. మూత్రపిండాల ఆరోగ్యంపై మొత్తం శరీరం ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. కనుక మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం. మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఆహారాలను తీసుకోవడం వల్ల మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలు రాకుండా ఉంటాయి. మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ముఖ్యమైన ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.రక్తపోటు మానిటర్లు

## కీరదోస, నిమ్మకాయలు..



మనకు చాలా తక్కువ ధరలో ఏడాది పొడవునా లభించే కూరగాయల్లో కీరదోసకాయ ఒకటి. వీటిలో నీటిశాతం ఎక్కువగా ఉంటుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతగానో సహాయపడతాయి. కీరదోసకాయలను తీసుకోవడం వల్ల శరీరంలోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. కీరదోసకాయలలో పొటాషియం తక్కువగా ఉంటుంది కనుక మూత్రపిండ సంబంధిత సమస్యలతో బాధపడే వారు కూడా వీటిని తీసుకోవచ్చు. నిమ్మకాయలు కూడా మూత్రపిండాల ఆరోగ్యానికి మద్దతును ఇస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల మూత్రపిండాల్లో రాళ్ల సమస్య నుండి కూడా బయటపడవచ్చు. నిమ్మకాయల్లో సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. ఇది మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా చేయడంలో దోహదపడుతుంది. రోజూ గోరు వెచ్చని నీటిలో నిమ్మరసం కలిపి తీసుకోవడం వల్ల మూత్రపిండాల ఆరోగ్యంతోపాటు వాటి పనితీరు కూడా మెరుగుపడుతుంది. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి మూత్రపిండాల కణాలు దెబ్బతినకుండా రక్షిస్తాయి.

## కొత్తిమీర..

అలాగే కొత్తిమీరను తీసుకోవడం వల్ల కూడా మూత్రపిండాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇది మూత్రం ఉత్పత్తిని పెంచుతుంది. శరీరంలో ఉండే అదనపు ద్రవాలు, వ్యర్థాలు, విషాలు మూత్రం ద్వారా బయటకు పంపించడంలో కొత్తిమీర ఎంతో సహాయపడుతుంది. దీంతో మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా ఉంటాయి. కొత్తిమీరలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వాపులను తగ్గించడంతో పాటు కణజాల నష్టం జరగకుండా కాపాడడంలో కూడా సహాయపడతాయి. దీనిలో నైట్రేట్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. ఇవి రక్తపోటును తగ్గించడంలో ఉపయోగపడతాయి. మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలనుకునే వారు అలాగే మూత్రపిండ సంబంధిత సమస్యలతో బాధపడే వారు ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. అంతేకాకుండా ఈ ఆహారాలను తీసుకుంటూనే క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవడం, రక్తపోటును అదుపులో ఉంచుకోవడం, నీటిని తాగడం, ధూమపానాన్ని మానేయడం వంటివి చేయడం వల్ల మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలు కూడా రాకుండా ఉంటాయని వైద్యులు సలహా ఇస్తున్నారు.

# 50 ఏళ్లకు పైబడిన వారు ఈ సూచనలు పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చు..!



వయసు పైబడే కొద్దీ ముఖ్యంగా 50 ఏళ్లు దాటిన తరువాత భావోద్వేగంగా చాలా మంది నిరాశకు గురవుతూ ఉంటారు. బాధ్యతలను నెమ్మదిగా పిల్లలకు అప్పగిస్తారు. దినచర్య కఠినంగా మారుతుంది. వైద్యులు, కుటుంబ సభ్యులు ఇచ్చే సలహాలను పాటించరు. వయసుపైబడే కొద్దీ విశ్రాంతి తీసుకోవడం సహజం. కానీ ఎక్కువగా విశ్రాంతి తీసుకోవడం, శారీరక శ్రమ చేయకపోవడం, కదలకుండా కూర్చోవడం వల్ల శక్తి నిల్వలు హరిస్తాయి. శరీరం అనారోగ్య సమస్యలను ఆహ్వానిస్తుంది. శరీరంలో బలహీనత పెరుగుతుంది. పనుల కోసం ఇతరుల మీద ఆధారపడాల్సి వస్తుంది. 50 ఏళ్లు దాటిన తరువాత శరీరం అంతర్గత మార్పులకు లోనవుతుంది. ఎముకల సాంద్రత, కండర ద్రవ్యరాశి తగ్గుతుంది. నిద్ర నాణ్యత తగ్గుతుంది. అయితే వృద్ధాప్యం అనేది ఎవరికైనా అనివార్యం అని చెప్పవచ్చు. కానీ 50 ఏళ్లు దాటిన తరువాత కూడా ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం వల్ల అనారోగ్య సమస్యలు మన దరి చేరకుండా ఉంటాయి. ఫిట్ గా ఉండడంతో పాటు మన పనులను మనమే చేసుకోగలుగుతాం. 50 ఏళ్లు దాటిన తరువాత ఫిట్ గా, ఆరోగ్యంగా ఉండాలంటే జీవనశైలిలో ఎటువంటి మార్పులు చేసుకోవాలో.. ఇప్పుడు తెలుసుకుందాం.

## ఉదయం పూట ఇలా వద్దు..

వయసు పైబడిన తరువాత చాలా మంది ఉదయం పూట ఖాళీ కడుపుతో టీ, కాఫీలను బిస్కెట్లతో కలిపి తీసుకుంటూ ఉంటారు. ఇలా చేయడం వల్ల అలసట పెరుగుతుంది. ప్రేగు కదలికలు నెమ్మదిస్తాయి. తలనొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. కనుక ఇలా చేయడానికి బదులుగా గోరు వెచ్చని నీటిని తాగడం మంచిది. ఉదయం పూట గోరు వెచ్చని నీటిని తాగడం వల్ల జీర్ణ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ప్రేగు కదలికలు సరిగ్గా ఉంటాయి. శరీరం పోషకాలను ఎక్కువగా గ్రహిస్తుంది. చాలా మంది ఉదయం పూట చేసే ఈ ఒక్క పని శరీర శక్తి స్థాయిల్లో మెరుగైన మార్పును తీసుకువస్తుంది. అలాగే ఉదయం పూట రాత్రంతా నానబెట్టిన మెంతి గింజల నీటిని తీసుకోవాలి. అలాగే మెంతులను నమిలి మింగాలి. ఇలా చేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఉంటాయి. వయసు పైబడిన వారిలో డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కనుక 50 ఏళ్లు దాటిన వారు ఇలా మెంతి గింజలను తీసుకోవడం వల్ల డయాబెటిస్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి.

## విటమిన్ డి లోపం..

అలాగే వయసు పైబడిన వారిలో విటమిన్ డి లోపం ఎక్కువగా కనిపిస్తుంది. దీంతో ఎముకలు బలహీనంగా తయారవ్వడం, అలసట, కండరాల నొప్పులు, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతాయి. కనుక రోజూ ఉదయం పూట 15 నుండి 20 నిమిషాల పాటు శరీరానికి సూర్యరశ్మి తగిలేలా నడవాలి. దీని వల్ల ఎముకలు బలంగా తయారవ్వుతాయి. అలసట తగ్గుతుంది. నిద్రనాణ్యత పెరుగుతుంది. ఇక వయసు పైబడిన వారు ఎక్కువగా చేసే తప్పుల్లో ఉదయం పూట అల్పాహారం తీసుకోకపోవడం కూడా ఒకటి. ఇలా చేయడం వల్ల కండరాలు బలహీనంగా తయారవుతాయి. కీళ్ల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంటుంది. కనుక రోజూ ఉదయం ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. పెరుగు, పనీర్, మూంగ్ దాల్ వంటి వాటిని తీసుకునే ప్రయత్నం చేయాలి. ఈ అల్పహారాలను తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలగడంతోపాటు వయసు పైబడడం వల్ల వచ్చే శరీర క్షీణత తగ్గుతుంది.

## వాకింగ్ చేయాలి..

అలాగే రోజూ 45 నిమిషాల పాటు నడవడం అలవాటు చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల కడుపు ఉబ్బరం తగ్గుతుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. రక్తపోటు అదుపులో ఉంటుంది. గుండె బలంగా తయారవుతుంది. మానసిక స్థితి మెరుగుపడుతుంది. సాధారణంగా వయసు పైబడిన తరువాత చాలా మందిలో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వస్తుంది. దీంతో అనారోగ్య సమస్యలు తలెత్తి ఇతరుల మీద ఆధారపడాల్సి వస్తుంది. కనుక వయసు పైబడిన తరువాత కూడా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం. జీవనశైలిలో చిన్న చిన్న మార్పులు చేసుకుంటే చాలు వయసుపైబడినప్పటికీ ఉత్సాహంగా, ఫిట్ గా జీవించవచ్చని వైద్యులు చెబుతున్నారు.

# ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా.. అయితే బ్లడ్ క్యాన్సర్ ఉన్నట్లే..

మనల్ని తీవ్ర అనారోగ్యానికి గురి చేయడంతో పాటు కొన్ని సార్లు మరణానికి కూడా దారి తీసే ప్రాణాంతక వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటి. ఈ వ్యాధి బారిన పడే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుందని చెప్పవచ్చు. క్యాన్సర్ లో కూడా వివిధ రకాలు ఉంటాయి. వాటిలో బ్లడ్ క్యాన్సర్ ఒకటి. బ్లడ్ క్యాన్సర్ అనేది ఎముక మజ్జలో ప్రారంభమై రక్తకణాలను ప్రభావితం చేస్తుంది. దీనిని లుకేమియా అని కూడా అంటారు. ఇది మాత్రమే కాకుండా లింఫోమా, మైలోమా వంటి వివిధ రకాల రక్త క్యాన్సర్లు కూడా ఉన్నాయి. ఇక బ్లడ్ క్యాన్సర్ ప్రారంభ లక్షణాలను గుర్తించడం కూడా చాలా అవసరం. ఈ లక్షణాల గురించి చాలా మందికి ఎటువంటి అవగాహన ఉండదు. కనుక బ్లడ్ క్యాన్సర్ ప్రారంభ లక్షణాలను ఇప్పుడు తెలుసుకుందాం.

## జ్వరం, చెమటలు..

బ్లడ్ క్యాన్సర్ ప్రారంభదశలో ఉన్నప్పుడు మెడ లేదా చంక భాగాల్లో నొప్పి లేని రబ్బరు లాంటి గడ్డలు ఏర్పడతాయి. ఇవి కొన్ని వారాల పాటు అలాగే ఉంటే తనిఖీ చేసుకోవడం చాలా అవసరం. ఇది లింఫోమా ప్రారంభ సంకేతాలలో ఒకటి. అలాగే విపరీతమైన జ్వరం, రాత్రి సమయంలో చెమటలు ఎక్కువగా ఉండడం కూడా ప్రమాదకరమైన సంకేతాల్లో ఒకటి. లుకేమియా క్యాన్సర్ లో ఇటువంటి లక్షణాలు కనిపిస్తాయి. వారం లేదా నెలలోనే ఊహించనంతగా బరువు తగ్గుతారు. క్యాన్సర్ కణాలు జీవక్రియను ప్రభావితం చేయడం వల్ల శరీర బరువు తగ్గుతుంది. బ్లడ్ క్యాన్సర్ రక్తనిర్మాణాన్ని ప్రభావితం చేస్తుంది. దీంతో శరీరంలో రక్తహీనత తలెత్తుతుంది. రక్తహీనత కారణంగా వ్యాయామం చేసేటప్పుడు అలసట, శరీరం పాలిపోయినట్టుగా ఉండడం, శ్వాస ఆడకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

## దంతాలు, చిగుళ్ల సమస్యలు..

ఇక బ్లడ్ క్యాన్సర్ బారిన పడిన వారిలో చిగుళ్ల నుండి రక్తస్రావం కావడం, చిన్న గాయాల నుండి ఎక్కువ రక్తస్రావం కావడం, సులభంగా గాయాలు కావడం వంటివి జరుగుతాయి. అదే విధంగా లింఫోమా క్యాన్సర్ లో ఎముక నొప్పి, పగుళ్లు, దీర్ఘకాలిక వెన్నునొప్పి వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. అలాగే కొన్ని రకాల బ్లడ్ క్యాన్సర్ లల్లో కడుపు నొప్పి ఎక్కువగా ఉంటుంది. కొన్ని రకాల లింఫోమాలు కాలేయాన్ని పెద్దదిగా చేస్తాయి. దీనితో పాటు అజీర్ణం వంటి లక్షణాలు కూడా ఉంటాయి. ఇక ఈ లక్షణాలు కనిపించిన వెంటనే గాబరా పడకుండా వెంటనే వైద్యుడి వద్దకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలి. టీబీ, డెంగ్యూ, వైరల్ జ్వరాలు, ఐరన్ లోపం వంటి సమస్యల్లో కూడా ఇటువంటి లక్షణాలు కనిపించే అవకాశం ఉంది. కనుక లక్షణాలు కనిపించిన వెంటనే క్యాన్సర్ అని భావించకుండా, భయపడకుండా తనిఖీ చేసుకోవడం ముఖ్యమని వైద్యులు చెబుతున్నారు.



Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499